ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM
రాజమహేంద్రవరం fb.com/vaartha

PUBLISHED FROM RAJAHMUNDRY, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM

13-3-2023 సోమవారం సంపుటి : 29 సంచిక : 41, పేజీలు : 12 వెల : 6.50



ఎన్నికల నిబంధనలు కఠినంగా అమలు: మీనా 2లో

శ్రీశైలంలో మాస్టర్ ప్లాన్‌కు సన్నద్ధం: డిప్యూటీ సీఎం 3లో


## అందరి చూపు 'ఆస్కార్' వైపే





### ఆర్ఆర్ఆర్‌కు అవార్డుపై ఉత్కంఠ
### 'నాటునాటు' పాటపై జోరుగా బెట్టింగ్‌లు
### హాలీవుడ్‌కు క్యూ కట్టిన సినీప్రముఖులు

**లాస్‌ఏంజెల్స్, మార్చి12:** అంతర్జాతీయస్థాయిలో సినిమా అవార్డుల పంట పండించే అస్కార్ అవార్డుల ప్రధానోత్సవాలు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న అభిమానులకు ఉత్కంఠకు తెరతీస్తూ అవార్డుల కార్యక్రమం ప్రారంభ వేడుకలకు ఘనంగా శ్రీకారంచుట్టారు. లాస్‌ఏంజెల్స్ లోని డాల్బీ థియేటర్‌లో ప్రారొంభించిన ఈ సారి ఆస్కార్ వేడుకల్లో ట్రిపుల్‌ఆర్ చిత్రంపైనే అందరి ఫోకస్ పడింది. భారత కాలమానం ప్రకారం సోమవారం ఉదయం 5.30 గంటలకు లాస్ ఏంజెల్స్‌లో ప్రారంభం అయింది. ఇప్పటికే తెలుగు చలనచిత్రసీమకు సంబంధించి ఆర్ఆర్ఆర్ ≫7

## విశ్వసనీయతే ఊపిరి

### ప్రజల కలలు సాకారం చేసే దిశలో ప్రభుత్వం
### మన లక్ష్యాలు నెరవేరుతున్నాయి
### పార్టీ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా సిఎం జగన్



**విజయవాడ.మార్చి 12,ప్రభాతవార్త ప్రతినిధి:** నమ్మకం, విశ్వసనీయత, నైతిక విలువలే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఊపిరి అని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి వ్యాఖ్యానించారు. దేవుని దయ, ప్రజల దీవెనతో మన కలలు సాకారమవుతున్నాయన్నారు.ప్రజలకు సంక్షేమమే లక్ష్యంగా పాలన సాగుతుందన్నారు.ప్రజలు మనల్ని నము ్మతున్నారు, మనం వారికి మంచిని చేస్తున్నామన్నారు. విశ్వసనీయత,విలువల పునాదులపై వైఎస్సాఆర్ కాంగ్రెస్ పురుడు పోసుకుందని ఆయన పునరుద్ఘాటించారు. ట్విటరు వేదికగాను,పార్టీ కార్యాలయం నుంచి విడుదల చేసిన సమాచార ప్రకటనలోను సీఎం జగన్ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఇంచుమించు నాలుగేళ్ల తమ ప్రభుత్వ పాలనలో ప్రజా సంకల్ప యాత్రల్లో భాగంగా ఏ వాగ్దానాలనైతే ఇచ్చామో, వాటిని అమలు చేసామన్నారు.ప్రజల కలలను సాకారంచేసేదిశలో ప్రభుత్వం పనిచేస్తుంద న్నారు. ప్రజాభ్యుదయం.అభ్యున్నతి కీలకంగా చేపట్టి ప్రభుత్వం అడుగులు ముందుకు వేస్తోందన్నారు. రాష్ట్రం సర్వతో ముఖాభివృద్ధి కోసం కొన్ని రంగాలపై దృష్టి సారించామన్నారు.మనల్ని మన ప్రజలు నమ్ముడమే కాకుండా జాతీయ స్థాయిలో ఇతర రాష్ట్రాలు మన కార్యక్రమాలను ≫2

## కౌన్సిల్ ఎన్నికలకు రంగం సిద్ధం

### 8 సీట్లలో నేడు పోలింగ్

**విజయవాడ,మార్చి12,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో మూడు పట్టభద్రులు,రెండు ఉపాధ్యాయులు, మూడు స్థానిక సంస్థల నుంచి శాసన మండలి సభ్యుల ఎన్నికలు ఈ నెల 13న జరుగుతున్నాయి. ఈ ఎన్నికలకు పూర్వరంగాన్ని సర్వం సిద్ధం చేసినట్లు అధికారులు వెల్లడించారు. ఎన్నికల జరుగుతున్న నియోజకవర్గాల పరిధిలోని పాఠశాలలకు, ఉద్యోగులకు, ఇతరులకు సెలవులు ఇచ్చారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసారు. శ్రీకాకుళం- విజయనగరం- విశాఖపట్టణం, ప్రకాశం- నెల్లూరు- చిత్తూరు,కడప- అనంతపురం- కర్నూల్ మూడు పట్టభద్రుల ≫2



### రాజకీయ సాధికారతకోసం

## కాపులు ఏకంకావాలి

### వారి ఓటు పడనందుకే గాజువాక, భీమవరంలో ఓడిపోయా
### అన్ని కులాలను సమానంగా చూడాలి : జనసేన అధినేత పవన్

**విజయవాడ,మార్చి12,ప్రభాతవార్తప్రతినిధి:** కాపు నాయకులు సమాజానికి పెద్దన్న పాత్ర వహించాలని, బీసీ. ఎస్సీలు,ఎస్టీలనుకలుపుకునిపోతే జగన్ ప్రభుత్వాన్ని గద్దెదించవచ్చునని జెఎస్పీ అధినేత ≫2



## మాజీ సిఎం కిరణ్ కాంగ్రెస్‌కు గుడ్‌బై


### బిజెపిలో చేరికకు రంగం సిద్ధం

**విజయవాడ, మార్చి 12, ప్రభాతవార్తప్రతినిధి:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ చివరి ముఖ్యమంత్రి నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి అనుకున్నట్లుగానే కాంగ్రెస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి ≫2

## సిబిఐ విచారణకు హాజరైన భాస్కర్‌రెడ్డి

### అధికారులు లేకపోవడంతో వెనుదిరిగిన వైనం
### భారీ పోలీసు బందోబస్తు మధ్య నెలకొన్న ఉత్కంఠ

**కడప క్రైం, మార్చి 12, ప్రభాతవార్త:** రెండు తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చిన్నాన్న, మాజీ మంత్రి వైఎస్. వివేకా హత్య కేసులో సిబిఐ దూకుడు పెంచింది. ఈ కేసులో ఇప్పటికే పలువురిని విచారించి ఐదగురిని అరెస్టు చేసిన సీబీఐ అధికారులు కేసు విచారణ త్వరితగతిన పూర్తి చేయాలన్న సంకల్పంతో రెండో పర్యాయం కీలక వ్యక్తులను విచారణ చేసింది. ఇందులో భాగంగా కడప ఎంపీ అవినాష్‌రెడ్డిని మూడు సార్లు హైదరాబాదు సిబిఐ కార్యాలయంలో అధికారులు విచారించి ఆయనను ఓ దశలో అరెస్టు చేస్తారన్న ఆరోపణలు కూడా లేకపోలేదు. అయితే అవినాష్‌రెడ్డి తండ్రి వైఎస్.భాస్కర్‌రెడ్డిని కూడా సిబిఐ అధికా ≫2



ఆదివారం కర్ణాటకలోని మాండ్యలో జరిగిన కార్యక్రమంలో ప్రధాని మోడీతో ఎంపి సుమలతభేటీ. చిత్రంలో సిఎం బొమ్మై

# పోరాటాల ఊపిరిగా ఎదిగిన నేత సిఎం జగన్: సజ్జల

**విజయవాడ, మార్చి 12, ప్రభాతవార్త ప్రతినిధి:**పోరాటాలే ఊపిరిగా ముఖ్యమంత్రి జగన్ నాయకుడిగా ఎదిగారని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి,సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా జగన్ బాధ్యతలు చేపట్టగానే ప్రజాభ్యున్నతికి బీజం పడిందన్నారు.ప్రజాస్వామ్య వ్యవస్థలో సిఎం జగన్ రోల్‌మోడల్‌గా నిలిచారన్నారు.పల్లెలు ప్రగతి బాటలో ముందుకు సాగుతూ అనుహ్య విజయాలను సాధించాయన్నారు.గ్రామ సచివాలయాలు. రైతు భరోసా కేంద్రాల ఏర్పాటు అభ్యుదయాన్ని తీసుకుని వచ్చాయన్నారు. వైఎస్సార్సీ కేంద్ర కార్యలయంలో పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవాల్లో మంత్రులు జోగి రమేష్,మెరుగు నాగార్జున,ఎంఎల్‌సీలు లేళ్ల అప్పిరెడ్డి,ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు, పోతుల సునీత,తెలుగు అకాడమీ చైర్మన్ నందమూరి లక్ష్మీపార్వతి తదితర పలువురు నేతలతో కలిసి సజ్జల రామకృష్ణారెడ్డితో కేక్‌కోసారు.పార్టీ కార్యకర్తలకు శుభాభివందనలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజాభ్యున్నతికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పరిశ్రమిస్తుందన్నారు. అనితర సాధ్యమైన రీతిలో రాష్ట్రంలో పార్టీని ముఖ్యమంత్రి జగన్ తీర్చిదిద్దారన్నారు. ప్రజలంతా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పక్షంగా నిలుస్తున్నారన్నారు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న పథకాలను ఇతర రాష్ట్రాలు కూడా అమలు చేస్తున్నాయని పేర్కొన్నారు. వైఎస్సార్‌సిపి ప్రజల పక్షమని తెలిపారు.

ప్రజలతో మమేకమైన రాజకీయాలే తమకు తెలుసునని పేర్కొన్నారు. అవినీతి రహిత సమాజం కోసం పాటు పడుతున్నామని చెప్పారు. రాష్ట్రంలో వ్యవసాయ, విద్యా,వైద్య రంగాల్లో ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి విప్లవాత్మక సంస్కరణలు తీసుకుని వస్తున్నారన్నారు.ప్రజలకు ఏ పరిస్థితుల్లోనైనా తానుంటాననే భరోసా కల్పించారన్నారు. 2009లో మహానేత వైఎస్సా రాజశేఖరరెడ్డి మర ణంతో వందలాది గుండెలు ఆగిపోయాయన్నారు. వైఎస్సార్ మరణం తర్వాత రాష్ట్రంలో చీకటి అలుముకుం దన్నారు. ఆయన మరణం తర్వాత ఒంటరిపోరాటం చేయాల్సి వచ్చిందన్నారు. ఎన్నో లక్షల మంది పార్టీ ఆవిర్భావం తర్వాత వైఎస్ జగన్మోహన్‌రెడ్డితో కలిసి అడుగులు వేశారని పేర్కొన్నారు. దేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా వైఎస్ జగన్ 51శాతం ఓట్లు సాధించారని తెలిపారు. అప్పుల ఊబిలో ఉన్న రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని చెప్పారు. ప్రజా సంకల్పయాత్ర,ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానాల్లో 95శాతం నెరవేర్చారని పేర్కొన్నారు. ప్రతి పథకాన్ని పేదలకు చేరుస్తున్నారని వెల్లడించారు. ప్రజలు పెట్టుకున్న ఆశలకు మించి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని పేర్కొన్నారు.పాల్గొన్నారు.

# విశ్వసనీయతే ఊపిరి

≫ అమలు చేస్తున్నామన్నారు.సుమారు రూ.40 లక్షల కోట్లు పెట్టుబడు పెట్టేందుకు భారీ కంపెనీలు మనతో ఒప్పందాలు చేసుకున్నాయన్నారు. ఆదివారం సీఎం జగన్ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ 13వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా పార్టీకి అండగా నిలిచిన కార్యకర్తలను,ప్రజలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.అప్పుడే పార్టీ 12ఏళ్ల మైలు రాయికి విజయవంతంగా చేరకుందంటేసంతోషంగా ఉందన్నారు. ఈ పదేళ్ల ప్రయాణంలో కష్టసుఖాల్లో తనతోడుగా ఉన్నవారికి కృతజ్ఞతలు తెలిపారు. కోవిడ్‌ను సమర్థవంతంగా ఎదుర్కొని కేంద్రం ప్రశంసలు పొందామన్నారు, కోవిడ్ విపత్కర పరిపివేళ నిత్యావసరాలు కిసాన్ రైలు ద్వారా రవాణా చేసామన్నారు.రైతుల సౌలభ్యం కోసం 10,641 రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేసామన్నారు,రాష్ట్రాభివృద్ధికి ప్రభుత్వం స్పష్టమైన అజెండాతో పనిచేస్తోందన్నారు.విద్యా,వైద్య, ఆరోగ్యం, వ్యవసాయరంగాలకు ప్రాధాన్యతను ఇస్తోందన్నారు.అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం ప్రభుత్వం కృషిచేస్తోందన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాల కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు.ఇదే సందర్భంలో అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతికోసం ప్రభుత్వ కృషి చేస్తోందన్నారు. పేదలకు ఇళ్లపథకంలో భాగంగా రూ.28,084 కోట్లను ఇళ్ల నిర్మాణం కోసం వెచ్చించామన్నారు,రూ.23,535 కోట్ల విలువైన భూమిని పేదలకు అందించామన్నారు.ఆ దిశలో చర్యలను ప్రభుత్వం దృష్టిపెట్టి ముందుకు తీసుకుని వెళ్తున్నామన్నారు. ఇందులో భాగంగానే అత్యంత ఆధునీక.మౌలిక సదుపాయాలతో జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణం జరుగుతుందన్నారు.వివిధ సంక్షేమ పథకాలద్వారా రూ.94,877కోట్లను 7.93కోట్లు మందికి అందించామన్నారు.రైతు భరోసా కింద ఇప ్పటి వరకు రూ.13,101కోట్లు అందించినట్లు చెప్పారు రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న అన్ని ప్రాజెక్టులను యుద్ధప్రతిపాదికన పూర్తి చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.7.2లక్షల ఎకరాల కొత్త ఆయకట్టుకు నీటిపారుదల సౌకర్యం కల్పించడంతో పాటు మరో 23.5లక్షల ఎకరాలను స్థిరికరించేందుకు.పోలవరం ప్రాజెక్టుకు సంబంధించి డయాఫ్రం వాల్ విషయంలో సాంకేతిక అంశాలను గుర్తించి పనులు చురుగ్గా ప్రారంభించామన్నారు.పేదల కోసం ప్రభుత్వం రేషన్ డోర్ డెలవరిని ప్రారంభించిందన్నారు. రాష్ట్రం పెట్టుబడిదారులకు,పర్యాటకులకు అత్యంత అనుకూలమైన గమ్యస్థానంగా ఉండబోతుందన్నారు.భారత రాజ్యాంగకర్త డా.బిఆర్ అంబేద్కర్ 125 అడుగుల కాంస్య విగ్రహం విజయవాడ నగరం నడిబొడ్డున ఏర్పాటు కాబోతుందన్నారు. రాష్ట్రంలో వివిధ వర్గాల సంక్షేమానికి అమలు చేస్తున్న వైఎస్ఆర్ రైతు భరోసా,జగనన్న గోరు ముద్ద, విద్యాకానుక, అమ్మఒడి, విద్యాదీవెన, వసతిదీవెన, డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ,పెన్షన్‌కానుక,కంటివెలుగు,నాడు,నేడు,వైఎస్సార్ చేయూత, ఆసరా, మత్స్యకారభరోసా, వైఎస్సార్ బీమా, జగనన్నతోడు తదితర సంక్షేమ కార్యక్రమాలు అమలు తీరును వివరించారు. గ్రామ సచివాలయ వ్యవస్థ ద్వారా మన రాష్ట్రం జాతీయ స్థాయిలో గుర్తింపును పొందిందన్నారు. రాష్ట్రంలో నూరుశాతం సాక్షరతను సాధించేందుకు వీలుగా ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తుందన్నారు. మనబడి.,నాడు,నేడు కార్యక్రమంలో 45వేల పాఠశాలలు,471 జూనియర్ కళాశాలలు,151 డిగ్రీ కళాశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నట్లు వివరించారు.జగనన్న విద్యాకానుక ద్వారా విద్యార్థులకు రూ.3700లు ఖరీదు చేసే విద్యాకిట్‌ను ఇస్తున్నామన్నారు.రైతు భరోసా కార్యక్రమం కింద గతంలో ఎన్నడులేని రీతిలో రైతులకు ఏడాదికి రూ.13,500లు పెట్టుబడి సహాయంగా అందజేయడంతో పాటుగా,ఈ వసతిని కౌలు రైతులకు అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు.జలయజ్ఞం కార్యక్రమంలో ద్వారా పెండింగ్‌లో వున్న ప్రాజెక్టులను పూర్తి చేస్తున్నామన్నారు.7.2లక్షల ఎకరాల ఆయకట్టుకు సాగునీటిని అందిస్తామన్నారు భావనపురం, మచిలీపట్టణం, రామయపట్టణం పోర్టుల నిర్మాణం త్వరలోనే ప్రారంభం కానున్నట్లు తెలిపారు.స్త్రీలకు వ్యతిరేకంగా జరుగుతున్న నేరాలను అరికట్టేందుకు ప్రభుత్వం దేశవ్యాప్తంగా సంచలనాత్మక దిశ చట్టాన్ని అమలులోకి తీసుకుని వచ్చిందన్నారు. ఇక సామాజిక మాధ్యమాల్లో వచ్చే అశ్లీంశాలపైన కేసుల నమోదవుతాయన్నారు.బాలికలపై జరిగే నేరాల విషయంలోనో పోక్సో చట్టాన్ని కఠినంగా అమలు చేస్తున్నామన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రజా ప్రయోజనానికి అత్యంత ప్రాధాన్యత నిస్తుందన్నారు.పాలనా,అభివృద్ధి వికేంద్రీకరణ ద్వారా అన్ని ప్రాంతాల అభివృద్ధి ప్రభుత ్వం నిర్మాణాతక చర్యలు తీసుకుంటుందన్నారు.గ్రామ సచివాలయ వ్యవస్థ ద్వారా మన రాష్ట్రం జాతీయ స్థాయిలో గుర్తింపును పొందిందన్నారు.ఇతర రాష్ట్రాలను ఆదర్శంగా మన రాష్ట్రం నిలుస్తోందన్నారు.వైఎస్సార్ నవశకం ద్వారా వలంటీర్లతో నిజమైన లబ్ధిదారులకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలు అందే విధంగా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.దేశచరిత్రలోనే ఎక్కడా లేని విధంగా విద్యారంగ ప్రయోజనాల కోసం చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.ప్రభుత ్వం మాతృభాషకు అత్యంత ప్రాధాన్యతను ఇస్తుందన్నారు.తెలుగుకు పాఠశాల విద్యలో గుణాత్మకంగా మంచి గుర్తింపును ఇస్తున్నట్లు తెలిపారు.తెలుగును తప్పనిసరి చేస్తునే వచ్చే విద్యాసంవత్సరం పాఠశాల విద్యలో ఆంగ్లమాధ్యమాన్ని ప్రవేశపెడుతున్నట్లు తెలిపారు.ప్రజల మద్దతు,కార్యకర్తల సహకారంతో ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు.ఆయన తమకు సహకరిస్తున్నందుకు పార్టీ కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు.



ఆదివారం మంగళగిరి జనసేన కార్యాలయంలో ఏర్పాటు చేసిన సదస్సులో మాట్లాడుతున్న పవన్

# కాపులు ఏకంకావాలి

≫ పవన్ కల్యాణ్ అన్నారు,మంగళగిరి జనసేన కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన చేగొండి హరిరామజోగయ్య నేతృత్వంలోని కాపు సంక్షేమ సేన సదస్సులో పవన్ మాట్లాడారు.రాజకీయ సాధికారత కావాలంటే కాపులు ఏకం కావాలని ఈ సదస్సులో పవన్ అన్నారు.కులాలను విడగొట్టి లబ్ధిపొందే నాయకులు ఎకు ్కవయ్యారన్నారు.2008-09లో జరిగిన ఘటనలు నాలో పంతం పెంచాయన్నారు.ఉపాధి లబ్ధి పొందే నాయకులు ఎక్కువయ్యారు.2008-09లో జరిగిన ఘటనలు నాలో పంతం పెంచాయి.ఉపాధి,ఉద్యోగాలు కావాలని అడిగే స్థితిలోనే ఇంకా ఉన్నామన్నారు.పెద్ద కులాలతో గొడవలు వద్దన్నారు.అన్ని కులాలను సమానంగా చూడాలన్నారు. కాపలు కుడా కట్టుబాటు తీసుకోవాలన్నారు. సంఖ్యా బలం ఉన్న కులాల్లో ఐక్యత ఉండదన్నారు.కులం నుంచి నేను ఎప్పుడు పారిపోను అన్నారు.సంఖ్యాబలం ఉన్న కులాల్లో ఐక్యత ఉండదన్నారు.కులం నుంచి నేను ఎప్పుడు పారిపోను అన్నారు.సంఖ్యాబలం ఉన్న కాపులు అధికారానికి దూరంగా ఉన్నారన్నారు. కాపులు అధికారంలోకి వస్తే మిగతా వారిని తొక్కేస్తారని విష ప్రచారం జరిగిందన్నారు.సమాజాన్ని విడగొట్టేవారే ఎక్కువ కలిపే వారు తక్కువన్నారు. ఎవరితోను లోపాయి కారి ఒప్పందాలు పెట్టుకోను అన్నారు.నిర్మోహమాటంగానే ఉంటామన్నారు. మీ ఆత్మగౌరవాన్ని తగ్గించనన్నారు. వాస్తవిక ధోరణి ఎలా ఉందో దృష్టిలో పెట్టుకునే వ్యవహరిస్తానన్నారు. జనసేనను నమ్మిన ఏ ఒక్కరి ఆత ్మగౌరవాన్ని తగ్గించమన్నారు. ఇతర పార్టీల అజెండా కోసం మేము పనిచేయలేమన్నారు. రూ.వెయ్యి కోట్లతో రాజకీయాలు చేయలేమన్నారు. పార్టీ పడపలేమన్నారు.భావనాబలం ఉంటేనే పార్టీని నడపగలమన్నారు. పార్టీని ఇంకా ప్రతికూల పవనాల మధ్యే నడుపుతున్నా కాపులంతా నాకు ఓటువేస్తే గాజువాక, భీమవరంలో గెలిచేవాడినినన్నారు. ఓటర్ల వైవిద్యమైన తీర్పును ఎవరైనా గౌరవించాల్సిందునన్నారు. పదేళ్ళుగా అనేక మాటలు పడ్డానన్నారు. అవేమీ పడాల్సిన అవసరం లేదన్నారు.గత ప్రభుత్వంలో రిజర్వేషన్ గురించి మాట్లాడిన వారు ఇప్పుడెందుకు మాట్లాడరని? అని ప్రశ్నించారు.వైకాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక కాపు రిజర్వేషన్ గురించి మాట్లాడారా? కుల ఆత్మగౌరవాన్ని చంపుకొని మరీ వైకాంగ్రెస్‌కు ఎందుకు ఓటేసారు. 2024 ఎన్నికలు చాలా కీలకమన్నారు.సంఖ్యా బలాన్ని అనుసరించి మన సత్తా చాటు కోవాలన్నారు. సంఘాలను ఐక్యం చేసుకుంటే దక్షిణ భారతదేశంలోనే పెద్ద పాత్ర పోషిస్తామన్నారు.

## హాజరైన భాస్కర్‌రెడ్డి

≫రులు నోటీసులు జారీ చేసిన విషయం విధితమే. ఇందులో భాగంగా ఆదివారం కడప కేంద్ర కారాగారంలోని అతిథి గృహంలో భాస్కర్‌రెడ్డిని విచారణకు హాజరు కావాలని సిబిఐ నోటీసులు ఇవ్వడంతో ఎట్టకేలకు ఆయన ఆదివారం కేంద్ర కారాగారం వద్ద హాజరయ్యారు. అయితే భాస్కర్ రెడ్డి వస్తాడన్న తెలుసుకున్న వైఎస్సార్సీ నాయకులు, కార్యకర్తలు, ముఖ్య అనుచరులు భారీ సంఖ్యలో పదుల వాహనాలతో అక్కడికి చేరుకున్నారు. అయితే సిబిఐ అధికారులు అందుబాటులో లేకపోవడంతో వైఎస్.భాస్కర్‌రెడ్డి అక్కడి నుంచి ఇంటికి వెనుదిరిగాడు. ఈ నేపథ్యంలో జిల్లా కేంద్ర కారాగారం వద్ద వైఎస్సార్సీ శ్రేణులను భాస్కర్‌రెడ్డి అనుచరులతో ఉత్కంఠకు తెరలేపింది. వీరిని నియంత్రించడం పోలీసులకు ఓదశలో వీలు కాలేదు. కడప డీఎస్పీ వెంకట శివారెడ్డి నేతృత్వంలో పోలీసులు కారాగారం వద్ద గట్టి బందోబస్తు నిర్వహించారు.

## కాంగ్రెస్‌కు గుడ్‌బై

≫ రాజీనామా చేసారు.ఆ మేరకు ఆయన ఏఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గేకు లేఖరాసారు.కిరణ్‌కుమార్ రెడ్డి రేపు ఎల్లుండి ఢిల్లీ వెళ్లి ప్రధాని నరేంద్రమోడి, హోంమంత్రి అమిత్ షాను కలుసుకునే అవకాశం ఉంది.అనంతరం ఆయన బిజెపిలో ఆ పార్టీ కేంద్ర అధ్యక్షుడు జెపి నడ్డా సమక్షంలో చేరే అవకాశం ఉంది.2010 నుంచి 2014 వరకు ఉమ్మడి ఎపికి కిరణ్‌కుమార్ రెడ్డి ముఖ్యమంత్రిగా పనిచేసారు.రాష్ట్ర విభజనను వ్యతిరేకించారు. ఉమ్మడి ఏపీలో 2005 నుంచి 2009 వరకు శాసనసభలో ప్రభుత్వ చీఫ్ విప్‌గాను. 2009 నుంచి 2010 వరకు శాసనసభ స్పీకరుగాను అక్కడ నుంచి సిఎంగాను బాధ్యతలు చేపట్టారు.రాష్ట్ర విభజన వరకు సిఎంగా కొనసాగారు.

# ఎన్నికల నిబంధనలు కఠినంగా అమలు చేస్తాం

## ఉదయం 8 గంటల నుంచే పోలింగ్ ప్రారంభం

### రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ముఖేష్ కుమార్ మీనా



**సచివాలయం, మార్చి12, ప్రభాతవార్త:** నేడు జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి నిబం ధనలు కఠినంగా అమలు చేస్తామని ఎన్నికలకు సంబంధించి ప్రక్రియ పూర్తి చేసినట్లు సమాచారం ఉందని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా తెలిపారు. ఆదివారం సచివాయలంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సోమవారం 8 గంటలు పోలింగ్ ప్రారంభించి సాయంత్రం నాలుగు గంటల వరకు కొనసాగుతుందని ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునే విధంగా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఓట్ల నమోదుకు సంబంధించి ప్రతిపక్షాలు అందించిన వివరాలపై ఇప్పటికే రెండు సార్లు విచారించి అనర్హత ఉన్న ఓట్లను తొలగించడం జరిగిందని తెలిపారు. ఫిబ్రవరి 28 వరకు తుది ఓటర్ల జాబితాను జారీ చేశామని ఆ తేదీకు ముందు అందిన అన్ని ఫిర్యాదులపై స్పందించామని తెలిపారు. టీచర్స్ ఎమ్మెల్సీ, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీకు సంబంధించి కడప, కర్నూలు, అనంతపురం, చిత్తూరు, నెల్లూరు, జిల్లాల్లో అన్నీ పోలింగ్ కేంద్రాలను పరిశీలించామని తుది నివేదికను తెప్పించి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకున్నామన్నారు. ఉపాధ్యాయ, గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీలకు సంబంధించి బ్యాలెట్ పేపర్ చాలా పెద్దగా ఉన్నందున తెలంగాణ రాష్ట్రం నుంచి బ్యాలెట్ బాక్సులు అదనంగా తెప్పించామన్నారు. కొన్ని బ్యాలెట్లలో 38 మంది అభ్యర్థులు ఉండగా కొన్ని బ్యాలెట్స్‌లో 44 మంది అభ్యర్థులు ఉన్నారని దీంతో ప్రాధాన్యత క్రమంలో ఓట్లు వేయాల్సి ఉన్నందున జాప్యం జరిగే అవకాశం ఉందని.. అవసరం అయితే సమయం పొడిగిస్తామని ఈ సందర్భంగా తెలిపారు. అభ్యర్థుల ప్రచారానికి సంబంధించి 48గంటల ముందు నుంచే నిలిపివేశామని దీంతో ఎలాంటి ఫిర్యాదులు రాలేదని వస్తే తప్పకుండా చర్యలు చేపడతామన్నారు. పోలింగ్ కేంద్రాల్లో ఫోన్లు, కెమెరాలు, వీడియో చిత్రీకరణ అనుమతించబడదని పోలీస్ స్టేషన్‌లో నలుగురి కంటే ఎక్కువ ఉండకూడదన్నారు. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నంకు సంబంధించి పోలింగ్ కేంద్రాలను ప్రత్యేకంగా ప్రభుత్వ కళాశాలల్లో ఏర్పాటు చేశామని లోకల్ బాడీ ఎన్నికలకు సంబంధించి ఎంపీడీవో కార్యాలయంలో అనుమతించామని తెలిపారు. మొత్తంగా మూడు గ్రాడ్యుయేట్, రెండు టీచర్స్, 8 లోకల్ అథారిటీలకు సంబంధిచిన అభ్యర్థులకు పోలింగ్ నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ప్రతిపక్షాలు నుంచి 663 ఫిర్యాదులు అందగా 500 పైగా పరిశీలించి చర్యలు తీసుకున్నామన్నారు. ఎన్నికల ఏజెంట్‌గాఉండేవారు ఆ నియోజకవర్గానికి సంబంధించిన వారైతే అనుమతిస్తామని ఆధార్ కార్డు, అడ్రస్ ప్రూఫ్ పరిశీలించి ఏజెంజ్‌గా నియమించుకోవచ్చని రాజకీయ పార్టీలకు సంబంధించిన వారైనా అభ్యంతరం లేదన్నారు. పోలింగ్ కేంద్రాలకు సంబంధించి మొబైల్ పోలీస్, ఫ్లయింగ్ స్క్వాడ్, ప్రత్యేక పోలీసు బలగాలు అందుబాటులో ఉంటూ పర్యవేక్షిస్తుంటారని దీనికి సంబంధించి ఆయా నియోజకవర్గాల ఎన్నికల పరిశీలకుల ఆధ్వర్యంలో నిఘా ఏర్పాటుచేశామన్నారు. ఈనెల 16న ఎన్నికలకు సంబంధించిన కౌంటింగ్ ప్రారంభిస్తామని సమయం ఎంతైనా ఫలితాలు వచ్చే వరకూ కౌంటింగ్ కొనసాగుతుందని తెలిపారు.

# కౌన్సిల్ ఎన్నికలకు రంగం సిద్ధం

≫నియోజకవర్గ స్థానా లకు, ప్రకాశం- నెల్లూరు- చిత్తూరు, కడప-అనంతపురం - కర్నూలు రెండు ఉపాధ్యాయ నియోజకవర్గ స్థానాలకు,శ్రీకాకుళం,పశ్చిమగోదావరి, కర్నూలు స్థానిక సంస్థల నియోజకవర్గ స్థానాలకు ఎన్నికలు జరుగుతున్నాయి. అనంతపురం, కడప, నెల్లూరు, తూర్పు గోదావరి, చిత్తూరు స్థానిక సంస్థల నియోజకవర్గ స్థానాలకు అధికార వైకాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు ఎదురుగా ఎవ్వరు పోటీ చేయకపోవడంతో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు,మొత్తం రేపు ఎన్నికలు జరిగే మొత్తం 8 స్థానాల్లో మూడు పట్టభద్రుల స్థానాలకు 1,172 పోలింగ్ స్టేషన్లు, 2 ఉపాధ్యాయ స్థానాల ఎన్నికకు 351 పోలింగ్ స్టేషన్లు,మూడు స్థానిక సంస్థల స్థానాల ఎన్నికలకు 15 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేసారు.మొత్తం ఎంఎల్‌సీ ఎన్నికలు జరిగే స్థానాల్లోని 1,538 పోలింగ్ స్టేషనుల్లో 584 పోలింగ్ కేంద్రాలను సమస్యాత్మకమైనవిగా గురించారు.వీటిలో పటిష్టమైన పోలీసు బందోబస్తుతో పాటు పోలింగ్ కేంద్రాలకు వెలుపల కుడా వీడియో గ్రఫీని చేసేందుకు ఏర్పాట్లు చేసారు.ఈ పోలింగ్ సందర్భంగా అధికార,విపక్షాలు ఆయా కేంద్రాల్లో మోహరించి పనిచేస్తున్నాయి.ముఖ్యంగా రెండు ఉపాధ్యాయస్థానాల ఎన్నికకు సంబంధించి అధికార,విపక్షాలు పూర్తి దృష్టి పెట్టాయి.ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకుండా విపక్షాలు పనిచేయాలని టీడీపీ,సీపీఐ.సీపీఎం పిలుపును ఇచ్చాయి.

SINGAM KUIL BLUE SUNDAY
DrawDate on:12/03/23

| DAY - SINGAM SERIES Dr No:177 | DAY - KUIL SERIES Dr No:177 |
|---|---|
| 1st Prize Rs.100000/- 779853 | 1st Prize Rs.100000/- 131184 |
| 2nd Prize Rs.7000/- 89373 | 2nd Prize Rs.7000/- 69264 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 07602 18280 21925 24764 51546 | 08564 08986 14282 15822 19012 |
| 53981 61487 70012 74096 78148 | 25036 37130 48671 61004 98116 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0262 1471 2036 2972 3399 7262 8141 | 0626 0920 1176 2239 3321 4076 5044 |
| 8867 8937 9450 | 6040 6690 7265 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0631 2698 3306 3418 5394 7150 7252 | 1412 2736 3442 4130 4944 5733 7367 |
| 8629 9252 9625 | 7888 8159 9037 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0000 1741 3548 5113 6509 7734 8965 | 0174 2229 3154 4499 5950 7851 8967 |
| 0122 1775 3646 5240 6517 7809 9029 | 0288 2252 3214 4540 6105 7859 8970 |
| 0129 1780 3655 5257 6601 7825 9119 | 0352 2344 3307 4567 6275 7886 9112 |
| 0288 1970 3769 5327 6615 8038 9215 | 0593 2436 3358 4620 6428 7891 9439 |
| 0292 2197 3836 5346 6903 8134 9281 | 0868 2476 3536 4683 6516 7899 9449 |
| 0450 2203 3869 5446 6932 8173 9345 | 0953 2543 3588 4686 6567 7929 9501 |
| 0537 2542 4190 5526 7017 8230 9409 | 1052 2558 3647 4791 6746 7993 9635 |
| 0593 2688 4237 5544 7325 8615 9435 | 1104 2579 3729 4807 6857 8021 9708 |
| 1024 2752 4425 5583 7389 8652 9457 | 1174 2625 3780 4863 7301 8062 9829 |
| 1080 2829 4567 5623 7545 8742 9622 | 1233 2665 4111 4908 7378 8265 9913 |
| 1151 3092 4648 5637 7598 8828 | 1411 2731 4206 5354 7381 8267 |
| 1243 3298 4701 5879 7605 8838 | 1443 2847 4292 5503 7464 8414 |
| 1593 3303 4745 5964 7625 8862 | 1636 2899 4364 5621 7656 8570 |
| 1627 3362 4874 6213 7635 8939 | 1827 3033 4413 5775 7807 8701 |
| 1712 3413 5018 6316 7719 8964 | 1947 3036 4418 5870 7826 8711 |

ROSA DEAR SILVER SUNDAY
DrawDate on:12/03/23

| DAY - ROSA SERIES Dr No:177 | DAY - DEAR SERIES Dr No:177 |
|---|---|
| 1st Prize Rs.100000/- 452729 | 1st Prize Rs.100000/- 539476 |
| 2nd Prize Rs.7000/- 40431 | 2nd Prize Rs.7000/- 14911 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 17026 21002 22032 49987 62999 | 24795 38650 42628 44188 67663 |
| 64454 65389 73296 74192 93352 | 74122 79862 83420 94644 97231 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0001 0747 0893 2541 2899 3332 4114 | 1186 1329 2404 2513 2612 2950 7511 |
| 5258 5502 7748 | 7910 8123 9099 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0446 0683 1412 2507 4256 5726 7349 | 0282 0856 1696 2682 4774 5784 6381 |
| 7912 8041 9075 | 6399 6575 7178 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0045 1504 2853 4575 5954 7610 8822 | 0014 1512 2500 4190 5870 7492 8977 |
| 0085 1563 2957 4694 6045 7691 8973 | 0028 1617 2547 4223 5924 7543 8982 |
| 0200 1667 3124 4743 6086 7882 9056 | 0091 1751 2633 4301 6247 7608 9173 |
| 0269 1754 3216 4772 6216 7901 9347 | 0209 1915 2856 4456 6291 7721 9177 |
| 0725 1766 3217 4863 6225 7908 9358 | 0265 1962 3066 4603 6305 7741 9327 |
| 0797 1796 3298 4930 6423 8145 9540 | 0302 1963 3112 4772 6407 7972 9497 |
| 0835 1856 3631 4937 6603 8241 9606 | 0418 1997 3128 4883 6614 8041 9498 |
| 0850 2114 3726 5105 6899 8354 9697 | 0542 2171 3346 4927 6639 8067 9545 |
| 0935 2274 3938 5316 6922 8366 9774 | 0616 2249 3495 5034 6803 8116 9717 |
| 1159 2308 4013 5421 6944 8378 9933 | 0655 2268 3508 5070 6884 8505 9882 |
| 1297 2403 4099 5614 7071 8450 | 0837 2273 3511 5378 7014 8647 |
| 1317 2434 4149 5799 7333 8528 | 1243 2274 3591 5541 7122 8712 |
| 1419 2476 4165 5800 7391 8533 | 1389 2276 3737 5600 7176 8717 |
| 1472 2493 4384 5813 7462 8747 | 1412 2310 3840 5657 7204 8724 |
| 1487 2837 4440 5873 7604 8779 | 1509 2407 4156 5747 7316 8924 |

THANGAM VAIRAM EFFORT SUNDAY
DrawDate on:12/03/23

| DAY - THANGAM SERIES Dr No:177 | DAY - VAIRAM SERIES Dr No:36 |
|---|---|
| 1st Prize Rs.100000/- 379231 | 1st Prize Rs.50000/- 256785 |
| 2nd Prize Rs.7000/- 06703 | 2nd Prize Rs.7000/- 44409 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 08879 18565 45707 48145 54555 | 06473 15022 17852 34018 41797 |
| 58461 62221 62291 79742 88151 | 50435 58657 74530 86791 91134 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0255 0354 1253 7478 7623 8371 9116 | 0022 0463 0914 1273 1938 3325 4226 |
| 9198 9658 9782 | 8966 9144 9379 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0529 0835 1131 2730 3518 3743 5984 | 0515 0812 1865 2203 2222 4003 6739 |
| 7098 7209 7676 | 7434 9398 9704 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0002 2042 3681 4680 6638 8099 8930 | 0062 1595 3574 5310 7017 8105 9486 |
| 0007 2050 3692 4984 6659 8164 8981 | 0102 1674 3596 5379 7021 8284 9593 |
| 0389 2084 3698 5069 6709 8195 9041 | 0302 1755 3864 5408 7026 8300 9616 |
| 0503 2285 3748 5186 6834 8217 9234 | 0496 1960 4269 5422 7052 8304 9683 |
| 0526 2362 3823 5229 6837 8239 9526 | 0539 2066 4422 5567 7182 8480 9740 |
| 0616 2363 3921 5601 6941 8309 9529 | 0563 2388 4493 5707 7226 8497 9759 |
| 0805 2528 3969 5794 6967 8397 9622 | 0727 2553 4697 5771 7255 8535 9795 |
| 0972 3045 4011 5871 7171 8477 9748 | 0790 2578 4703 5998 7438 8630 9848 |
| 1107 3066 4128 5884 7195 8483 9822 | 0900 2788 4881 6036 7724 8663 9853 |
| 1438 3116 4321 5921 7427 8706 9859 | 1161 3002 4893 6135 7763 8772 9900 |
| 1442 3394 4456 5946 7692 8721 | 1227 3041 4926 6295 7782 8806 |
| 1546 3447 4522 6328 7807 8853 | 1404 3172 4993 6366 7855 9074 |
| 1620 3543 4564 6422 7934 8862 | 1476 3310 5134 6439 7887 9211 |
| 1868 3642 4603 6436 8031 8880 | 1478 3532 5163 6630 8067 9330 |
| 1894 3657 4637 6553 8067 8881 | 1543 3566 5236 6844 8069 9449 |

NALLANERAM MANI EFFORT SUNDAY
DrawDate on:12/03/23

| DAY - NALLANERAM SERIES Dr No:177 | DAY - MANI SERIES Dr No:36 |
|---|---|
| 1st Prize Rs.50000/- 376326 | 1st Prize Rs.50000/- 886504 |
| 2nd Prize Rs.7000/- 14097 | 2nd Prize Rs.7000/- 03267 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 08881 13378 19411 34763 43652 | 15496 25228 27593 50829 62084 |
| 64112 71840 75932 85606 95228 | 71322 71885 73197 78334 93007 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0622 0652 0918 2334 5361 5510 7350 | 1170 2674 2915 3741 5373 7082 7284 |
| 8070 8581 9071 | 7409 8182 8584 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0337 1984 2222 4464 5175 5634 7091 | 1100 2502 2680 2901 3756 4142 5857 |
| 8995 9634 9685 | 6154 8652 9701 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0049 1368 2671 4222 5497 7287 8318 | 0028 1358 3324 4635 6203 7875 9293 |
| 0113 1433 2727 4255 5752 7296 8531 | 0311 1442 3465 4662 6377 7904 9320 |
| 0190 1482 2781 4327 5901 7337 8717 | 0468 1799 3475 4858 6510 7928 9323 |
| 0328 1578 2841 4479 6020 7365 8861 | 0586 2065 3671 4968 6617 8061 9370 |
| 0431 1646 2973 4511 6110 7465 8917 | 0587 2082 3693 5151 6777 8268 9380 |
| 0510 1857 3168 4525 6210 7645 9280 | 0741 2259 3695 5197 6817 8296 9511 |
| 0558 1889 3215 4579 6229 7648 9429 | 0849 2449 3798 5280 6827 8388 9799 |
| 0700 1976 3322 4740 6307 7698 9465 | 0873 2605 3995 5321 6998 8491 9825 |
| 0855 2028 3437 4793 6361 7764 9480 | 0887 2758 4114 5344 7029 8536 9844 |
| 0893 2095 3792 4884 6762 7914 9512 | 0996 2817 4147 5428 7306 8578 9992 |
| 0942 2210 3879 4944 6883 8047 | 1075 2874 4197 5884 7455 8686 |
| 1136 2329 3961 5001 6952 8096 | 1079 3041 4395 5894 7584 8709 |
| 1209 2374 3966 5060 7114 8101 | 1167 3077 4551 5903 7632 9168 |
| 1267 2439 4080 5211 7121 8149 | 1312 3087 4555 5917 7701 9188 |
| 1303 2445 4111 5301 7146 8256 | 1332 3100 4578 5936 7828 9217 |

KUMARAN VISHNU THUNDER SUNDAY
DrawDate on:12/03/23

| DAY - KUMARAN SERIES Dr No:177 | DAY - VISHNU SERIES Dr No:177 |
|---|---|
| 1st Prize Rs.50000/- 453135 | 1st Prize Rs.50000/- 978917 |
| 2nd Prize Rs.7000/- 25832 | 2nd Prize Rs.7000/- 85351 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 04754 07186 13002 44539 58054 | 10641 16477 35293 37935 50330 |
| 73535 74787 76056 82052 86886 | 61418 63388 63848 64464 82410 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0753 1550 4190 4626 4776 5341 6132 | 0837 1379 3119 3512 3643 5020 5031 |
| 6502 7516 8062 | 5858 7864 9292 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1640 2919 2950 5300 6595 7105 7934 | 1214 2507 3710 5763 5871 6382 7829 |
| 8685 9005 9119 | 8071 8318 9513 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0006 1327 3219 4559 5626 6762 8889 | 0032 1527 3007 4465 5789 7346 9424 |
| 0167 1366 3377 4563 5705 7036 8902 | 0197 1668 3054 4505 6011 7379 9430 |
| 0220 1559 3603 4577 5713 7200 9011 | 0309 1683 3154 4541 6256 7549 9477 |
| 0240 1690 3693 4657 5715 7205 9079 | 0461 1955 3590 4623 6281 7684 9509 |
| 0386 1772 3775 4808 5767 7215 9112 | 0824 1966 3681 4727 6330 7877 9547 |
| 0486 1837 3826 4852 5773 7299 9196 | 0970 2026 3719 4777 6423 8084 9555 |
| 0563 2135 3925 4943 5936 7322 9222 | 1055 2054 3725 4805 6446 8158 9632 |
| 0572 2171 4018 4988 6028 7585 9421 | 1126 2119 3744 4818 6531 8247 9752 |
| 0646 2242 4037 5091 6060 7784 9786 | 1210 2195 3983 4874 6685 8298 9937 |
| 0930 2669 4067 5127 6505 7987 9828 | 1311 2371 4005 5134 6770 8360 9952 |
| 1156 2704 4073 5159 6522 8446 | 1339 2381 4096 5188 6832 8398 |
| 1182 2967 4163 5207 6531 8512 | 1345 2401 4141 5233 6948 8411 |
| 1184 2976 4272 5285 6550 8585 | 1401 2790 4304 5356 7156 8584 |
| 1202 2977 4435 5340 6671 8668 | 1468 2880 4332 5425 7179 9351 |
| 1207 3055 4518 5583 6746 8731 | 1490 2986 4396 5748 7258 9415 |

SWARNALAXMI LION RUBY SUNDAY
DrawDate on:12/03/23

| SWARNALAXMI SERIES Dr No:177 | DAY - LION SERIES Dr No:36 |
|---|---|
| 1st Prize Rs.50000/- 598845 | 1st Prize Rs.50000/- 831764 |
| 2nd Prize Rs.7000/- 43247 | 2nd Prize Rs.7000/- 64186 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 19398 19687 21345 32509 43604 | 18694 29925 31609 42410 53810 |
| 54138 65866 76940 87338 87452 | 64429 75504 86440 86847 97575 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0582 3320 4054 4778 5121 5830 6113 | 1097 1247 2167 3490 3948 4054 6989 |
| 6569 7377 9866 | 7421 8404 9766 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0304 0719 3162 3750 4194 5387 5629 | 0009 1050 2027 2340 2424 3539 4077 |
| 8050 8109 8167 | 5320 6504 8138 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0056 1723 3240 5384 6954 8040 9327 | 0215 2005 3414 4718 6596 7420 8832 |
| 0060 1990 3700 5500 7070 8091 9414 | 0464 2020 3460 4877 6664 7494 8930 |
| 0089 2197 3765 5826 7185 8152 9428 | 0510 2040 3487 4894 6788 7502 8995 |
| 0123 2229 4104 5879 7196 8189 9436 | 0521 2059 3618 5045 6901 7718 9029 |
| 0289 2382 4117 5972 7203 8246 9552 | 0713 2062 3856 5199 6929 7854 9098 |
| 0322 2453 4141 6140 7273 8286 9591 | 0887 2416 3888 5289 6962 7887 9405 |
| 0395 2463 4161 6212 7404 8328 9682 | 0891 2509 3895 5359 6979 8117 9539 |
| 0748 2464 4202 6317 7448 8811 9902 | 1019 2683 4128 5413 7006 8163 9662 |
| 0978 2560 4385 6347 7562 8865 9939 | 1227 2764 4195 5535 7050 8179 9816 |
| 1079 2575 4388 6361 7574 9029 9954 | 1443 2801 4401 5946 7081 8256 9981 |
| 1138 2748 4632 6449 7647 9039 | 1446 2877 4456 6041 7091 8313 |
| 1312 2826 4912 6521 7657 9077 | 1466 3090 4471 6210 7111 8612 |
| 1346 3038 4996 6643 7747 9202 | 1581 3171 4484 6245 7283 8620 |
| 1394 3141 5007 6650 7825 9276 | 1618 3294 4629 6297 7347 8633 |
| 1652 3229 5259 6702 7948 9315 | 1681 3396 4672 6537 7418 8641 |

## వారం - వర్జ్యం

**13-3-2023 సోమవారం**
శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
ఫాల్గుణ మాసం, కృష్ణ పక్షం, కార్తి పూర్వాభాద్ర
షష్ఠి సా.06-28; అనూరాధ తె.05-30
వర్జ్యం ఉ.10-00 ల 11-33
రా.కా.ఉ.7-30 - 9-00 వ
యమగండం ఉ.10-30 ల 12-00 వ
దుర్ముహూర్తం మ.12-24 ల 1-12;
మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** క్రయ-విక్రయాలు లాభసాటిగా నడుస్తాయి. ఉద్యోగులకు పదోన్నతి.

**వృషభం:** ఆలోచనల్లో స్థిరత్వం లోపిస్తుంది. ప్రముఖులను సందర్శిస్తారు.

**మిథునం:** వ్యాపారులు రుణాలు చేయాల్సి వస్తుంది. శుభ వార్తలు వింటారు.

**కర్కాటకం:** ఆందోళన చెందుతారు. ఊహించని వార్తలు వింటారు.

**సింహం:** ఆరోగ్య సమస్యలుంటాయి. దూర ప్రాంత ప్రయాణం చేస్తారు.

**కన్య:** ఖర్చులు అధికంగా ఉంటాయి. ముఖ్యమైన పనులు పూర్తవుతాయి.

**తుల:** కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి. వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది.

**వృశ్చికం:** వివాదాలకు దూరంగా వుండడం చెప్పదగిన సూచన.

**ధనుస్సు:** సామాన్యంగా ఉంటుంది. రుణాలు చేస్తారు.

**మకరం:** దేశాంతర ప్రయాణ సూచనలున్నాయి. ఆర్థికంగా బాగుంటుంది.

**కుంభం:** బంధు, మిత్రులను కలుసుకుంటారు. వ్యాపారులకు బాగుంటుంది.

**మీనం:** బంధు, మిత్రులను కలుసుకుంటారు. అన్ని వ్యవహారాల్లో విజయం.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# రైల్వే ఇన్స్టిట్యూట్ ఎన్నికల ఫలితాలపై వ్యతిరేక ఓటు ప్రభావం

## అనూహ్యంగా కార్యదర్శిగా ఎన్నికైన మల్లికార్జున

**గుంతకల్లు రైల్వే, మార్చి 12 ప్రభాతవార్త:** దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు రైల్వే ఇన్స్టిట్యూట్ పాలక మండలికి జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఎంప్లాయిస్ సంఘ్ బలపర్చిన మల్లికార్జున కార్యదర్శిగా అనూహ్యంగా గెలుపొంది అందరినీ విస్మయానికి గురి చేశారు. డివిజన్లో కాల పరిమితి పూర్తి అయిన రైల్వే ఇన్స్టిట్యూట్ల పాలక మండలిలకు ఎన్నికలు నిర్వహించాలని రైల్వే నిర్ణయించింది. ఇందులో భాగా కీలక పదవులు అయిన కార్యదర్శి, సంయుక్త కార్యదర్శి, కోశాధికారి పదవులతోపాటు లలిత కళలకు సంబంధించిన పదవుల నిర్వహణ నిమిత్తం ఆరుగురు కమిటీ సభ్యులను ఎన్నుకునేందుకు నిర్వహించిన ఈ ఎన్నికల్లో ఆయా అభ్యర్థులను ఎన్నుకునేందుకు ఈ నెల 2న నందలూరులో 10న గుంతకల్లు, గుత్తి రాయచూరులలో నిర్వహించిన ఈ ఎన్నికల్లో నందలూరు, గుత్తిలో రైల్వే మజ్దూర్ యూనియన్ ప్యానెల్, రాయచూరులో ఎంప్లాయిస్ సంఘ్ ప్యానెల్లు విజయం సాధించాయి. ఇక గుంతకల్లు రైల్వే ఇన్స్టిట్యూట్ పాలక మండలికి జరిగిన ఎన్నికల్లో మొత్తం 927 మంది ఓటర్లు ఉండగా వీరిలో 810 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవడంతో మొత్తం పోలింగ్ 87.37 శాతం నమోదైంది. ఎంపి, ఎమ్మెల్యేల సాధారణ ఎన్నికలను తలపించే రీతిలో సాగిన ఎన్నికల ప్రచారం హోరాహోరీగా సాగింది. గత ఎన్నికల్లో గెలుపొందిన రైల్వే మజ్దూర్ యూనియన్ బలపర్చిన మేఘశ్యాం ప్యానల్ గత ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయకపోవడం, అవినీతి, అక్రమాలు, సభ్యుల పట్ల నిర్లక్ష్యంగా ప్రవర్తించడం వంటి అంశాలను, తప్పిదాలను ఎండగడుతూ ఓటర్ల దృష్టికి తీసుకెళ్లే విధంగా ఎంప్లాయిస్ సంఘ్ ప్రచారం నిర్వహించింది. తమదే విజయమని ఓవర్ కాన్ఫిడెన్స్తో కార్యదర్శి అభ్యర్థిని మార్చకుండా, కొత్త వారితో ఏర్పడ్డ ప్యానెల్తో ఎన్నికల బరిలో దిగింది. సంయుక్త కార్యదర్శి కోశాధికారి పదవులతోపాటు మరో ఆరుగురు కమిటీ సభ్యులు గెలిచిన, అత్యంత కీలకమైన కార్యదర్శి పదవి మాత్రం ఎంప్లాయిస్ సంఘ్ ప్యానెల్ నుంచికార్యదర్శిగా బరిలో దిగిన మల్లికార్జునకు వరించింది. మల్లికార్జునకు 426 ఓట్లు లభించగా, మేఘశ్యాంకు 284 ఓట్లు మాత్రమే వచ్చాయి. దీంతో ఎంప్లాయిస్ సంఘ్ కార్యదర్శి అభ్యర్థి మల్లికార్జున తన సమీప ప్రత్యర్థి మేఘశ్యామ్పై 142 ఓట్ల మెజార్టీతో ఘన విజయం సాధించడంతో వ్యతిరేక ఓటుతో మేఘశ్యాం అపజయం పాలయ్యారు. ఈ ఎన్నికల్లో సంయుక్త కార్యదర్శిగా పోటీ చేసిన మునీర్ బాషాకు 188 ఓట్లతో, కోశాధికారిగా పోటీ చేసిన యల్లప్ప 128 ఓట్ల మెజార్టీలతో, కమిటీ సభ్యులుగా చంద్రమౌలి-231, యస్.కె. మహబూబ్ బాషా-72, సయ్యద్ ముజఫర్-52, నతాని యోల్-74, రంగస్వామి-102, వహీద్ అలీ షేక్లు మెజార్టీతో గెలుపొందినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి.

# 30న శ్రీరామనవమి ఆస్థానం

## – 31న పట్టాభిషేకం



**తిరుమల,మార్చి 12ప్రభాతవార్తప్రతినిధి:** త్రేతాయుగంలో సాక్షాత్తు శ్రీరామచంద్రమూర్తి కలియుగంలో శ్రీవేంకటేశ్వరునిగా అవిర్భవించారని పురాణగ్రంథాల ఆధారంగా తిరుమలలో శ్రీరామనవమి ఆస్థానం శాస్త్రోక్తంగా జరిపించడం ఆనవాయితీగా వస్తోంది. ఈనెల 30వతేదీ వెంకన్న ఆలయంలో శ్రీరామనవమి ఆస్థానం, 31న శ్రీరామపట్టాభిషేకం మహోత్సవాలు వేడుకగా నిర్వహించనున్నారు. 30వతేదీ గురువారం ఉదయం 9గంటల నుండి 11గంటల వరకు రంగనాయకుల మండపంలో శ్రీసీతాలక్ష్మణ ఆంజనేయ సమేత శ్రీరామచంద్రమూర్తి ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం జరిపిస్తారు. ఇందులో పాలు,పెరుగు,తేనె, కొబ్బరినీళ్ళు, పసుపు,చందనంతో అభిషేకం చేస్తారు. సాయంత్రం 6.30గంటల నుంచి 8వరకు హనుమంతవాహనసేవ తిరుమలలో వైభవంగా జరగనుంది. ఆ తరువాత 30వతేదీ రాత్రి 9గంటల నుంచి 10గంటలవరకు బంగారువాకిలిలో శ్రీరామనవమి ఆస్థానం జరుగుతుంది. ఈ సందర్భంగా గురువారం సాయంత్రం సహస్రదీపాలంకారసేవ రద్దయ్యింది. 31వతేదీ శుక్రవారం రాత్రి 8గంటల నుంచి 9గంటల వరకు బంగారువాకిలిలో ఆలయ అర్చకులు శ్రీరామపట్టాభిషేక మహోత్సవం నిర్వహిస్తారు.

# సిఎం జగన్ ఓటమే అందరి లక్ష్యం

- అందుకే పిడిఎఫ్తో పరస్పర ఒప్పందం- ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకూడదు
- మొదటి ప్రాధాన్యత ఓటు టిడిపికే.. 2వ ప్రాధాన్యత ఓటు పిడిఎఫ్కు - పార్టీ శ్రేణులకు, ప్రజలకు మాజీ మంత్రి పరిటాల సునీత సూచన



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి పరిటాల సునీత

**అనంతపురం, మార్చి 12 ప్రభాతవార్త బ్యూరో:** రాష్ట్రంలో గత నాలుగేళ్లుగా నిరంకుశ పాలన సాగిస్తున్న సిఎం జగన్ ఓటమే ఇప్పుడు అందరి లక్ష్యంగా మారిందని సిపిఐ రాష్ట్ర నాయకులు రామకృష్ణతో కలిసి మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. సార్వత్రిక ఎన్నికల ముందు ఆయన బుద్ధి చెప్పేందుకు ఎమ్మెల్సీ ఎన్నికల రూపంలో అవకాశం వచ్చిందన్నారు. అందుకే అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేందుకు అన్ని పక్షాలతో కలిసి వెళ్తున్నామని ఆమె చెప్పారు. ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో సిపిఐ రామకృష్ణ, సిపిఐ ముఖ్య నాయకులతోపాటు పార్టీలోని కొందరు ముఖ్య నాయకులు, ఏజెంట్లతో ఆమె సమావేశమయ్యారు. పార్టీ అధిష్టానం సూచన మేరకు ఎమ్మెల్సీ ఎన్నికల్లో పిడిఎఫ్ అభ్యర్థులతో పరస్పరం అవగాహనతో ముందుకెళ్తున్నట్టు చెప్పారు. అందుకే ఈ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు టిడిపి అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్రెడ్డికి వేయాలని, రెండవ ప్రాధాన్యత ఓటు పిడిఎఫ్కి వేయాలని సూచించారు. అదే సందర్భంలో పిడిఎఫ్ అభ్యర్థులకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసే వారు రెండవ ప్రాధాన్యత ఓటు టీడీపీకి వేసేలా సహకరిస్తున్నారని సునీత అన్నారు. సమయం లేనందున ఈ విషయాన్ని ఎక్కువమందికి చేర్చాలన్నారు. అన్ని చోట్ల అన్ని ఎన్నికల్లో అప్రజాస్వామికంగా వ్యవహరిస్తున్న వైసీపీకి గట్టి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.

# ఎమ్మెల్యే పట్టభద్రుల ఎన్నికలకు సర్వం సిద్ధం

## - పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న బ్యాలట్ బాక్సులు

## - నేటి ఉదయం 8 నుంచి సా.4గంటల వరకు పోలింగ్

**తొట్టంబేడు, మార్చి 12 ప్రభాతవార్త:** తూర్పు రాయలసీమ నెల్లూరు, చిత్తూరు, ప్రకాశం జిల్లాలకు సంబంధించి ఎంఎల్సి, పట్టభద్రుల ఓటర్ల ఎన్నికలకు సంబంధించి అన్ని ఏర్పాట్లుపూర్తిశామని ఎఈఆర్ మరియు ఆర్డీవో కెవస్.రామారావు వివరించారు. ఈసందర్భంగా ఆదివారం స్కిట్ కళాశాలలో శ్రీకాళహస్తి డివిజన్లోని 8మండలాలకు సంబంధించి పూర్తి వివరాలను వెల్లడించారు. డివిజన్ పరిధిలో 25 పోలింగ్ కేంద్రాల్లో 15043 మంది పట్టభద్రుల ఓటర్లు ఉన్నారని, 811మందిఉపాధ్యాయ ఓటర్లు , ఇతరులు ఇద్దరు ఉన్నారన్నారు. ఎన్నికల్లో విధులు ఎలా నిర్వహించాలో పిఒ, ఎపిఒలు, సెక్టోరల్ అధికారులుతో పాటు పోలీసు సిబ్బంది ద్వారా వారివారికి కేటాయించిన పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు ఓటు ఎలా వేయాలో తెలియజేస్తారన్నారు. ఉదయం 8 నుంచి సాయంత్రం 4గంటల వరకు పోలింగ్ ఉంటుందని, ఇప్పటికే సంబంధిత ఓటర్లకు స్లిప్పులను పంపిణీచేశామన్నారు.ఓటు వేసే ప్రతి ఒక్కరు తమ ఆధార్కార్డు, లేదా ఓటర్కార్డు తప్పక తీసుకురావాలన్నారు. ప్రతి రూట్కు బస్సులను ఏర్పాటుచేశామని పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తును ఏర్పాటుచేయడంతోపాటు అన్ని సౌకర్యాలను ఏర్పాటుచేశామన్నారు. పట్టభద్రుల ఎన్నికలపోలింగ్ కేంద్రాలకు సంబంధించి పోలింగ్ స్టేషన్నంబర్ 238 సరస్వతీబాయి మున్సిపల్ ఉన్నత పాఠశాలలో రూం నంబర్ 13, జిల్లా పరిషత్ బాలుర ఉన్నతపాఠశాల బూత్ నంబర్ 239, రూం నంబర్ 22 సరస్వతీబ్లాక్ మరియు 239ఎ రూంనంబర్ 20, 239బి రూం నంబర్ 19 సరస్వతీబ్లాక్, కొత్తపేటలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో పోలింగ్ కేంద్రం 240, రూం నంబర్ 18, 240ఎ రూంనంబర్ 5, తొట్టంబేడు జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో రూంనంబర్ 2 ఏర్పాటుచేసినట్లు తెలిపారు. శ్రీకాళహస్తి రెవెన్యూ డివిజన్కు సంబంధించి ఎఈఆర్ఓ మరియు ఆర్డీవో రామరావు మాట్లాడుతూ ఎన్నికలకు సంబంధించి రేణిగుంట గ్రాడ్యుయేట్స్కు పోలింగ్ కేంద్రాలు 235, 236, 236ఎ, టీచర్స్ పోలింగ్ కేంద్రం 117, ఏర్పేడు మండలంలో 237, 237ఎ, టీచర్ల పోలింగ్ కేంద్రానికి సంబంధించి 118, శ్రీకాళహస్తి 238, 239, 239ఎ, 239బి, 240, 240ఎ, టీచర్ల పోలింగ్ కేంద్రం 119, నారాయణవనం 246, 246ఎ, టీచర్ల పోలింగ్ కేంద్రం 125, తొట్టంబేడు 241, టీచర్ల పోలింగ్ కేంద్రం 120 కెవిబిపురం బూత్ నంబర్ 245, టీచర్ల పోలింగ్ కేంద్రం 124, పిచ్చాటూరు 247 పోలింగ్ కేంద్రం, టీచర్ల పోలింగ్ కేంద్రం 126, నాగలాపురం 248, టీచర్ల పోలింగ్ కేంద్రం 127ను ఏర్పాటు చేశామన్నారు. ఆదివారం మధ్యాహ్నం భోజనవిరామం తర్వాత పోలింగ్ సిబ్బందికి బ్యాలెట్బాక్సులు, బ్యాలెట్పేపర్లు, ఇతర సామగ్రిని అందించి పటిష్టపోలీసు బందోబస్తుతో ఆర్టీసి బస్సుల్లో వారివారి కేంద్రాల వద్దకు చేర్చారు. పోలింగ్ కేంద్రంలో పిఒలు ఇచ్చిన పెన్తోనే ఓటు వేయాలని తెలిపారు.



పోలింగ్ సామగ్రిని తీసుకెళ్తున్న సిబ్బంది

# కనిగిరిలో ఘోర రోడ్డు ప్రమాదం

## - అదుపు తప్పి కారు బోల్తా.. ఇద్దరు మృతి

**కనిగిరి, మార్చి 12, ప్రభాతవార్త** కనిగిరి సమీపంలో కాశిరెడ్డి కాలనీ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. కారులో విజయవాడ వైపు నుంచి నెల్లూరు వైపు కనిగిరి మీదుగా వెళ్తుండగా ఒక్కసారిగా అదుపు తప్పి బోల్తా పడింది. కల్వర్టుని ఢీకొని పల్టీలు కొటి ్ట బోల్తా పడింది. ఈ ప్రమాదంలో కారులో ఉన్న ఇద్దరు అక్కడికక్కడే మృతిచెందగా మరో మహిళకు తీవ్ర గాయాలయ్యాయి. కాగా స్థానికులు 108కు సమాచారం అందించి చికిత్స నిమిత్తం కనిగిరి ఏరియా వైద్యశాలకు తరలించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నెల్లూరు జిల్లా మర్రిపాడు మండలం రాంపాడు గ్రామానికి చెందిన నర్రా రామకోటయ్య సతీమణి వాణి కుమారుడు బ్రహ్మేశ్వరావులు గుంటూరులో జరుగు వివాహానికి సొంత కారులో బయలుదేరడం జరిగింది. వివాహానికి హాజరై తిరుగు ప్రయాణం అయ్యారు. మార్గమధ్యంలో నిద్ర మంపుకు గురై తెల్లవారుజామున కాశిరెడ్డికాలనీలో కారు సైడు కల్వర్టును ఢీకొని మూడు పల్టీలు కొట్టడం జరిగింది. తండ్రి, కుమారులు అయిన రామకోటయ్య, బ్రహ్మేశ్వరరావులు అక్కడికక్కడే మృతి చెందగా కొన ఊపిరితో బ్రహ్మేశ్వరరావు తల్లి వాణి కొట్టుమిట్టాడుతుంది. అక్కడ గ్రామస్తుల ద్వారా విషయం తెలుసుకున్న ఎసై ్స మృతదేహాలను పోస్టుమార్టంకు వైద్యశాలకు తరలించారు.

# జగన్ నాయకత్వంపై ప్రజల్లో నమ్మకం

## ఓటమి భయంతోనే ఓట్ల మార్పిడికి ప్రతిపక్షాల నిర్ణయం

### - ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

**అనంతపురం, మార్చి 12 ప్రభాతవార్త బ్యూరో:** ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి నాయకత్వంపై ప్రజల్లో నమ్మకం ఉందని ప్రతి ఎన్నికల్లో వైసిపి అభ్యర్థులు గెలుపొందుతుండటమే ఇందుకు నిదర్శనమని,ల ప్రుతం జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో సైతం వైసిపి అభ్యర్థులనే, పట్టభద్రులు, ఉపాధ్యాయులు ఆదరిస్తారని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. వైఎస్ఆర్సిపి ఆవిర్భావ వేడుకలను అనంతపురం జిల్లా కేంద్రంలోని వైకాపా కార్యాలయంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. పశ్చిమ రాయలసీమ పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రతిపక్ష పార్టీలు ఓట్లమార్పిడి చేసుకోవాలని నిర్ణయం తీసుకోవడం వారిలోని ఓటమి భయాన్ని తెలియజేస్తోందన్నారు. ప్రతిపక్షాలకు ఆత్మ విశ్వాసం లేక మాకు మీరు ఓటు వేయండి, మీకు మేము ఓటు వేస్తామని ఒప్పందం చేసుకుంటున్నారన్నారు. ప్రభుత్వంపై వ్యతిరేకత ఉందని ఎన్నికల బరిలో దిగిన టిడిపి నేడు పిడిఎఫ్ అభ్యర్థులకు రెండో ప్రాధాన్యత ఓటు వేయాలని సూచిస్తుండటం తమకు బలం ఉందని చెప్పుకుటున్న పిడిఎఫ్ రెండో ప్రాధాన్యత ఓటు టిడిపికి వేయాలని చెప్పుకుంటుండటం ప్రజలను మోసం చేయడమే ఆవిర్భవించిందన్నారు. మహా నేత వైఎస్ఆర్ అమలుచేసిన సంక్షేమ పథకాలను స్ఫూర్తిగా తీసుకుని నేడు ముఖ్యమంత్రి సుపరిపాలనను అందిస్తున్నారన్నారు. ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ప్రజా సంక్షేమమే లక్ష్యంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి గడప వద్దకే సంక్షేమ పథకాలను అందిస్తూ ప్రజా మన్ననలు చూరగొంటున్నారన్నారు.



# తిరుమలలో అధికార వికేంద్రీకరణ జరగాలి

- జెఇఒ అధికారి ఉండాలి! - విశ్రాంత న్యాయమూర్తిగా కనీస గౌరవం లేదు - జస్టిస్ ఈశ్వరయ్య సంచలన వ్యాఖ్యలు

**తిరుమల,మార్చి 12ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో భక్తులను దేవుడిని చూడకముందే నెట్టివేస్తున్నారని, విఐపి బ్రేక్లోనూ భక్తులను ఆలయంలోపల సిబ్బంది దేవుడ్ని చూడండి అంటూ నెట్టివేస్తున్నారని విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ ఈశ్వరయ్య సంచలన వ్యాఖ్యలు చేశారు. విశ్రాంత న్యాయమూర్తి అని కూడా చూడకుండా ఆలయంలో నెట్టివేయడం సమంజసం కాదని, తనపట్ల ఆలయ సిబ్బంది దురుసుగాప్రవర్తించారని అసంతృప్తి వ్యక్తం చేశారు. కనీసం విశ్రాంత న్యాయమూర్తిగా తనకు తగిన గౌరవం ఇవ్వలేదని అసహనం చెందారు. గతంలో ఉమ్మడి చిత్తూరుజిల్లా పోర్టుపోలియో న్యాయమూర్తిగా పనిచేశానని, తెలుగురాష్ట్రాల హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా పనిచేశాననిఅన్నారు. తిరుమలలో సామాన్యభక్తులకు మెరుగైన సేవలందాలంటే అధికార వికేంద్రీకరణ జరగాలని అభిప్రాయపడ్డారు. ఇఒ అధికారే అన్ని పనులు చేయలేడని, తిరుమలకు జెఇఒఅధికారిని కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు. అన్ని వర్గాలకు చెందిన హిందువులను పాలకమండలిలో సభ్యులుగా నియమించాలన్నారు. ఎన్నో వ్యయప్రయాసలకోర్చి తిరుమలకు వచ్చే భక్తులకు కనీసం దేవుడ్ని చూడకుండా నెట్టివేస్తుండటం మంచిదికాదన్నారు. ఆదివారం ఉదయం విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ ఈశ్వరయ్య తన అనుచరులతో కలిసి తిరుమలకు వచ్చారు. ఉదయం విఐపి బ్రేక్ దర్శన సమయంలో ఆలయంలోనికి చేరుకుని వెంకన్నను దర్శించుకున్నారు.



# మానవహక్కులకు భంగం కలుగకూడదు

## గవర్నర్ అబ్దుల్ నజీర్

**విజయవాడ, మార్చి12,ప్రభాత వార్తప్రతినిధి:** రాజ్యాంగం ,ప్రజాస్వామ్యం కల్పించిన హక్కులన్నింటిని కాపాడుకోవాల్సిన బాధ్యత పౌరులందరిపై ఉందని రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నశీర్ వ్యాఖ్యానించారు.మానవ హక్కుల వినియోగానికి అత్యంత ప్రాధాన్యతను ఇవ్వాలన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నశీర్ను మానవ హక్కులు కమిషన్ చైర్పర్సన్ జస్టిస్ మంధాత సీతారామమూర్తి మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు.ఆయనతో పాటు సభ్యుడు(జుడిషియల్) దండే సుబ్రహ్మణ్యం, నాన్జ్యుడిషియల్ సభ్యుడు డాక్టర జి.శ్రీనివాసరావులు రాజ్భవన్లో రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నశీర్ను కలుసుకున్నారు. కొద్ది సేపు బేటీ అనంతరం రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నశీర్ను డాక్టర్ శ్రీనివాసరావు రచించిన ఎం భారత్లో అవినీతిని ఎదుర్కోవడంలో- అవినీతి నిరోధక సంస్థల పాత్ర” అనే ప్రతిని రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నశీర్కు అందించారు.ఈ పుస్తకాన్ని పరిశీలించిన రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నశీర్ రచయితను అభినందించారు. ఇటువంటి పుస్తకాలు సామాజిక జాగృతిని కలిగిస్తాయన్నారు. అవినీతిని అందరు ప్రతిఘటించాలన్నారు. మానవహక్కుల కమిషన్ ప్రజల హక్కులకు భంగం కలిగినప్పుడు గురుతర బాధ్యతను పోషిస్తుందన్నారు. మానవ హక్కులకు భద్రతను కల్పించే దిశలో ప్రతి ఒక్క వ్యవస్థ వ్యవహరించాలన్నారు. రాజ్యాంగం, ప్రజాస్వామ్యం కలిగించిన మానవ ప్రాథమిక హక్కుల పరిరక్షణ విషయంలో అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు.



గవర్నర్ అబ్దుల్ నశీర్తో మానవ హక్కుల కమీషన్ చైర్పర్సన్ మంధాత

# పోడు సాగు భూముల నుండి గిరిజనులను వెళ్ళగొట్టేందుకు కేంద్రం ఆదేశాలు

### మాజీ యంపి, ఆదివాసీ రాష్ట్రీయ మంచ్ జాతీయ చైర్మన్ డా.మిడియం బాబూరావు

**రాజవొమ్మంగి, మార్చి 12, ప్రభాతవార్త** కేంద్రప్రభుత్వం 20 రాష్ట్రాల్లో కొండపోడు సాగు చేసుకుంటూ అర్జీ చేసుకున్న 42 లక్షల మందిని పోడు భూముల నుండి ఈఏడాది జూన్ 12 తేదీ లోపు ఖాళీ చేయించాలని అన్ని రాష్ట్రాల చీఫ్ సెక్రటరీలకు కేంద్రం ఆదేశాలను జారీ చేసినట్లు భద్రాచల పార్లమెంట్ మాజీ యంపి, ఆదివాసీ అధికార్ రాష్ట్రీయ మంచ్ జాతీయ చైర్మన్ డా.మిడియం బాబూరావు ఆరోపించారు. ఆదివారం అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం తంటికొండ గ్రామంలో ఒకార్యక్రమానికి వచ్చారు. ఈసందర్భంగా పాత్రికేయులుతో డా.బాబూరావు మాట్లాడుతూట్రైబుల్ ఎడ్వయిజరీ కమిటీ పేరుకే ఉందని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 450 గ్రామాలు షెడ్యూల్ ఏరియా బయట ఉన్నాయన్నారు. వాటిని షెడ్యూల్ ఏరియా కలిపడానికి టిఏసి కృషి చేయవచ్చునని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఒక లక్ష ఎకరాల పోడు భూములకు మాత్రమే హక్కు కల్పించి మిగతా 5లక్షల ఎకరాల పోడు భూములకు హక్కు కల్పించడానికి అనేక షరతులు విదించడం ఎంతవరకూ న్యాయమని అన్నారు. పోడు హక్కుకు గ్రామసభల తీర్మానం ప్రామాణికం కాగా, జిల్లాకమిటీ నిర్ణయాన్ని పరిగణిలోకి తీసుకుంటున్నారన్నారు. ఐటిడిఏలు నిర్వీయమవుతున్నాయని, కనీసం పాలకవర్గ సమావేశాలను నిబందనల ప్రకారం జరుపటం లేదన్నారు.న జిఒ నెంబరు.3 లో గిరిజనులకు పూర్తి అన్యాయం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో సిఐటియు నాయకులు పుట్టా రామరాజు ఆయన వెంట ఉన్నారు.

# శ్రీశైలంలో మాస్టర్ప్లాన్కు సన్నాహాలు

## ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ



**శ్రీశైలం ప్రాజెక్టు,మార్చి12,ప్రభాతవార్త** శ్రీశైలక్షేత్రంలో మాస్టర్ప్లాన్కు రంగం సిద్ధం చేస్తునట్లు ఏపి ఉపముఖ్యమంత్రి,దేవదాయశాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ పునరుద్ఘాటించారు.ఆదివారంనాడు శ్రీశైలం చేరుకున్న ఆయన భ్రమరాంబ అతిది గృహంలో విలేఖర్ల సమావేశంలో మాట్లాడారు.ఈ సమావేశంలో శ్రీశైలందేవస్థానం ఈఓ ఎస్.లవన్న పాల్గొన్నారు.కాగా క్షేత్రబివృద్ధి అనేది రాబోవు 30,40 సంవత్సరాల పరిస్థితిని అంచనవేస్తు అబివృద్ధి పనులకు శ్రీకారం చుట్టడం జరుగుతుందని అన్నారు.ఇప్పటికే మాస్టర్ప్లాన్ అమలుకు ముఖ్యమంత్రి జగన్మొహన్రెడ్డి సమ్మతం తెలపడం జరిగిందని వివరించారు.క్షేత్రవైభం నలుదిశాల వ్యాపించే విధంగా భక్తుల అవసరాలను దృష్టిలో ఉంచుకోని ప్రణాళికలను రూపోందించడం జరుగుతుందని చెప్పారు.అదే విధంగా ఆలయంను పెద్ద ఎత్తున అబివృద్ధి చేయాలని ఇటివల సంభాషనలో ముఖ్యమ ంత్రి ఆదేశించడం జరిగిందని తెలపారు.శ్రీశైలంలో ప్రధానమైన సమస్య అటవిశాఖ,ఆలయంకు సంబందించిన భూముల విషయంలో డిమార్కేషన్ లెకపోవడం వలన మన ఆలయం భూములు పరిది ఎంత వరకు ఉన్నదాంట్లో అటవిశాఖ నుండి అనేక ఇబ్బందులను ఎదుర్కోవడం జరిగిందని చెప్పారు.దినిని దృష్టిలో ఉంచుకోని రెవిన్యూశాఖ మంత్రిని,అటవిశాఖ మంత్రిని,ఉన్నాతాదికారులను విజయవాడలోని సెక్రటేట్లో సమావేశ పరచి వారందరి సమక్షంలో ఒక అంగికారంకు వచ్చి సర్వే చేసేందుకు ఆదేశాలను ఇప్పించడం జరిగిందని అన్నారు.త్వరలోనే భూముల అప్పగింతకు వారంరోజులలోపే ఒప్పందం కుదుర్చుకునేందుకు సన్నద్ధం చేయడం జరుగుతుందని పేర్కన్నారు.అదే విధంగా ఆలయంకు సంబందించి భక్తుల సంఖ్యా రోజురోజుకు పెరుగుతున్న నేపధ్యాంలో వసతి సముదాయంను పెంచే యేచన చేయడం జరుగుతుందని అన్నారు.ఇప్పటికే నిర్మించిన గణేష్ వసతి సముదాయంను ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంబించేందుకు ఏరా ్పట్లు చేయడం జరుగుతుందని చెప్పారు.దేవస్థానంకు సంబందించి ఆలయప్రాంగణలోని అసు ్తలను ట్రాన్స్ఫ్రెంటుగా ఉన్నాయని తెలిపారు.రాష్టంలో ఉన్నా అన్ని ఆలయాలకు సంబందించిన వివారాలను అన్లైన్ వ్యవస్థను తీసుకురావడం జరుగుతుందని అన్నారు.కే ంద్రప్రభుత్వం ఇప్పటికే ప్రసాదం స్కిం ద్వారా అబివృద్ధి పనుకు నిధులను కేటాయించడం జరిగిందని చెప్పారు.ఇంకా ప్రసాదం స్కిం ద్వారా నిధులను కేటాయించేందుకు అవకాశం కల్పించమని అడగడం జరుగుతుందని వ్యాక్యనించారు.శ్రీశైలక్షేత్రం అబివృద్ధిలో బాగంగా పర్యావరణ పరిస్థితిని కూడా దృష్టిలో ఉంచుకోని ముందుకుపోవడం జరుగుతుందని అన్నారు.ఉగాది పర్వదినం సందర్బంగా అన్ని ఏర్పాట్లును చేసేందుకు అదికారులు సన్నదం అవుతుడడం జరుగుతుందని చెప్పారు.భక్తులకు మంచి సౌకర్యాలను ఏర్పాటు చేసి ఎటువంటి లోటుపాట్లు లేకుండా చేయడం జరుగుతుందని తెలిపారు.

## ఘంటా ఇందిర స్మారక మల్లెతీగ జాతీయ స్థాయి కార్టూన్ల విజేత బొమ్మన్

**విజయవాడ,మార్చి12,ప్రభాతవార్తప్రతినిధి:** ఘంటా ఇందిర స్మారక మల్లెతీగ జాతీయ స్థాయి కార్టూనుల పోటీ విజేతగా బొమ్మన్ నిలిచారు.ఆయనకు రూ.10వేల నగదు బహుమతి, విలువైన జ్ఞాపిక అందజేస్తారు.గత నాలుగేళ్ళుగా వరుసగా ఆరోగ్య,వైద్య,సామాజిక సేవకురాలు,రచయిత్రి ఘంటా ఇందిర స్మారకార్థం మల్లెతీగ సాంస్కృతిక సాహిత్యసేవ సంస్థ కార్టూనుల పోటీని నిర్వహిస్తుంది.ఈ ఏడాది నిర్వహించిన కార్టూనుల పోటీకి సుమారు 400 కార్టూనులు జాతీయ స్థాయిలో అందాయి.ఈ పోటీ ఫలితాలను ఆదివారం కృష్ణాతీరంలో విడుదల చేసారు.వీటిలో ద్వితీయ బహుమతి హైదారాబాద్కు చెందిన మాదవ్ గెలుచుకున్నారు,ఆయనకు రూ.5000ల నగదు,విలువైన జ్ఞాపిక లభిస్తుంది. ప్రత్యేక బహుమతులను వల్లూరి కృష్ణ(హైదారాబాద్), పి.చిదంబరం(విజయవాడ), జెన్నా(విశాఖపట్టణం),ప్రసిద్ద(హైదారాబాద్), భూపతి (కరీంనగర్), గోపాలకృష్ణ(పెనుగొండ),డి.శంకర్(కోరుట్ల), ఆది నారాయణ(విజయవాడ), నాగిశెట్టి(విజయవాడ), ఎన్,శేషయ్య (తిరుపతి), పైడి శ్రీనివాస్(వరంగల్), వినోద్(సఃనిటిపల్లి), అరుణ్(హైదారాబాద్), మురళీధర్(విజయవాడ) లభించారు. వీరికి ఒక్కొక్కరికి రూ.500నగదు, విలువైన జ్ఞాపిక అందజేస్తారు.విజేతలకు బహుమతులను ఏప్రిల్ మాసాంతంలో అందజేస్తారు.ఈ ఫలితాల ప్రకటన సందర్బంగా జరిగిన కారక్రమంలో మల్లెతీగ వ్యవస్థాపక అధ్యక్షులు,సీనియర్ కార్టూనిస్టు కలిమిశ్రీ, వైజెటీవీఎండీ గంగాధర్, మల్లెతీగ బాధ్యులు కె.సంపత్,చొప్పా రాఘువేంద్రశేఖర్, కుర్రా సురేష్బాబు, ఎజీ ప్రసన్నకుమార్లు పాల్గొన్నారు.



# భోళాశంకరుని దర్శనానికి కదలి వచ్చిన భక్త జనం

## శివనామస్మరణతో మార్మోగిన ఆలయం

**శ్రీకాళహస్తి,మార్చి 12 ప్రభాతవార్త** దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి చెందిన శ్రీకాళహస్తీశ్వరాలయం ఆదివారం శివభక్తులతో కిట కిట లాడింది. ఆలయ పరిసరాలు పుణ్యక్షేత్రం హరనామస్మరణతో మార్మోగింది. ఇక ఇక్కడకు వచ్చిన భక్తుల తిప్పలు తిప్పలే. సరైనా సమాచారం లేదు. దళారులు సుదర్శనం, సత్వర దర్శనం అంటూ మభ్యపెట్టి తమ వ్యాపారాలనుసజావుగా సాగాయి. శ్రీకాళహస్తీశ్వరాలయానికి తెలుగురాష్ట్రాల నుంచే కాకుండా పొరుగున ఉన్న తమిళనాడు, కర్నాటకల నుంచి విశేష సంఖ్యలో భక్తులు కదలివస్తున్నారు.దాంతో ఆలయంతో పాటు పట్టణం కిట కిట లాడుతుంది. ఇక్కడి ఆలయంలో నిర్వహిస్తున్న రాహుకేతుదోష నివారణ పూజలు మహిమాన్వితమైనవికావటంతో భక్తులు కదలి తరంగాల్లా కదలి వస్తున్నారు. స్వామి అమ్మవార్లను దర్శించుకుంటున్నారు. వారంలో ఒక్క బుధ,గురువారం తప్ప మిగిలిన రోజుల్లో కనీసం 30వేల మంది దర్శించుకుంటున్నారు. వారికి సమాచారం అందించటంలో దేవస్థానం అధికారులు విఫలమౌతున్నారు. పాలకులు శివరాత్రి సందర్భంగా చూపుతున్న శ్రద్ధ తరువాత చూపటం లేదు. దాంతో పలు అభివృద్ధి కార్యక్రమాలు నత్తనడకనుమరిపిస్తున్నాయి. ఇక ఆలయంలో దళారుల వ్యవస్థ రాజ్యమేలుతుంది. ఇక్కడ భక్తులకు సదుపాయాలు దైవాదీనం అన్నట్లు మారింది.

**తరచూ బదిలీలతో గందరగోళం:**

శ్రీకాళహస్తీశ్వరాలయంలో చేపట్టాల్సిన సంస్కరణలను గాలికి వదలిపెట్టి అవసరం లేని నిర్ణయాలను తీసుకుంటున్నారు. వారానికి 15రోజులకొక మారు బదిలీలతో పరిపాలన కుంటుపడే ప్రమాదం చోటు చేసుకుంటుంది. అయితే క్రమశిక్షణే లక్ష్యం అయినపుడు బదిలీలతోనే సరిపోతుందా? అని చర్చించుకుంటున్నారు.ఇక ఆలయంలోని బదిలీలకు సంబంధించి రెగ్యూలర్ ఉద్యోగులను ప్రాధాన్యత లేని సీట్లు కేటాయిస్తూ కైలాసగిరుల్లో నియమించిన ఉద్యోగులను ప్రాధాన్యత సీట్లు కేటాయించటం పట్ల ఉద్యోగుల్లో అసంతృప్తిచోటు చేసుకుంది.ఇక ఆలయ పాలనలో సమన్వయ లోపం అస్తవ్యస్తంగా మారింది.

**మాస్టర్ ప్లాన్తోనే సమస్యలు పరిష్కారం:**

శ్రీకాళహస్తీశ్వరాలయానికి సంబంధించిన దళారుల వ్యవస్త రూపుమాపాలంటే మాస్టర్ప్లాన్ అమలు జరగాలి. కొత్తక్యూలైన్లు వస్తే ఒక సారి భక్తులు క్యూలైన్లలోకి ప్రవేశిస్తే ఇక దర్శనం తరువాతనే బయటకు వచ్చే అవకాశం.కానీ మాస్టర్ ప్లాన్ అమలు ప్రశ్నార్థకంగా మారింది. భక్తులు సమర్పించిన కానుకలు సుమారు వంద కోట్లు వెచ్చించారు కానీ అతీగతి లేదు. ఇది అమలు జరిగితే కొంత వరకు భక్తులకు దళారుల బాధ తప్పుతుంది.

ప్రతీకార చర్యలతో ప్రజ్వరిల్లే వారి గాయాలు ఎప్పుడూ మండుతూనే ఉంటాయి. జాన్ రస్కిన్

-ఫ్రాన్సిస్ బేకన్

# శాశ్వత అధ్యక్షపీఠంవైపు జిన్‌పింగ్ !


నిత్యం ప్రపంచదేశాల నోట నలిగే మాట చైనా లేదా ఆ దేశం అధ్యక్షుడు జిన్‌పింగ్. తనదైన శైలిలో పాలన వ్యవహారాలు, సంస్కరణల పేరుతో ముందుకుపోవడం, ఇతరదేశాల సరిహద్దుల్లో మాటువేసి చొరబాట్లకు ఉపక్రమించడం వంటివాటిలో ఆరితేరిన వ్యూహాలు అమలు చేసే జిన్‌పింగ్ చైనాకు ఇపుడు వరుసగా మూడోసారి అధ్యక్షుడుగా ఎన్నికయ్యారు. వాస్తవానికి ఆయన మదిలో చైనాకు శాశ్వత అధ్యక్షుడుగా కొనసాగాలనే ఉంది. అయితే అందుకు పరిస్థితులు సానుకూలంగా లేకపోవడంతో ఆయన చైనా కమ్యూనిస్టు పార్టీ మహాసభల్లోనే తనను అధ్యక్షుడుగా ప్రకటించేందుకు అనువైన పావులు కదిపారు. కమ్యూనిస్టు పార్టీ వ్యవస్థాపకుడు మావో జెడాంగ్ తర్వాత ఈ ఘనత సాధించిన తొలి నాయకుడు జిన్‌పింగ్ మాత్రమేనని చెప్పాలి. చైనా కమ్యూనిస్టుపార్టీ నిర్ణయాలకు ఆమోదం వేయడంవల్ల చైనా పార్లమెంటు ఇకపై జిన్‌పింగ్ రబ్బర్ స్టాంప్‌గా వినియోగించుకోవచ్చన్న భావన కూడా ఉంది. వాస్తవానికి 2012లో చైనా అధ్యక్షుడుగా జిన్‌పింగ్ తొలిసారి బాధ్యతలు చేపట్టారు.ఆ సమయంలో ఆయన్ను చైనాలో ఉదారవాద కమ్యూనిస్టు నాయకుడని కొందరు అంచనావేసారు. కుటుంబ నేపథ్యం, ఆయన వ్యక్తిగత శైలి వంటివి పరిగణనలోనికి తీసుకుని వేసిన అంచనాలు ఈ పదేళ్లలో తప్పయ్యాయి. మావోజెడాంగ్ తర్వాత అత్యంతశక్తివంతమైన పాలకుడిగా ఎదిగారు. తనకు వ్యతిరేక కూటమి కట్టినవారిని జైళ్లకు పంపించారు. అసమ్మతిని పైకి ఎక్కడా కనిపించనీయకుండా తనదైన నిరంకుశ వాదాన్ని అమలుచేసారు. ఆధునిక చైనా ఆశయం కోసం అన్నివనరులను ఉపయోగించి నిర్దాక్షిణ్యంగా వ్యవహరించారు. చైనీయుల జీవనశైలిలోని ప్రతి అంశంలోకి జిన్‌పింగ్ చొరబడ్డారనే చెప్పాలి. 1974లో పార్టీ అధ్యక్షుడుగా మొదలైన జిన్‌పింగ్ ప్రస్థానం 1999లో ఫుజియా ప్రావిన్స్ గవర్నర్ ఆ తర్వాత జింగ్జియాంగ్ ప్రావిన్స్ పార్టీ చీఫ్‌గాను అనంతరం అత్యంత రద్దీనగరం షాంఘై పార్టీ చీఫ్‌గా కూడా వ్యవహరించి పార్టీలోని అన్ని వ్యవస్థలను పూర్తిగా ఆకళింపు చేసున్నారు. పార్టీపై పూర్తిస్థాయి పట్టును సాధించేందుకు అహరహం శ్రమించారు. ఇపుడు మూడోసారి అధ్యక్షుడుగా ఎన్నికకావడంతోపాటు సెంట్రల్ మిలిటరీ కమిషన్ ఛైర్మన్‌గా కూడా ఎన్నిక కావడంతో అటు సాయుధ దళాలు, ఇటు పాలన యంత్రాంగం పూర్తిగా జిన్‌పింగ్ తనచేతుల్లోకి తీసుకోగలిగారని స్పష్టం అవుతోంది. చైనాలో ప్రస్తుతం కొనసాగుతున్న 14వ నేషనల్ పీపుల్స్ కాంగ్రెస్ స్థాయీ సంఘం జాతీయ మహాసభల్లోనే ఈ నిర్ణయం ప్రకటించడంలో జిన్‌పింగ్ వ్యూహాత్మకంగా వ్యవహరించారు. ఐదురోజులుగా బీజింగ్‌లోని గ్రేట్ హాల్‌ఆఫ్ పీపుల్స్ వేదికగా జరుగుతున్న ఈసమావేశాలే ఇపుడు జిన్‌పింగ్‌ను ముచ్చటగా మూడోసారి అధ్యక్షుడుగా కొనసాగేందుకు కీలకం అయ్యాయి. సుమారు 2952 మంది సభ్యులు హాజరయిన ఈ సమావేశాల్లోనే జిన్‌పింగ్‌ను చైనా అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ప్రకటించారు. జిన్‌పింగ్ తనకు అనుయాయులైన వారినే ఉపాధ్యక్షుడు, స్టాండింగ్ కమిటీ ఛైర్మన్లుగా నియమించుకున్నారు. ఉపాధ్యక్షుడుగా హ్యాన్‌ఝంగ్, స్టాండింగ్ కమిటీ ఛైర్మన్‌గా గ్జావో లెఝీలను నియమించుకోవడం ద్వారా అటు ఎన్పీసీలో కూడా ఆయన పట్టు సడలిపోకుండా జాగ్రత్తలు తీసుకోగలిగారు. వాస్తవానికి జీరో కొవిడ్ పాలసీతో జిన్‌పింగ్‌కు వ్యతిరేకంగా లక్షలాదిమంది చైనాలో రోడ్లమీదకు వచ్చారు. ఆయన దిగిపోవాలని నిరసనలతోపాటు పలుచోట్ల అల్లర్లకు సైతం దిగారు. తదనంతరం జిన్‌పింగ్ నాయకత్వంపై చైనాలో వ్యతిరేకత పెరుగుతుందని అందరూ భావించారు. అయితే అంచనాలను తల్లకిందులు చేస్తూ మూడోసారి అధ్యక్ష పీఠంపైకి వచ్చారు. అసలు పోటీ అనేదే లేకుండా అధినేతగా ఎన్నికయ్యారు. దీనికితోడు సెంట్రల్ మిలిటరీ కమిషన్ బాధ్యతలు కూడా జిన్‌పింగ్‌కే రావడంతో ఇక చైనా అధినేతకు తిరుగులేకుండాపోయింది. దీనికితోడు చైనా రక్షణరంగానికి భారీగా కేటాయింపులు పెంచారు. బడ్జెట్‌లో యుద్ధానికి సన్నద్ధం అవుతున్నారా అనేంతగా నిధులు కేటాయింపులు పెరిగాయి. అలాగే ఆర్మీ బలగాలకు సైతం ఎక్కువప్రాధాన్యతనిచ్చారు. తనసైనిక బలగాలను ఎప్పటికప్పుడు విస్తరిస్తూ వచ్చిన జిన్‌పింగ్ తనకు సరిహద్దుగా ఉన్న దేశాలపట్ల కూడా అత్యంత అప్రమత్తంగా వ్యవహరిస్తూ అవసరమైతే సైనిక చర్యకు సైతం దిగుతామన్న హెచ్చరికలతో తన పాలనతీరును బయటపెట్టుకున్నారు. అగ్రరాజ్యం అమెరికాతో బెడిసిన సంబంధాలు, ఉప్పునిప్పుగా కొనసాగుతున్న వైనం తెలిసిందే. వీటికితోడు ఉక్రెయిన్‌పై దండయాత్రలో రష్యాకు మద్దతుగా నిలవడంతోపాటు పాకిస్థాన్‌కుసైతం అండదండలివ్వడం వంటివి ప్రపంచంలోని కొన్ని దేశాలకు సుతరాము నచ్చడంలేదు. అయినా కూడా జిన్‌పింగ్ తన స్థాయిలో తాను ముందుకు దూసుకుపోతూనే ఉన్నారు. మూడుపర్యాయాల పాలన కాలంలో అసమ్మతి వాదులందరినీ జైళ్లకు పంపించారు. ఉయ్‌ఘర్ ముస్లింను మరో మాటే లేకుండా అణిచివేత కార్యాచరణను అవలంభించారు. డిటెన్షన్ సెంటర్లలో వారిని చిత్రహింసల పాలు చేసినట్లు చైనాపై ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల కమిటీ కూడా విమర్శలుచేసింది. తైవాన్‌పై సైనిక చర్యకు ఉపక్రమించడం, భారత్‌తోను కవ్వింపు చర్యలకు పాల్పడుతున్న చైనా ఇతర దేశాలు అంతుబట్టని విదేశాంగ విధానం అమలుచేస్తున్నదని నిష్కర్షగా చెప్పవచ్చు. ఈనేపథ్యంలో మూడోసారి అధ్యక్షుడిగా ఎన్నికైన జిన్‌పింగ్ ఇక పాలనతీరు ఏక్రమంలోకి మారుతుందోనని ప్రపంచ దేశాలు ఆసక్తిగా గమనిస్తున్నాయి.

చట్టాలు లేకుండా ప్రభుత్వాలు ఉండగలవుకాని, ప్రభుత్వాలు లేకుండా చట్టాలు ఉండవు.



రస్సెల్

బలహీనమైన, వివేకరహితమైన ప్రభుత్వానికి పరిపాలించే హక్కు ఉండదు. అట్టి ప్రభుత్వం వెంటనే ఆ స్థానాన్ని ఇతరులకు వదిలేయాలి.



మహాత్మాగాంధీ

## ప్రజావాక్కు



### ప్రజారోగ్యానికి పెనుసవాల్

ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాలలో పెరుగుతున్నయాంటీ మైక్రోబియల్ రెసిస్టెన్స్ ప్రజారోగ్యానికి పెనుసవాలు విసురుతోంది అన్న ప్రపంచ ఆరోగ్య సంస్థ హెచ్చరికల పట్ల మన ప్రభుత్వం అప్రమత్తం కావాలి. ఇష్టారాజ్యంగా యాంటీ బయాటిక్స్ వాడకంతో శరీరంలో రోగనిరోధక శక్తి గణనీయంగా తగ్గి అంటు వ్యాధులనిర్వహణలో అనేక సమస్యలకు దారితీసి, పేషెంట్లను తీవ్రఅనారోగ్యం పాలుచేస్తుంది.యాంటీ బయోటిక్స్ అధికంగా వాడితే అది మరణానికి కూడా దారి తీయవచ్చునని సదరు నివేదిక హెచ్చరించింది. దీంతోపాటు రోగుల వైద్య వ్యయాన్ని జీవిత కాలాన్ని కూడా ప్రభావితం చేస్తోంది. ఎఎంఆర్ కారణంగా ప్రపంచవ్యాప్తంగా యేటా మృత్యువాతపడుతున్న వారి సంఖ్య ఏడు లక్షలకుపైగా ఉంటుందని అంచనాలు వెలువడుతున్నాయి. ఈ సమస్యను ఎదుర్కొనేందుకు ప్రభుత్వాలు పటిష్టమైన చర్యల్ని తీసుకోవాల్సిన అవసరం ఉంది.

-సి.హెచ్.సాయిరుత్విక్, నల్గొండ

### వాయిదా పాలన!

రాష్ట్రపాలనలో ప్రతిఅంశం వాయిదాలతో కొనసాగడం ఆశ్చర్యంగా ఉంది. ఉద్యోగుల వేతనాల చెల్లింపుల నుంచి పాఠశాల విద్యార్థులకు ఉద్దేశించిన రాగి జావ పథకం వరకు వాయిదాలే. ఫ్యామిటీ ఫిజీషియన్ అంటూ మూడు సంవత్సరాల ఉంచి ఊదరగొడుతున్నారు. ఈ ఆర్భాటపు ప్రకటనలు పతాక శీర్షికల్లో వచ్చేలా మీడియాను మేనేజ్ చేస్తారు. వాయిదా ప్రకటనలు అందుకు పూర్తిగా భిన్నంగా ఉంటాయి. ఇలా వాయిదా వేయడంలో కోర్టులను మరిపిస్తున్నారు. సలహాదారులు ఎక్కువైన కొద్దీ సమస్యలు కూడా పెరుగుతున్నాయి అనుకోవాలి. ఇంతకన్నా సిగ్గుచేటు ఏముంది.

-జి.భారతి, ఏలూరు, ఏలూరుజిల్లా

### ఎవరిని నమ్మాలి?

ముఖ్యమంత్రి గారు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బ్రహ్మాండంగా ఉంది. వృద్ధి రేటు అత్యధికం అంటూ నిత్యం పత్రికల్లో పతాక శీర్షికల్లో వచ్చేప్రకటనలు చేస్తున్నారు.మరోవైపు సకల సలహాదారు సజ్జలగారు కొవిడ్ వలనే ఆర్థిక ఇబ్బందులు వచ్చాయి. అందువలనే ఉద్యోగుల బకాయిలు చెల్లించలేకపోతున్నామని చెబుతున్నారు. మరోవైపు ఆర్థిక మంత్రి ఎక్కువ కాలం అప్పుల కోసం ఢిల్లీలోఉంటున్నారు.అడిగిన సమాచారంఇవ్వడం లేదని కేంద్ర గణాంక తనిఖీసంస్థ కాగ్‌గగ్గోలు. ఈ విషయాలు పత్రికలవారు రాస్తే దుష్ప్రచారం అని మూకుమ్మడి ఎదురుదాడికి దిగుతారు. ఇక ఏది నమ్మాలి? ఎవరిని నమ్మాలి?

-జి.ఆర్.కృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### దర్యాప్తు మరింత లోతుగా జరగాలి?

వివేకానంద రెడ్డి హత్యపై పరస్పరవిరుద్ధ ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో సిబిఐ విచారణ మరింత లోతుగా జరగాలి. హత్య జరిగిన రోజు అక్కడ ఉన్నవారందరినీ విచారించాలి. అలాగే కాల్ డేటా కూడా ఒకవైపు నుంచి కాకుండా ఆ కాల్స్ ఎవరికి వెళ్లాయో వారికాల్‌డేటా, వాఙ్మూలంకూడా తీసుకోవాలి. అలాగే రాష్ట్ర పోలీసుల వైఫల్యం కూడా పరిగణనలోకి తీసుకొని వారి పాత్రపైన కూడా విచారణజరగాలి.హత్యను కప్పిపుచ్చుకోవడానికి, సాక్ష్యాలు లేకుండా చేయడానికి ప్రణాళికబద్ధంగా కుట్ర జరిగింది. అది కూడా నేరమే కదా? నేరాన్ని రాజకీయ ప్రత్యర్థులపై నెట్టడంకూడా కుట్రలోభాగమే. ఎన్నికల్లో లబ్ధి పొందడానికివివేకానందరెడ్డి హత్యచేశారాఅనేకోణంలో విచారణ జరగాలి.న్యాయస్థానం ఈ మేరకు సుమోటోగా ఆదేశాలు ఇవ్వాలి.

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### అవినీతిని అరికట్టాలి

అవినీతి లేని సమాజం కోసం అధికారులు, ప్రజాప్రతినిధులు పారదర్శకతను పాటించి అవినీతికి ఎక్కడ చోటు లేకుండా సమూలంగా అరికట్టాలి. ప్రతి గ్రామంలో, మండల కేంద్రాల్లో ప్రజలకు విజిలెన్స్ అవేర్నెస్ కార్యక్రమాలు నిర్వహించాలి. యాంటీ కరెప్షన్ సంస్థలను ఏర్పాటు చేసి అవినీతికి పాల్పడాలంటేనే అధికారులు, నాయకులు భయపడేలా ప్రత్యేక చట్టాలు తీసుకురావాలి. కేవలం చట్టాలు చేసి చేతులు దులుపుకోవడమే కాదు వాటిని సక్రమంగా అమలు చేసే యంత్రాంగాన్ని కూడా ఏర్పాటు చేసే బాధ్యత ప్రభుత్వంపై ఉంది.

-ఎం.ప్రభాకర్, తాడిచర్ల, భూపాలపల్లిజిల్లా

### న్యాయవ్యవస్థ బలోపేతం కావాలి

ఎట్టకేలకు సుప్రీంకోర్టు న్యాయమూర్తుల ఖాళీలు పూర్తిగా భర్తీ కావడం సంతోషదాయకం.ఇందుకు గతకొంత కాలంగా సుప్రీంకోర్టు కొలీజియం చూపిస్తున్న చొరవ ఫలితమేనని నిస్సందేహంగా చెప్పవచ్చు. అలాగే కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఆయా రాష్ట్రాల హైకోర్టులు, ఆ కింది కోర్టులలో న్యాయమూర్తులు, ఇతర సిబ్బంది ఖాళీలను యుద్ధ ప్రాతిపదికన భర్తీ చేయాలి. కేంద్రంలోని వివిధ ట్రిబ్యునళ్లు, నేరపరిశోధన విభాగాల్లోని ఖాళీలనుకూడా భర్తీచేసి బాధితులకు సత్వర న్యాయం అందేలా గట్టి కృషి జరగాలి. దశాబ్దాల తరబడి లక్షల సంఖ్యలో కేసులు పరిష్కారం కావడం లేదు. నేరగాళ్లకు శిక్షపడటం లేదు. దీంతో ఘరానాపెద్దలు, మోసగాళ్లు మరింత రెచ్చిపోతున్నారు. న్యాయ వ్యవస్థకు సవాళ్లు విసురుతున్నారు. కేంద్రపాలకులు న్యాయవ్యవస్థ బలోపేతానికి చిత్తశుద్ధితో పనిచేయాలి.

-జి.అశోక్, కర్నూలు

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# సిపిఆర్‌పై అవగాహన పెంచాలి

*సిపిఆర్ ప్రక్రియ ద్వారా సత్ఫలితాలు పొందాలంటే అదిచేసే వ్యక్తికి మొదట దానిపై పూర్తి అవగాహన అవసరం. ప్రస్తుతం రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు దేశవ్యాప్తంగా గుండెపోటు ద్వారా సంభవిస్తున్న ఆకస్మిక మరణాలను దృష్టిలో ఉంచుకొని ఆరోగ్య కార్యకర్తలు, పోలీసు వారికే కాక అన్నివర్గాల ప్రజలకు సిపిఆర్ ప్రక్రియపై అవగాహన కల్పించడంతోపాటు అవసరమైన తర్ఫీదు కూడా ఇవ్వవలసిన బాధ్యత ప్రభుత్వాలపై అధికంగా ఉంది. అదేవిధంగా సాటి మానవుల ప్రాణాలు కాపాడడాన్ని సామాజిక బాధ్యతగా భావించి సిపిఆర్ ప్రక్రియ గురించి తెలుసుకుని దానిపై తగిన తర్ఫీదు పొందవలసిన బాధ్యత కూడా ప్రజలందరిపై ఉందనేది నిర్వివాదాంశం.*

**కైలసాని శివప్రసాద్**

ఇటీవల రెండు తెలుగు రాష్ట్రాలలో సంభవిస్తున్న గుండెపోటు మరణాలు ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. అకస్మాత్తుగా ఎందుకిలా గుండెపోటు వస్తుంది? సెకన్ల వ్యవధిలో ఎందుకిలా ప్రాణాలు పోతున్నాయి? ఇప్పుడీ ప్రశ్నలు అందరినీ ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. గుండెపోటు అనే పదం ఉభయ తెలుగు రాష్ట్రాలలో ప్రస్తుతం ప్రజలకు కంటిమీద కునుకు లేకుండా చేస్తుండడం గమనార్హం. చిన్న,పెద్ద, ఆరోగ్యవంతుడు, అనారోగ్యవంతుడు అనే భేదం లేకుండా అందరినీ హార్ట్ ఎటాక్ కాటేస్తుండడం చర్చనీయాంశం.కొద్దిరోజుల క్రితం సంపూర్ణ ఆరోగ్యవంతుడైన ఓ యువ పోలీస్ జిమ్ చేస్తూ గుండెపోటుతో కుప్పకూలి ప్రాణాలు వదిలారు. అదేవిధంగా తెలంగాణలోని నిర్మల్ జిల్లాలో బంధువుల ఇంట పెళ్లికివచ్చిన 19 ఏళ్ల యువకుడు పెళ్లిలో డ్యాన్స్ చేస్తూ కుప్పకూలిపోయాడు. సికింద్రాబాద్‌లో మరో 38ఏళ్ల వ్యక్తి బ్యాడ్మింటన్ ఆడుతూ గుండెపోటుకి గురయ్యాడు. మేడ్చెల్‌లోని ఓ ఇంజినీరింగ్ చదివే విద్యార్థి తన స్నేహితులతో మాట్లాడుతూ గుండెపోటుతో మృతిచెందాడు. పల్నాడు జిల్లాలో ఫిరోజ్‌ఖాన్ అనే 17 సంవత్సరాల బాలుడు నిద్రలోనే గుండెపోటుతో మృతిచెందగా, శ్రీ సత్యసాయి జిల్లాలో 19 సంవత్సరాల యువకుడు కబడ్డీ ఆడుతూ అకస్మాత్తుగా కుప్పకూలిపోయి ప్రాణాలు ఒదిలాడు. ఇలా వయసుతో సంబంధం లేకుండా ఇటీవలి కాలంలో చోటు చేసుకుంటున్న గుండెపోటు ఘటనలు, హఠాన్మరణాలు ప్రజల్లో తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయి. కన్నడ స్టార్ పునీత్‌రాజ్‌కుమార్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దివంగత మంత్రి మేకపాటి గౌతమ్ రెడ్డి, సినీనటులు నందమూరి తారకరత్న లాంటి సెలబ్రెటీలు యుక్తవయసులోనే గుండెపోటుతో మరణించడం కలకలం రేపుతోంది. ఏదో ఒక పనిచేస్తూ ఒక్కసారిగా కార్డియాక్ అరెస్ట్‌తో కుప్పకూలుతున్న ఘటనలు ఎక్కువ అవుతున్నాయి. వ్యాయామం చేస్తూ ఒకరు, డ్యాన్స్ చేస్తూ మరొకరు, లిఫ్ట్ కొరకు ఎదురుచూస్తూ ఒకరు, కూర్చున్నవారు కూర్చున్నట్లే క్షణాల్లో ప్రాణాలు కోల్పోతుండటం వైద్యులకు కూడా అంతుచిక్కని అంశంగా మారింది. కరోనా మహమ్మారి తర్వాత పక్షవాతం, గుండెపోటుతో మరణిస్తున్న వారి సంఖ్య పెరుగుతోందన్న అభిప్రాయాలు బలంగా వ్యక్తమవుతున్నాయి. అదే సమయంలో ఆ మరణాలకు కరోనాయే కారణం అని చెప్పే ఆధారాలేవీ లేవని సంబంధిత వైద్యనిపుణులు చెబుతున్నారు. కరోనా బారిన పడ్డ వారిలో కొద్దిమందిలో గుండె, మెదడులలో రక్తం గడ్డకట్టే అవకాశం ఉన్నా ఆస్పిరిన్, రక్తం గడ్డకట్టకుండా ఉండే మందులు వాడటంతో చాలావరకు అటువంటి ప్రమాదాలు నివారించవచ్చని



వైద్యులు సూచిస్తున్నారు.కరోనా వచ్చి తగ్గినతర్వాత ఆరు నుంచి 12 వారాల లోపల మాత్రమే దుష్ఫలితాలు కలిగే అవకాశం ఉంటుంది అని వైద్యులు బలంగా చెబుతున్నారు. అదేవిధంగా వాక్సిన్ ఆరు నెలలు మాత్రమే పనిచేయడం వల్ల ఆరు నెలలు దాటితే వాక్సిన్ వలన దుష్ప్రభావాలు చూపే అవకాశం లేదని వైద్యులు తెలుపుతుండడం గమనార్హం. గుండెపోటు రావడానికి కారణాలు ఏవైనా గుండెపోటుకు గురైన రోగుల ప్రాణాలను వారి పక్కన ఉన్న సాటి మానవులు కార్డియోపల్మనరీ రిససిటేషన్ (సిపిఆర్) ప్రక్రియ ద్వారా ప్రయత్నిస్తే చాలావరకు ప్రాణం కాపాడవచ్చు అని ఇటీవల అనేక పరిణామాలు రుజువు చేశాయి. సిపిఆర్‌ను హృదయ శ్వాసకోశ పునరుజ్జీవం అంటారు.గుండెపోటు వచ్చిన అందరికీ సి.పి.ఆర్ చేయకూడదు. ప్రధానంగా గుండెపోటు రెండురకాలుగా వస్తుంది. గుండెకు రక్తం సరఫరా చేసే రక్తనాళాల్లో రక్తం చిన్నచిన్న మోతాదులో గడ్డకట్టినప్పుడు వచ్చే గుండెపోటులలో రోగి గుండె పల్స్‌పనిచేస్తూ స్పృహలో ఉంటారు. ఇటువంటి వారికి సిపిఆర్ చేయకూడదు. ఇటువంటి వారిని యుద్ధ ప్రాతిపదికన హాస్పిటల్‌కు తరలించి వైద్యం అందించాలి. మరికొందరు అకస్మాత్తుగా గుండెపోటుతో కుప్పకూలిపోతుంటారు. దీనినే హార్ట్‌అరెస్ట్ అంటారు.హార్ట్‌అరెస్ట్ జరిగిన వ్యక్తి గుండె,పల్స్ ఆగిపోతాయి. ఇటువంటి వారికి సిపిఆర్ ప్రక్రియ ఆలస్యం చేయకుండా ప్రసరంభించాలి. సిపిఆర్ ప్రక్రియ క్రమ పద్ధతిలో చేయాలి. హార్ట్ అరెస్ట్ అయిన వ్యక్తిని మొదటచక్కగా పడుకోబెట్టి వాయు మార్గం తెరుచుకునే విధంగా తలవెనుకకు వంచి గడ్డంపైకి ఎత్తి పెట్టాలి. ఎడమ, కుడివేళ్ల సహాయంతో ఛాతీ మధ్యలో చేతులు,మోచేతులు నిటారుగా ఉంచి నిమిషానికి వంద నుంచి 120పర్యాయాలు అదమాలి. ఛాతీ నాలుగు సెంటీమీటర్ల లోపలికి వెళ్లేటట్లునొక్కాలి. ఈ విధంగా 20నిమిషాలుపైన చేయవచ్చు.ఛాతీని30పర్యాయాలుఅదిమిన తర్వాత మధ్యలో రెండుపర్యాయాలు నోటితో శ్వాసఅందించవచ్చు. ఈ విధంగా సిపిఆర్ ప్రక్రియ నిర్ణీత ప్రమాణాలతో చేస్తే హార్ట్‌అరెస్ట్ అయిన వ్యక్తిగుండె, పల్స్ కొట్టుకోవడం ప్రారంభమయి గుండెకు, మెదడుకు రక్తం, ఆక్సిజన్ ప్రసరణ పునరుద్ధరణ జరిగి రోగి బతికే అవకాశం ఎక్కువగా ఉంటుంది. సిపిఆర్ ప్రక్రియ ద్వారా సత్ఫలితాలు పొందాలంటే అదిచేసే వ్యక్తికి మొదట దానిపై పూర్తి అవగాహన అవసరం.ప్రస్తుతం రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు దేశవ్యాప్తంగా గుండెపోటు ద్వారా సంభవిస్తున్న ఆకస్మిక మరణాలను దృష్టిలో ఉంచుకొని ఆరోగ్య కార్యకర్తలు, పోలీసు వారికే కాక అన్నివర్గాల ప్రజలకు సిపిఆర్ ప్రక్రియపై అవగాహన కల్పించడంతోపాటు అవసరమైన తర్ఫీదు కూడా ఇవ్వవలసిన బాధ్యత ప్రభుత్వాలపై అధికంగాఉంది.అదేవిధంగా సాటి మానవుల ప్రాణాలుకాపాడడాన్ని సామాజిక బాధ్యతగా భావించిసిపిఆర్ ప్రక్రియ గురించి తెలుసుకుని దానిపై తగిన తర్ఫీదు పొందవలసిన బాధ్యత కూడా ప్రజలందరిపై ఉందనేది నిర్వివాదాంశం. ●

# రోడ్డు ప్రమాదాలను నియంత్రించలేమా?



**మునిగంటి శత్రుఘ్నచారి**

ప్రపంచవ్యాప్తంగా యేటా రోడ్డు ప్రమాదాలలో 13 లక్షలమంది ప్రాణాలు కోల్పోతున్నారట. ఐదు కోట్లమంది క్షతగాత్రులవుతున్నారు. ఈ ప్రమాదాల గురించి ఇటీవల ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జనరల్ అంటోనియా తీవ్ర ఆవేదనవ్యక్తంచేశారు. విశ్వవ్యాప్తంగా సగటున ప్రతి 24 సెకండ్లకు ఒక వ్యక్తి మరణిస్తున్నాడంటే పరిస్థితి ఎంత ఘోరంగా ఉందో మనకు అర్థం అవుతుంది. ఇక మనభారతదేశంలో రోడ్డు ప్రమాదాల గురించి పరిశోధిస్తే ఒక విధంగా చెప్పాలంటే మృత్యువు మన రోడ్లపై విలయతాండవమాడుతుందనే చెప్పవచ్చు. దేశంలో ఏదో ఒకచోట ప్రతిరోజు రోడ్డు ప్రమాదాలు జరుగుతూనే ఉంటాయి. 2021వ సంవత్సరంలో మనదేశంలో నాలుగు లక్షలకుపైగా ప్రమాదాల జరిగాయి. అందులో లక్షన్నర మంది ప్రాణాలు కోల్పోగా రెండున్నర లక్షలమంది క్షతగాత్రులైనారు. ఇందులో దాదాపు 80శాతం మంది బైకులపై ప్రయాణించే యువకులే ఉండడం మరో బాధాకరం. ఇకమన తెలుగు రాష్ట్రాల విషయానికివస్తే ఎపిలో గత ఏడాది రోడ్డు ప్రమాదాలలో 8106 మంది ప్రాణాలు కోల్పోయారు. తెలంగాణలో 7557 మంది మృత్యువాతపడ్డారు. ఈ రోడ్డు ప్రమాద మృతులలో 70 శాతం మంది 18 నుండి 45 ఏళ్ల వయస్సువారే. అంటే మరణించిన వారిపై బతుకుతున్న వారి జీవితం చీకట్లు కమ్మినట్టే కదా! మరి ఎందుకు జరుగుతున్నాయి ఈ ప్రమాదాలు. ముఖ్యమైన మొదటి కారణం మితిమీరిన వేగం. ఒక ఉద్యోగి తన నివాసం నుండి ఉద్యోగం చేసే ఆఫీసుకు క్షేమంగా వెళ్లాలంటే ఒక గంటపడుతుందనుకోండి.9 గంటలకు ఆఫీసులో ఉండాలంటే 8గంటలకు బయలుదేరాలి.ప్రాణం ముఖ్యం. అంతే కాని 8.15 నిమిషాలకు బయలుదేరి వేగంగా ప్రయాణించడంతో ప్రమాదాలు జరిగే అవకాశంఉంటుంది. రెండో కారణం మద్యం సేవించి బైకులు నడపడం.బంజారాహిల్స్, జుబ్లిహిల్స్, హైటెక్‌సిటి లాంటి ధనికులు నివసించే ప్రాంతాలలో యువతీయువకులు పబ్బులలో మద్యంసేవించి ఇష్టం వచ్చినట్లు కార్లు నడుపుతూ యాక్సిడెంట్లకు గురై ప్రాణాలు కోల్పోతున్నారు. ఈవిధంగా ఎంతోమంది ప్రముఖుల కొడుకులు ప్రాణాలు కోల్పోయారు.మూడో కారణం విపరీతమైన ట్రాఫిక్ రద్దీ. ముఖ్యంగా ఉదయం ఎనిమిది గంటల నుండి 11 గంటలవరకు సాయంత్రం నాలుగు గంటల నుండి రాత్రి 9 గంటల వరకు రోడ్లపై విపరీతంగా వాహనాల రాకపోకలు, ట్రాఫిక్ జామ్‌లు, ఓవర్‌టేక్‌లు సర్వసాధారణమైనాయి. ఈ పరిస్థితులలో ఆక్సి



డెండ్లు అవడానికి అవకాశం ఉంటుంది. రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు క్షతగాత్రులను వెనువెంటనే ఆస్పత్రులకు తరలించాలి. కాని పోలీసుస్టేషన్ల చుట్టూ, కోర్టుల చుట్టూ తిరగాలి. మనకెందుకు ఈరిస్కు అని చూసుకుంటూనే వెళుతుంటారు. ఈవిషయమై ప్రభుత్వాలు, కోర్టులు ఆలోచించాలి. జార్ఖండ్ ప్రభుత్వం క్షతగాత్రులను ఆస్పత్రులకు తరలించిన వారికి రెండు వేలు ఇచ్చి ప్రోత్సహిస్తున్నది.వెనువెంటనే ఆస్పత్రులకు తరలించి మెడికల్ సహాయం అందిస్తే కొంతమేరకైనా ప్రాణాలతో బయట పడతారు. పద్నాలుగు,పదిహేనేళ్ల పిల్లలు బైకులు నడుపుతుంటే కొంత మంది తల్లిదండ్రులు గొప్పగా భావిస్తుంటారు. కాలేజీలు వదిలినప్పుడు విద్యార్థులు ముగ్గురు, నలుగురు, ఒక్క బైకుపై విపరీతమైన హారన్‌మోతతో వేగంగా బైకులు నడుపుకుంటూ యాక్సిడెంట్లపాలవుతున్నారు. దేశానికి వెన్నముక లాంటి యువకులు, విద్యార్థులు ప్రమాదాలకు గురైచనిపోవడం హృదయ విదారకరం.తమిళనాడు ప్రభుత్వం ప్రమాదస్థలానికి 13 నిమిషాలలోపలే అంబులెన్సుపంపి క్షతగాత్రులను ఆస్పత్రులకు వెనువెంటనే తరలిస్తున్నారు.దీనివల్ల 58శాతం ప్రాణాలను కాపాడుతున్నారట.జార్ఖండ్, తమిళనాడు రాష్ట్రాలమాదిరి మనతెలుగు రాష్ట్రాలు, దేశంలోని అన్ని రాష్ట్రాలు ఈ పద్ధతిని పాటించాలి. వైనుషాపుల దగ్గర ఓపెన్ బార్లు రద్దు చేయాలి. దీనివల్ల తాగి బైకులు, కార్లు నడపడం ఉండదు. రోడ్డు ప్రమాదాలను కట్టడి చేయాలంటే ప్రపంచవ్యాప్తంగా మరింతకృషి జరగాలని ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జనరల్ కొన్నిసూచనలు,సలహాలుఇచ్చారు. ప్రపంచవ్యాప్తంగా రోడ్డుప్రమాద మృతులలో ప్రతి పదిమందిలో తొమ్మిదిమంది అల్పాదాయ, బీద దేశాల వారేనని ఆయన ప్రకటించారు. అందుకే విశ్వవ్యాప్తంగా రోడ్లను సురక్షితంగా మార్చేందుకు ఐక్యరాజ్యసమితి రహదారిభద్రతా నిధికి ఆర్థిక సహకారం, సాంకేతిక సహాయం అందించాలని ధనిక, అభివృద్ధిచెందిన దేశాలను సెక్రటరీ జనరల్ కోరారు.దీంతో రోడ్డు ప్రమాదాలు చాలా వరకు తగ్గించుకోవచ్చు.ఇకతెలుగు రాష్ట్రాల విషయానికొస్తే డ్రంక్ అండ్ డ్రైవ్‌ను మరింత కఠినంగా అమలుపరచాలి. రోడ్లపై అడుగడుగున సిసి కెమెరాలు ఏర్పాటుచేయాలి.దీనివల్ల ఎక్కువవేగంతో ప్రయాణించేవారు, ఇద్దరికంటే ఎక్కువ మందితో ప్రయాణిస్తున్నవారు, హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తున్నవారు క్షణాలలో పట్టుపడతారు.రోడ్డుమీద ప్రయాణించేవారి విషయంలో ఆస్ట్రేలియా దేశంలో ఓ పద్ధతి ఉంది. రాంగ్ డ్రైవింగ్ చేస్తున్నా, నియంత్రణ వేగం కన్నా ఎక్కువ వేగంగా పోతున్నా, హెల్మెట్ లేకుండా బైక్‌పై పోతున్నా ఇద్దరి కంటె ఎక్కువ మంది ప్రయాణిస్తున్నా పట్టుకొని చాలాన్ వేస్తారు. అదే వ్యక్తిరెండోసారి పట్టుబడితే మొదటిసారి కన్నా పదిరెట్లు ఎక్కువ ఫైన్‌వేస్తారు.మూడోసారి పట్టుపడితే అతని వయస్సును బట్టి ఐదు నుండి పది సంవత్సరాలు డ్రైవింగ్ లైసెన్సును రద్దు చేస్తారు. మన దగ్గర మొబైల్ ఫోను మాట్లాడుకుంటూ ఒక చేత్తో డ్రైవింగ్‌చేస్తున్నారు. ఇది అత్యంత ప్రమాదకరమైన డ్రైవింగ్. మనదేశంలో రోడ్డు ప్రమాదాలు తగ్గాలంటే ట్రాఫిక్ పోలీసులు రూల్స్ పాటించడం పట్ల కఠినంగా వ్యవహరించాలి. సురక్షితంగా, నియమ నిబంధనలను పాటిస్తూ గమ్యస్థానానికి చేరుకోవాలి. ●

(రచయిత: కార్యదర్శి రాష్ట్ర బిసి సంఘం)

# పతనం అంచున పాకిస్థాన్



**యేచన్ చంద్రశేఖర్**

వాణిజ్యం పేరుతో భారత దేశంలోకి దొంగచాటుగా చేరి సుదీర్ఘకాలం పాటు దేశ సంపదను యథేచ్ఛగా దోచుకొని వెళ్తూ వెళ్తూ దేశాన్ని రెండు ముక్కలుగా విడగొట్టి పోయారు బ్రిటిష్‌వాళ్లు. అయితే ఒక్కరోజు తేడాతో బ్రిటిష్ వారి నుండి స్వాతంత్ర్యం పొంది 75 వసంతాలు పూర్తవుతున్న తరుణంలో భారత్, పాకిస్థాన్ దేశాల ప్రస్తుత పరిస్థితి బేరీజు వేస్తే ఎంతో వ్యత్యాసం కనిపిస్తుంది. ఒకవైపు బలహీనమైన ఆర్థిక పరిస్థితి, పేదరికం, నిరక్షరాస్యత, సాంఘిక దురాచాలతో కొట్టుమిట్టాడుతున్న భారతదేశం ఎన్నో రాజకీయ ఒత్తిడులు, సంక్షోభాలను అధిగమించి ఎంతో సంయమనంతో మానవ సహజ వనరులను వినియోగించుకుంటూ, ప్రణాళికాబద్ధంగా కొనసాగుతూ ప్రపంచంలోనే అత్యంత వేగంగా ఎదుగుతున్న ఆర్థిక వ్యవస్థగా దూసుకుపోతుంటే మరోవైపు పాకిస్థాన్ మాత్రం రాజకీయ అనిశ్చితి, మిలటరీ పాలకుల దుందుడుకు చర్యలు, తీవ్రవాద కలాపాలకుఅడ్డాగా మారి ఆర్థిక పతనావస్థవైపు పరుగులు పెడుతోంది.2022 వేసవిలో పాకిస్థాన్‌లో బీభత్సం సృష్టించిన వరదల కారణంగా 30 బిలియన్ డాలర్లకుపైగా ఆర్థిక నష్టాన్ని చవిచూడటం, కుంటుపడిన దేశీయ ఉత్పాదకత, ఇబ్బడిముబ్బడిగా పెరిగిపోయిన విదేశీ రుణాలతో పూర్తిగా ఆర్థికసంక్షోభంలో చిక్కుకుని రోజురోజుకు పెరిగిపోతున్న ద్రవ్యోల్బణాన్ని కట్టడిచేయలేక చతికిలబడి ప్రపంచబ్యాంకు, బాహ్యదేశాలవైపు బేలగా చూస్తోంది. నెలల తరబడి ఏర్పడిన తీవ్రమైన ఆర్థిక సవాళ్ల కారణంగా ఆహారం, గ్యాస్, చమురు ధరలు అనూహ్యంగా పెరిగాయి. సంవత్సరాల తరబడి దేశంచేసిన అధిక బాహ్యరుణాలు, సకాలంలో వాటిని తిరిగి చెల్లించలేకపోవడంతో కరెన్సీ క్షీణించి దిగుమతులు మరింత భారంగా మారాయి. తలసరి తక్కువ ఉత్పాదకత కారణంగా చెల్లింపుల సమతౌల్యసంక్షోభం ఏర్పడడంతో దేశం వినియోగించే దిగుమతులకు నిధులు సమకూర్చడానికి తగినంత విదేశీ మారకద్రవ్యాన్ని సంపాదించలేకపోయింది. ఆకాశాన్నంటుతున్న నిత్యావసర వస్తువుల ధరలు అడుగంటుతున్న విదేశీ మారకద్రవ్య నిల్వలతో జూన్ 2022 నాటికి ద్రవ్యోల్బణం ఆల్‌టైమ్ గరిష్టస్థాయికి చేరుకుంది.పాకిస్థాన్ గత 25 ఏళ్లలో ప్రతి ఐదేళ్లకు రెట్టింపు అప్పులు చేస్తోంది. 1999లో మిలటరీ అధినేత జనరల్ ముషారఫ్ ఏలుబడి మొదట్లో దేశీయ రుణాలు 3.06 ట్రిలియన్లు కాగా 2022 లో ఇమ్రాన్ ఖాన్ గద్దె దిగేనాటికి 62.5 ట్రిలియన్లు.దేశీయ రుణాలు సంవత్సరానికి సగటున 14 శాతం పెరుగుతుండగా, అదే కాలానికి స్థూల దేశీయోత్పత్తి కేవలం మూడు శాతం మాత్రమే కావడం గమనార్హం. 2022-23 ఆర్థిక సంవత్సరంలో రూ.5.2 ట్రిలియన్లుగా ఉన్న రుణసేవల బాధ్యతలు మొత్తం ఫెడరల్ ప్రభుత్వ ఆదాయాన్ని మించిపోయింది. 2019 ఇమ్రాన్ ఖాన్ ప్రపంచ బ్యాంకు తన ముందుంచిన అనేక నిబంధనలు, షరతులను అంగీకరించి



ఒప్పందం కుదుర్చుకోవడానికి ప్రయత్నించినప్పటికీ రుణం పొందడంలో విఫలమయ్యారు. మార్చి 2022 చివరి నాటికి 11,425 మిలియన్ డాలర్లుగా ఉన్న స్టేట్ బ్యాంక్ ఆఫ్ పాకిస్థాన్ రిజర్వులు క్రమంగా డిసెంబర్ నాటికి దాదాపు నాలుగు సంవత్సరాల కనిష్ట స్థాయి 6,715 బిలియన్ డాలర్లకు, విదేశీ మారక నిల్వలు కేవలం ఐదువారాల సరుకుల దిగుమతులకు సరిపోయేంతగా క్షీణించాయి. మార్చి 2022లో డాలర్‌తో రూ.183.48గా ఉన్న రూపాయి మారకం నిలువ స్థిరంగా క్షీణిస్తూ 9 డిసెంబర్ 2022 నాటికి రూ. 224.40కి చేరి ఆర్థిక సంక్షోభాన్ని మరింత తీవ్రతరం చేసింది. జనవరి 2023లో మొట్టమొదటిసారిగా పాకిస్థాన్ అతి పెద్ద బ్యాంక్ కార్యనిర్వహణాధికారి హబీబ్ బ్యాంక్ ప్రస్తుత ఆర్థిక పరిస్థితిపై బహిరంగంగా వ్యాఖ్యానిస్తూ గాడితప్పిన దేశ ఆర్థిక పరిస్థితి నేపథ్యంలో వాటాదారులు సకాలంలో సరైన నిర్ణయాలు తీసుకోకపోతే అది ఆర్థిక వ్యవస్థకు పెద్దదెబ్బ అని అభిప్రాయపడ్డారు. దిద్దుబాటు చర్యల్లో భాగంగా జనవరి 2023లో పాకిస్థాన్ తన కరెన్సీపై కృత్రిమపరిమితిని ఎత్తివేసింది. దీనివల్ల కొన్ని రోజుల్లో డాలర్‌తోరూపాయి 20శాతం పడిపోయింది. ప్రభుత్వం ఇంధన ధరలను 16 శాతం పెంచడంతోపాటు పాకిస్థాన్ సెంట్రల్ బ్యాంక్ ద్రవ్యోల్బణాన్ని కట్టడి చేసేందుకు వడ్డీ రేటును 100బేసిస్ పాయింట్లు పెంచింది.2023 సంవత్సరం ప్రథమార్థంలో పాకిస్థాన్‌లో ద్రవ్యోల్బణం సగటున 33 శాతం ఉండవచ్చుని ఫిబ్రవరి 2023లో ప్రముఖ అంతర్జాతీయ రేటింగ్ సంస్థ మూడీ ఆర్థికవేత్త ఒకరు అంచనా వేశారు మరోపక్క పాకిస్థాన్ వినియోగదారుల ధరల సూచీ 31.5శాతానికి పెరిగి 50సంవత్సరాల గరిష్ట వార్షిక రేటును నమోదు చేసింది. విద్యుత్ సబ్సిడీ ఉపసంహారణ కారణంగా అక్టోబర్ 2022లో దేశవ్యాప్తంగా 1600 గార్మెంట్ మిల్లులు మూతపడ్డాయని, ఫలితంగా ఐదు మిలియన్ల మంది ఉపాధి కోల్పోయారని ఆల్ పాకిస్థాన్ టెక్స్‌టైల్ మిల్స్ అసోసియేషన్ (అప్టమా) ప్రకటించింది. డిసెంబర్ 2022లో దేశవ్యాప్తంగా మిల్లులు 50శాతం కంటే తక్కువ సామర్థ్య వినియోగంతో నడిచాయని 2023 నుండి వస్త్ర ఎగుమతులు మరింత పడిపోవచ్చని అప్టమా ఆందోళన వెలిబుచ్చింది. 1958 నుండి ప్రపంచంలోనే అత్యధికంగా 23సార్లు ఐఎమ్‌ఎఫ్ నుండి ఇలాంటి బెయిల్ అవుట్ సహాయాన్ని పొందిన పాకిస్థాన్‌కు ఈసారి మాత్రం పరిస్థితి అంత అనుకూలంగా లేదు. పెట్రోల్, డీజిల్‌పై ఇస్తున్న అధిక సబ్సిడీని ఐఎమ్‌ఎఫ్ షరతుల మేరకు తగ్గిస్తే ప్రభుత్వం పడిపోతుందన్న భయంతో పాకిస్థాన్ పూర్వ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ బేఖాతరు చేశారు. ఇలాంటి కీలక తరుణంలో ప్రస్తుత ప్రధాని షహబాజ్ షరీఫ్ అంతర్జాతీయ ద్రవ్య నిధిని సంతృప్తిపరచేందుకు 25శాతం పెరిగిన అమ్మకపు పన్నుతో మినీ బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన కొన్ని గంటలలోపే లీటరు పెట్రోలు ధర రూ. 22.20 ఎగబాకి రూ. 272కి చేరింది. ఈ నేపథ్యంలో సెంట్రల్ బ్యాంక్ మానిటరీ పాలసీ కమిటీ తదుపరి సమావేశం మార్చి 16న జరగనుంది. 2019లో ఆరు బిలియన్ డాలర్ల బెయిల్ అవుట్ సహాయం పొందిన పాకిస్థాన్ గతేడాది మరో బిలియన్ డాలర్లు కూడా అందుకుంది. కాగా మిత్ర దేశాలైన చైనా, సౌదీ అరేబియాలు చేయూతనందించడానికి విముఖత చూపుతున్న ప్రస్తుత విపత్కర పరిస్థితులలో పాకిస్థాన్ మరోసారి అంతర్జాతీయ ద్రవ్యనిధివైపు వేయి కళ్లతో ఆశగా ఎదురుచూస్తోంది. ●

## ఘనంగా వైసిపి ఆవిర్భావ వేడుకలు

ఉప్పలగుప్తం, మార్చి 12 ప్రభాతవార్త : ఉప్పలగుప్తం వైఎస్ఆర్సిపి పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జండా ఎగరేసిన కేక్ కటింగ్ మంత్రి విశ్వరూప్ తనయుడు శ్రీకాంత్ పార్టీ కార్యకర్తలు అభిమానులు.





తూర్పుగోదావరి, కాకినాడ
డా.బి.ఆర్ అంబేడ్కర్ కోనసీమ
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త



# పారదర్శకతతో, నిజాయితీ నిబద్ధతలతో ప్రభుత్వ పథకాలు అమలు

- ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి
- వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

రావులపాలెం, మార్చి 12 ( ప్రభాతవార్త )

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను రావులపాలెంలో ఆదివారం ప్రభుత్వ విప్, కొత్తపేట ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక పార్టీ కార్యాలయం వద్ద పార్టీ జెండాను ఆవిష్కరించిన ఎమ్మెల్యే జగ్గిరెడ్డి దివంగత ముఖ్యమంత్రి వై.యస్.రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి పార్టీ శ్రేణులకు పంచారు. ఈ సందర్భంగా చిర్ల మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎన్నో కష్టాలు, కుట్రలు, కుతంత్రాలను ధీటుగా ఎదుర్కొని 2011 మార్చి 12వ తేదీన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని స్థాపించారన్నారు. ముఖ్యమంత్రి అయ్యాక అవినీతికి తావులేకుండా అర్హత ఉన్న పేదలందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు నేరుగా వారి ఖాతాలలోకి జమ చేయడం ద్వారా ప్రభుత్వ పథకాలను పారదర్శకతతో, నిజాయితీ నిబద్ధతలతో అమలు చేసి చూపించారన్నారు. గ్రామ స్వరాజ్యం అన్న మాటను గ్రామ సచివాలయాలు, గ్రామ వాలంటీర్ వ్యవస్థ ద్వారా నిజం చేసి చూపించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ

# ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే రాజా



రాజానగరం మార్చి 12 (ప్రభాత వార్త) :

వైయస్సార్ జంక్షన్ నందు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలో పతాకావిష్కరణ కార్యక్రమంలోఎమ్మెల్యే జక్కంపూడి రాజా పాల్గొని దివంగత నేత వై.ఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జక్కంపూడి రాజా మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డి కాలం నాటి నుంచి వారి కుటుంబంతో తమ కుటుంబానికి అవినాభావ సంబంధం ఉందని ఈసందర్భంగా ఎమ్మెల్యే రాజా గుర్తుచేసుకున్నరు. పార్టీ కష్టకాలంలో ఉన్న సమయంలో సైతం తన తండ్రి జక్కంపూడి రామ్మోహనరావు వైఎస్సార్ వెంట నిలిచారన్నారు.అదే బాటలో నాడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీని వదిలిపెట్టి,జగన్మోహన్ రెడ్డి కుటుంబం వెంటే తాము నడిచామన్నారు.

- తరువాయి 6లో..

## ఏప్రిల్ 10 వ తేదీకల్లా ప్రజలకు కంబాల చెరువు అందుబాటులోకి

# తీసుకుని రావాలి

- అందుకనుగుణంగా ప్రతిపాదించిన అత్యవసర పనులు పూర్తి చెయ్యాలి : కలెక్టర్ మాధవీలత

రాజమహేంద్రవరం మార్చి 12, ప్రభాత వార్త బ్యూరో :

నగర ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణంతో సందర్శన కేంద్రంగానూ, పర్యాటక కేంద్రంగా కంబాల చెరువు అభివృద్ధికి చర్యలు చేపట్టడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ డాక్టర్ కె. మాధవీలత పేర్కొన్నారు ఆదివారం ఉదయం కంబాల చెరువు అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ మాధవీలత, మున్సిపల్ కమిషనర్ కె.దినేష్ కుమార్ లు పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కె. మాధవీలత మాట్లాడుతూ , రాజమహేంద్రవరం నడి ఒడ్డున ఉన్న కంబాల చెరువు పార్క్ నకు ప్రజలు అధిక సంఖ్యలో వాకింగ్ కి వస్తుంటారని, వీరందరికీ ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేందుకు చేపట్టిన పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. ఏప్రిల్ 10 వ తేదీ నాటికి నగర ప్రజలకు అందుబాటులో తీసుకుని వొచ్చే విధంగా ఆయా ప్రతిపాదిత పనులు పూర్తి చేయాలన్నారు. వర్షపు నీరు, ఇతర మురుగు వాటర్ చెరువులో కలవకుండా మళ్లింపు దిశగా డ్రై న్ నిర్మాణం పనులు పురోగతి పై సమీక్ష చేశారు.

- మిగతా 6 లో..





## గోదావరికాటన్ బ్యారేజ్ రోడ్డుకు రిపేర్లు చేయండి! ప్రజల ప్రాణాలు కాపాడండి!

రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు బండారు సత్యానందరావు పిలుపు

ఆత్రేయపురం, మార్చి 12( ప్రభాతవార్త) :

గోదావరి కాటన్ బ్యారేజ్ రోడ్డుకు వెంటనే రిపేర్లు చేసి ప్రజల ప్రాణాలను కాపాడాలని రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు, కొత్తపేట మాజీ ఎమ్మెల్యే బండారు సత్యానందరావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆయన ఆదివారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం పరిధిలో గల బొబ్బర్లంక కాటన్ బ్యారేజ్ రోడ్డుపై దేశం శ్రేణులతో కలిసి నిరసన ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో రహదారుల అధ్వానంగా ఉన్నప్పటికీ వైయస్ఆర్సీపీ నేతలు, ప్రజాప్రతినిధులు సొంత సమస్యలను చూసుకుంటూ ప్రజల సమస్యలు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. గత కొన్ని సంవత్సరాలుగా ప్రస్తుతం సుమారు ఐదు జిల్లాలనుకలుపుతున్న ప్రజలకు, రైతులకు ఎంతో ఉపయోగమైన కాటన్ బ్యారేజ్ రోడ్డును నిర్మించకుండా ప్రమాదాలకు నిలియంగా మారిన సోద్యం చూస్తున్నారని ఆరోపించారు . బ్రిడ్జి పూర్తిగా గోతులు గుప్పులతో అధ్వానంగా మారిందని రోడ్డు నిర్మించకుండా నిర్లక్ష్యం వహించడం ప్రజలను పట్టించుకోకపోవడం దురదృష్టకరమన్నారు. ఈ రోడ్డుపై వాహనం చో దకులు, ప్రయాణికులును శ్రీ బండారు సన్మానించారు. తక్షణమే రోడ్డు నిర్మాణం చేయకుంటే పోరాటానికి టిడిపి శ్రేణులు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఈ నిరసన ధర్నా కార్యక్రమాలలో ఆత్రేయపురం మండల టిడిపి అధ్యక్షులు ముదునూరి వెంకటరాజు ( గబ్బర్ సింగ్ ) సీనియర్ తెలుగుదేశం నాయకులు కరటూరి నరసింహారావు, కాయల జగన్నాథం, జల్లి కామేశ్వరరావు, బండారు సత్తిబాబు, చిలువూ రి సతీష్ రాజు, పెద్ద సంఖ్యలో టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతులకు పూర్తిస్థాయిలో సాగునీరు అందిస్తాం ఎమ్మెల్యే పొన్నాడ



ముమ్మిడివరం మార్చి 12 ప్రభాతవార్త : కాలువ శివారు ప్రాంతాల్లో వరి సాగుచేసిన రైతులందరికీ సాగునీరు అందించేం దుకు చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే పొన్నాడ సతీష్ కుమార్ పేర్కొన్నారు మండలం అయినాపురం

తరువాయి 6లో..

## 'చలో మచిలీపట్నం' విజయవంతం చెయ్యండి..



కార్యనిర్వహక కమిటీ సభ్యుడు కరణం సుబ్రహ్మణ్యం

శంఖవరం మార్చి 12 ప్రభాత వార్త : జనసేన పార్టీ స్థాపించి 10వ సంవత్సరం అయిన సందర్భంగా.. చరిత్రలో నిలిచిపోయే విధంగా మార్చి 14వ తేదీన మచిలీపట్నంలో సభ జరగనుందని లక్షలాది మంది జనసైనికులు, వీర మహిళలు,

తరువాయి 6లో..

## బాధిత మహిళా ఉద్యోగికి ఎంఈఎఫ్ అండగా ఉంటుంది

### జిల్లా అధ్యక్షులు తాతపూడి వెంకటేష్



**అంబాజీపేట, మార్చి 12, ప్రభాతవార్త :** మండలంలోని కె.పెదపూడిలో ఎం ఎల్ హెచ్ పి (మల్టీ లెవెల్ హెల్త్ ప్రొవైడర్) గా విధులు నిర్వహిస్తున్న మహిళా ఉద్యోగి పి.శ్రావణికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా మాదిగ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (ఎం.ఈ.ఎఫ్) అండగా ఉంటుందని ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు తాతపూడి వెంకటేష్ తెలిపారు.పి. శ్రావణి నీ కులం పేరుతో దూషిస్తూ, అవమానకరంగా మాట్లాడుతూ, ఆమె విధులకు ఆటంకం కలిగిస్తున్న గ్రామ వార్డు సభ్యుడు, మాజీ సర్పంచి బీర రాజారావు, అతనికి సహకరిస్తున్న ముక్కామల పీహెచ్ సీ హెల్త్ సూపర్వైజర్ నెల్లి మధుబాబులపై తగిన చర్యలు తీసుకోవాలని అంబాజీపేట పోలీస్ స్టేషన్లో ఆదివారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ తొలుత ఎం.ఎల్. హెచ్. పి. పి.శ్రావణి ని హెల్త్ సూపర్వైజర్ మధుబాబు వ్యక్తిగతంగా ఇబ్బందులకు గురిచేస్తూ ఎవరికి చెప్పుకోలేని విధంగా ఆమె పట్ల ప్రవర్తించినా, ఆమె లొంగక పోవడంతో స్థానిక వార్డు సభ్యుడు బీర రాజారావును ఉసిగొల్పి ఆయన ద్వారా ఇబ్బందులు పెట్టించినట్లు తెలిసిందని వారు తెలిపారు. వ్యక్తిగత దూషణలను భరించలేని ఆమె వీరిరువురిపై అంబాజీపేట పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిందన్నారు. ఇద్దరు పై సమగ్ర విచారణ జరిపి, తగిన చర్యలు తీసుకోవాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఎఫ్ జిల్లా అధ్యక్షులు తాతపూడి వెంకటేష్, అమలాపురం డివిజన్ అధ్యక్షులు మట్టా నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి ముమ్మిడివరపు వెంకటేష్, సవరపు శ్రీదేవి నేదునూరి పెద్దిరాజు తదితరులు ఉన్నారు.

## ఘనంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

తమను నమ్ముకున్నవారిని వదిలిపెట్టకూడదు అనే లక్షణం వైఎస్సార్ కుటుంబం రక్తంలోనే ఉందని, కొంచెం ఆలస్యమైనా అందరికీ న్యాయం జరుగుతుందని మరచిపోరాదన్నారు. ఇదే నమ్మకంతో ఆయన వెంట నడిచామన్నారు. ఈ రోజు వరకు పార్టీ నాయకులు,కార్యకర్తలు తమను ముందుండి నడిపించారని,ఆ ధైర్యంతోనే ఇప్పటి విపక్షాన్ని, అప్పట్లో విపక్షంలో ఉండి అధికార పక్షాన్ని ఎదుర్కోగలిగామన్నారు. అధికారంలో ఉన్నామనే గర్వం లేకుండా ముఖ్యమంత్రి నుంచి సాధారణ పార్టీ కార్యకర్త వరకు నిరంతరం ప్రజలకు సేవ చేయడంలోనే నిమగ్నమై ఉంటారని రాజా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ దూలం పెద్ద, జడ్పిటిసి వాసశెట్టి పెద్ద వెంకన్న,మందారపు వీర్రాజు, సర్పంచ్ కుందేటి ప్రసాదు గంగిశెట్టిసోమేశ్వరరావు,అడబాల చినబాబు,కోలపాటి వెంకన్న,కొల్లి వీర్రాజు,వేమగిరి కృష్ణ,సంగీత ప్రసాద్,నాళం రోశయ్య, ఆకుల శ్రీను వివిధ గ్రామాల సర్పంచులు,ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు

## ఏప్రిల్ 10 వ తేదీకల్లా ప్రజలకు కంబాల చెరువు అందుబాటులోకి తీసుకుని రావాలి

ప్రస్తుతం చెరువులో ఉన్న నీటిని శుభ్రపరచి, ఆహ్లాదకర వాతావరణం ఉండేలా విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. కుటుంబ సమేతంగా కంబాలచెరువు పార్కు కు విచ్చేసే ప్రజలకు, పిల్లలకి ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించాలని కలెక్టర్ అన్నారు. కంబాల చెరువు రాజమండ్రి ప్రజానీకం అందరూ ఉపయోగించుకునే విధంగా అన్ని రకాల హంగులతో కార్యాచరణ ప్రణాళికను అమలు చేస్తున్నట్లు అధికారులు వివరించారు. ఏప్రిల్ 10 వతేది నాటికి సందర్శులకు, వకర్స్ కోసం అందుబాటులోకి తీసుకుని రావడం జరుగుతుందని అన్నారు. వేసవి దృష్ట్యా ప్రజలు ఎక్కువ సంఖ్యలో రానున్న దృష్ట్యా యుద్ద ప్రాతిపదికన పెండింగ్ పనులు పై దృష్టి పెట్టి పూర్తి చేయాల్సి ఉందన్నారు. ఇప్పటికే ఆర్ట్స్ కళాశాల సమీపంలో ఈట్ స్ట్రీట్ ఏర్పాటు చెయ్యడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. అదే తరహాలో నగరంలో మరో మూడు ప్రాంతాల్లో త్వరలో ఈట్ స్ట్రీట్ లు ఏర్పాటు చెయ్యడం కోసం చర్యలు తీసుకోవడంజరుగుతున్నాట్లు పేర్కొన్నారు. నగరపాలక సంస్థ కమిషనర్ కె. దినేష్ కుమార్ మాట్లాడుతూ నగరాన్ని పర్యటన పరంగా అభివృద్ధి పనులు చెయ్యడం జరుగుతోందని అన్నారు. కంబాల చెరువు మధ్యలో ఏర్పాటు చేస్తున్న కేబుల్ బ్రిడ్జి నిర్మాణం పనులు పురోగతి పై కమిషనర్ సమీక్ష చేస్తూ, త్వరిత గతిన పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎస్ ఈజీ. పాండు రంగారావు, ఈ ఈ గిరిధర్, నగరపాలక సంస్థ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు పూర్తిస్థాయిలో సాగునీరు అందిస్తాం ఎమ్మెల్యే పొన్నాడ

సూరాయి చెరువు సోమిదేవరపాలెం గ్రామాల్లో జల వనరుల శాఖ ఎస్సీ శ్రీనివాస తో కలిసి ఆయన పర్యటించారు అక్కడ వరిచేలకు పూర్తిస్థాయిలో సాగునీరు అందక చేలు ఎండిపోతున్నాయని ఇలా ఉంటే వరి పంటపై తీవ్ర ప్రభావం పడుతుంది అని రైతులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు ముఱుగునీరు ద్వారా పంట కాలంలోకి నీటిని తోడటానికి ఇంజన్లు ఏర్పాటు చేసిన సాగునీరు అందటం లేదని వారు వివరించారు వరిచేలకు పూర్తిస్థాయిలో సాగునీరు అందించడానికి చర్యలు చేపడతామని ఎమ్మెల్యే రైతులుకు హామీ ఇచ్చారు ఇంజనులతో పూర్తిస్థాయి లో నీరు తోడటానికి ఎంత ఖర్చయినా నిధులు ఇవ్వటం జరుగుతుందని ఆయన అన్నారు ఎమ్మెల్యే వెంట వివిధ శాఖల అధికారులు రైతులు ఉన్నారు.ఖ

# ఇసుక అక్రమ రవాణా అడ్డుకున్న గ్రామస్తులు





**రావులపాలెం, మార్చి 12 ( ప్రభాతవార్త) :**

అనుమతులు లేకుండా గోదావరి నదిలో ఇసుక తవ్వకాలు చేస్తున్నారని రావులపాలెం మండలం పొడగట్లపల్లి ర్యాంపు వద్ద గ్రామస్తులు ఆదివారం నిరసన చేపట్టారు. ఇసుక, మట్టి రవాణా చేస్తున్న వాహనాలను అడ్డుకుని రోడ్డుపై బైఠాయించారు. గ్రామానికి సమీపంలో ఉన్న వశిష్ట గోదావరి చెంతన కొందరు వ్యక్తులు భారీ యంత్రాలతో ఇసుక, మట్టి తవ్వకాలు చేసి ట్రాక్టర్లలో అక్రమంగా తరలించుకుపోతున్నా ని వారు ఆరోపించారు. అక్రమ తవ్వకాలు ఇలాగే కొనసాగితే వచ్చే గోదావరి ప్రవాహానికి పచ్చని లంక పొలాలు కొట్టుకుపోయి ఏటిగట్లకు గండి పడే ప్రమాదముందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేసారు. గ్రామస్తులు చేపట్టిన ఆందోళనను తెలుగుదేశం పార్టీ శ్రేణులు మద్దతు పలికారు. దీంతో ఉద్రిక్తత నెలకొంది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి ఆందోళనకారులతో చర్చించారు. తవ్వకాలను, రవాణాను నిలిపివేయడంతో గ్రామస్తులు ఆందోళన విరమించారు.

# ఏప్రిల్ 6 న 100 అడుగులతో దండి మార్చ్ విగ్రహాల ఆవిష్కరణ

### వివేకనంద జంక్షన్ రహదారికి దండి మార్చ్ స్ఫూర్తి పేరు పెట్టడం జరుగుతుంది: కలెక్టర్ మాధవీలత



**రాజమహేంద్రవరం మార్చి 12, ప్రభాత వార్త బ్యూరో** :మహాత్మాగాంధీ దండి మార్చ్ ముఖ్య ఉద్దేశ్యం భావితరాలకు అందించడంలో భాగంగా నగరంలో వంద అడుగుల మేరకు జాతీయ నాయకుల విగ్రహాలు ఏర్పాటు చెయ్యడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ డా కే. మాధవీలత , ఎంపి మార్గాని భరత్ రామ్, మునిసిపల్ కమిషనర్ కె. దినేష్ కుమార్ పేర్కొన్నారు. ఆదివారం ఉదయం స్థానిక కంబాలచెరువు, వివేకానంద జంక్షన్ నందు జాతిపిత శ్రీ మహాత్మా గాంధీ దండి మార్చ్ ప్రతీక విగ్రహాములు శంకుస్థాపనలి కార్యక్రమం నిర్వహించారు. శాంతికి చిహ్నం గా పావురాలను, బెలూన్ లను ఎగురవేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా కె. మాధవీలత మాట్లాడుతూ, రాజమహేంద్రవరం ను క్లీన్ అండ్ గ్రీన్ సిటీగా అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతోందని అన్నారు. అందులో భాగంగానే రహదారుల అభివృద్ధి, ప్రధాన రహదారులను ఎండ్ టూ ఎండ్ నిర్మాణాలు చేపట్టామన్నారు. గోదావరీ రివర్ బండ్ ను సుందరీకరణ చెయ్యడం జరుగుతుందని తెలిపారు. ప్రజల భాగస్వామ్యం, సహకారంతో నగరాన్ని అభివృద్ధి చేయడం సాధ్యం అవుతుందని పేర్కొన్నారు. మహాత్మా గాంధీ చేపట్టిన దండి మార్చ్ చేపట్టిన మార్చి 12 వ తేదీని పురస్కరించుకుని ఈ రోజున నగరంలో జాతీయ నాయకుల విగ్రహాలు ఏర్పాటు చేసి యువతలో స్ఫూర్తి నింపే ప్రయత్నంకు శ్రీకారం చుట్టామని కలెక్టర్ తెలిపారు. ఈ ప్రధాన రహదారి మార్గానికి ఏప్రిల్ %ఎ%6 న న పేరును ప్రకటించడం జరుగుతుందని అన్నారు. ఈ రహదారి మార్గానికి ప్రజలనుంచి స్ఫూర్తి నింపే పేరును ప్రతిపాదించాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ఏప్రిల్ 6 న జరిగే విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం లో ఆమేరకు పేరును ప్రకటించడం జరుగుతుందని అన్నారు.

పార్లమెంట్ సభ్యులు మార్గని భరత్ రామ్ మాట్లాడుతూ, మహాత్మాగాంధీ మార్చి 12 న దండి మార్చ్ చేపట్టి 24 రోజుల పాటు ఏప్రిల్ 5 వరకు నిర్వహించి ప్రజల్లో జాతీయ భావాన్ని కలిగించడం జరిగిందన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం ఆనాడు స్వాతంత్ర సమర యోధులు చేసిన త్యాగాలు ఫలితం నేడు మనం అనుభవిస్తున్న స్వేచ్ఛ కు ప్రతీకలు అన్నారు. వారిని స్మరించుకోవడం, వారి త్యాగాల నుంచి స్ఫూర్తి పొందవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. వారిని జ్ఞప్తికి తెచ్చే ప్రయత్నం లో భాగంగా 11 విగ్రహాలను జిల్లా కలెక్టర్, మునిసిపల్ కమిషనర్ ఆలోచన మేరకు ఏర్పాటు చెయ్యడం జరుగుతోందని అన్నారు. 24 రోజుల పాటు వివిధ కార్యక్రమాలను చేపట్టి ఏప్రిల్ 6 వ తేదీన విగ్రహాలను ఆవిష్కరించడం జరుగుతుందని మార్గని భరత్ రామ్ అన్నారు. నగర పాలక సంస్థ కమషనర్ కె. దినేష్ కుమార్ మాట్లాడుతూ , 1930 మార్చి 12 వ తేదీన ఉప్పు పై పన్ను విధానాన్ని వ్యతిరేకిస్తూ ఉప్పు సత్యాగ్రహం సబర్మతి ఆశ్రమం నుండి మహాత్మాగాంధీ జీ ప్రారంభించడం జరిగిందన్నారు. అక్కడి నుంచి దండి గ్రామం వరకు 390 కిమి నడిచి ఏప్రిల్ 5 న ముగించారాన్నారు. ఉప్పుపై వేసే పన్ను వల్లనే ఆరోజుల్లో 9 శాతం ఆదాయం వచ్చేదన్నారు. నిత్యావసర వస్తువుల పై పన్ను విధానాన్ని పూర్తిగా వ్యతిరేకిస్తూ దండి మార్చ్ చెయ్యడం జరిగిందని అన్నారు. ఆనాటి ఉద్యమం దేశ స్వాతంత్ర్య పోరాటంలో ఎన్నో కీలక ఘట్టాలను ఆవిష్కారం అయి 1947 లో దేశ స్వాతంత్ర్యానికి కారణం అయిందని పేర్కొన్నారు. ఏప్రిల్ 6 సుమారు 100 మీటర్ల మేర విగ్రహాల ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. మహాత్మాగాంధీ రాజమహేంద్రవరం కు 5 సార్లు రావడం జరిగిందని, నగరంతో జాతిపిత మహాత్మా గాంధీ కి ఉన్న అనుభందం ప్రత్యేకమైనదిగా దినేష్ కుమార్ పేర్కొన్నారు.అనంతరం కబాల చెరువు పార్క్ అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ తీర్థం తీసుకున్న సలాది శ్రీనివాస్

కాకినాడ రూరల్, మార్చి 12 (ప్రభాతవార్త):కాకినాడ రూరల్ మండలం వలసపాకల గ్రామం మాజీ ఉప సర్పంచ్ సలాది శ్రీనివాస్ జనసేన పార్టీ పి ఏసి సభ్యులు, కాకినాడ రూరల్ ఇంచార్జ్ పంతం నానాజీ ఆధ్వర్యంలో జనసేన పార్టీ పి ఏ సీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ సమక్షంలో విజయవాడ లో జనసేన పార్టీ లో చేరారు. జనసేన పార్టీ కండువా వేసి పార్టీలోకి సాధారంగా ఆహ్వానం పలికారు. జనసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ఆశయ సిద్ధాంతాలు నచ్చి పార్టీలోకి వచ్చానని సలాది శ్రీనివాస్ మీడియాతో తెలిపారు.



## 'చలో మచిలీపట్నం' విజయవంతం చెయ్యండి..

నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చెయ్యాలని ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా కార్యనిర్వాహ కమిటీ సభ్యుడు కరణం సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు మండలంలోని కత్తిపూడి లో గల ఆయన కార్యాలయంలో ఆదివారం ఆయన మాట్లాడుతూ చలో మచిలీపట్నం సభను విజయవంతం చేయడంలో కీలకపాత్ర పోషించి ప్రత్తిపాడు నియోజకవర్గ జనసేన సత్తా మరొకసారి చాటాలన్నారు . అరాచక ప్రభుత్వంపై పోరాటం చేస్తున్న పవన్ కళ్యాణ్ కి అండగా ఉండాలని కోరారు నియోజకవర్గం నుండి మూడు బస్సులు పలు కార్లు ఏర్పాటు చేశామని సమావేశానికి వచ్చే జనసైనికులు తనకు తెలియజేయాలని అవసరమైతే అదనపు బస్సు లు ఏర్పాటు చేస్తామని ఆయన పేర్కొన్నారు మంగళవారం ఉదయం బయలుదేరడం జరుగుతుందని తెలిపారు ఆయన వెంట మండల పార్టీ అధ్యక్షులు గాబు సుభాష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## గుర్తు తెలియని మగ శిశువు



**రాజమహేంద్రవరం మార్చి 12ప్రభాత వార్త :** తూర్పు గోదావరి జిల్లా, రాజమహేంద్రవరం లోని ఆల్ కాట్ గార్డెన్ , రైల్వే స్టేషన్ ఎదురుగా ఉన్న ఉడిపి రెస్టారెంట్ సమీపంలో వున్న కరెంట్ స్థంభం దగ్గర సుమారు 3 సంవత్సరాలు వయస్సు కలిగిన మగ శిశువును గుర్తు తెలియని వ్యక్తులు వదిలి వెళ్లిపోగా, ఆ శిశువును స్థానికులు గుర్తించి చేరదీయడం జరిగింది. తదుపరి ఆ బాబును చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్ పర్సన్ వారి ఆదేశానుసారం ప్రాజెక్ట్ డైరెక్టర్, జిల్లా స్త్రీ మరియు శిశు అభివృద్ధి సంస్థ, కాకినాడ వారి సంరక్షణలో నడపబడుచున్న శిశుగృహ, అశోక్ నగర్, కాకినాడ లో సంరక్షణార్థం ఉంచడం జరిగినది. ఈ బాబుకు సంబంధించిన తల్లిదండ్రులు గాని, రక్త సంబంధికులు గాని 30 రోజులలో తగిన ఆధారాలతో ప్రాజెక్టు డైరెక్టర్, జిల్లా స్త్రీ మరియు శిశు అభివృద్ధి సంస్థ, కాకినాడ వారిని సంప్రదించాలని కోరడం జరిగింది. ఆ బాబు యొక్క తల్లిదండ్రులు లేదా రక్తసంబంధికులు ఎవరు రాని పక్షంలో ఈ బాబును చట్టబద్ధంగా, ప్రభుత్వ మార్గదర్శకాలు మేరకు దత్తత ఇవ్వడం జరుగుతుందని తెలియచేశారు.



## ఘనంగా వైసిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**మండపేట మార్చి 12, ప్రభాత వార్త :**

పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో యువజన కాంగ్రెస్ పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక రాజరత్నం సెంటర్లోని దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు, మున్సిపల్ చైర్ పర్సన్ పతివాడ నూక దుర్గారాణి,వైసీపీ రాష్ట్ర నాయకులు వేగుళ్ళ పట్టాభి రామయ్య చౌదరి, కర్రి పాపారాయుడు, కోఆప్షన్ సభ్యులు రెడ్డి రాజబాబులు పూలమాలు వేసి ఘన నివాళులర్పించారు. ఈసందర్భంగా తోట తదితరులు మాట్లాడుతూ పేదల ప్రజల కోసం పెట్టిన వైసిపి పార్టీ రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధిలో దూసుకుపోతుందన్నారు. ఈ రాష్ట్రంలో సుమారు 14 లక్షల కోట్ల రూపాయలు పెట్టుబడి పెట్టేందుకు అనేక సంస్థలు, పెట్టుబడిదారులు ముందుకు వచ్చారన్నారు. దీంతో యువతకు ఉద్యోగ అవకాశాలతో పాటు రాష్ట్రం మరింతగా భివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ చిట్టూరి సతీష్, గ్రంధి శ్రీనివాస్, కొవ్వాడ బేబీ అప్పనబాబు, మొండి భవాని మురళి, జడ్పిటిసి కురుపుడు భవాని రాంబాబు, వైస్ ఎంపీపీ పసుమర్తి నాగేశ్వరరావు, వైసిపి నాయకులు సాధనాల శివ భగవాన్, కొప్పిరెడ్డి పద్మావతి, ముక్క దాలయ్య, ఏడిద గ్రామ అధ్యక్షులు పలివెల సుధాకర్, ఉండ్రాజవరపు అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

## వైద్య శిబిరంలో 1200 మందికి పరీక్షలు

**యు.కొత్తపల్లి, మార్చి 12 (ప్రభాతవార్త) :** కాకినాడ జిల్లా రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం మండలంలోని నాగులపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో ఉచిత సూపర్ స్పెషాలిటీ మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో అన్ని వ్యాధులకు సంబంధించి వైద్య నిపుణులు పాల్గొన్నారు. 1200 మందినీ పరీక్షించినట్లు సంఘ సభ్యులు తెలిపారు.

## తాటాకుయిల్లు దగ్ధం: కట్టుబట్టలతో మిగిలిన గిరిజన కుటుంబం



**రాజవొమ్మంగి, మార్చి 12, ప్రభాతవార్త :** అల్లూరి సీతారామరాజు జిల్లా, రాజవొమ్మంగిమండలం బడదనాంపల్లి పంచాయతీ అమ్మి రేకులకొత్తవీధి గ్రామానికి చెందిన బోనెం కామరాజు అనే గిరిజనుడు చెందిన తాటాకుయిల్లు ఆదివారం ఆకస్మికంగా అగ్నిప్రమాదంలో సర్వం కాలిపోయింది. జీడిమామిడి తోటలో పనికి కుటుంబీకులు వెళ్లగా, ఈ ప్రమాదం జరిగింది. స్థానికులు మంటలు ఆర్పారు. భూమిరికార్డులు, రేషన్, ఆధార్ కార్డులు, నగదు అన్నీ కాలిపోయాయి. కట్టుబట్టలతో మిగిలిన గిరిజన కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలనిబడదనాంపల్లి సర్పంచ్ గొల్లపూడి లక్ష్మి దుర్గ కోరుతున్నారు.



## వైయస్సార్ పార్టీ ఆవిర్భావ వేడుకలు

**రాజవొమ్మంగి, మార్చి 12, ప్రభాతవార్త :** అల్లూరిజిల్లా రంపచోడవరం డివిజన్, రాజవొమ్మంగి మండల కేంద్రంలో ఆదివారం వైయస్సార్ పార్టీ 13వ ఆవిర్భాగ వేడుకలు మండల కన్వీనర్ సింగరెడ్డి రామకృష్ణ అధ్యక్షతన జరిగాయి. అల్లూరి జంక్షన్, గాంధీబొమ్మ సెంటర్ వద్ద ఉన్న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి కన్వీనర్ రామకృష్ణ, జడ్పిటిసి వడుగుల జ్యోతి పూలమాలలను వేశారు. కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. తండ్రి ఆశయ దిశగా నేడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలన చేస్తున్నారని రామకృష్ణ అన్నారు. మాజీ సర్పంచ్ చీడిపల్లి తూతయ్య విగ్రహానికి పూలమాలలను వేశారు. ఈ కార్యక్రమంలో దాట్ల వెంకటేష్ రాజు, చీడిపల్లి అప్పారావు, కొంగర మురళీకృష్ణ, కనిగిరి గంగదుర్గ, సింగిరెడ్డి రవి, నాగులపల్లి కుశరాజు, చీడిపల్లి శాంతకుమారి, కనిగిరి దుర్గాప్రసాద్, బంటుపల్లి చంద్రరావు, నానిశెట్టి శ్రీరామ్మూర్తి, సప్పా శ్రీనివాస్, కనిగిరి వీరబాబు, వాడపల్లి రామలక్ష్మి, పండూరి అప్పారావు, ముప్పన సురేష్ పాల్గొన్నారు.

## వైభవంగా కోదండరామ ఆలయ ప్రధమ వార్షికోత్సవం



**అంబాజీపేట, మార్చి 12, ప్రభాతవార్త :** మండలంలోని మాచవరం శివారు చప్పిడివారిపాలెంలో వేంచేసియున్న శ్రీ కోదండరామ స్వామి వారి ఆలయ ప్రథమ వార్షికోత్సవ మహోత్సవాన్ని ఆదివారం అత్యంత వైభవంగా నిర్వహించారు. స్వామి వారికి కలశారాధన, అభిషేకాలు, ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం ఆలయ ప్రాంగణం వద్ద భారీ అన్నసమారాధ చేపట్టారు. స్వామి వారిని ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు, జిల్లా ప్రచార విభాగం అధ్యక్షులు దొమ్మేటి సత్యమోహన్, నాయకులు విత్తనాల శేఖర్, చప్పిడి శ్రీరామకృష్ణ, చప్పిడి రాంబాబు, ర్యాలి శ్రీనివాస్ వడయార్, మట్టపర్తి రమేష్ తదితరులు దర్శించుకున్నారు.

## ఘనంగా వైయస్సార్ సిపి ఆవిర్భావ దినోత్సవం



**ముమ్మిడివరం మార్చి 12 ప్రభాతవార్త :** వైయస్సార్ సిపి 13వ ఆవిర్భావ దినోత్సవం ముమ్మిడివరంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు స్థానిక పోలమ్మ చెరువు గట్టునున్న మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాల లువేసి నివాళులు అర్పించి పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు అనంతరం పార్టీ నాయకులు కార్యకర్తలు ఏర్పాటుచేసిన భారీ కేకును ముమ్మిడివరం ఎమ్మెల్యే పొన్నాడ సతీష్ కుమార్ కట్ చేసి నాయకులకు కార్యకర్తలకు పంచారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేసిన పథకాలను వివరించారు ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ చైర్మన్ కమిడి ప్రవీణ్ కుమార్ పెయ్యల చిట్టిబాబు పెనుమత్స చిట్టి రాజు జెడ్పిటిసి కుడిపూడి శంకర్రావు జగతా బాబ్జి హితకారిణి చైర్మన్ కాశి బాలమునికుమారి సలాది రామచంద్రరావు బొంతు బుచ్చిబాబు దొమ్మేటి అప్పారావు కోన శ్రీనివాసరావు కాశి రామకృష్ణ కర్నేడి రాధాకృష్ణ బొర్రా విష్ణు వేటుకూరు బోసురాజు లతోపాటు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సుపరిపాలనకు పర్యాయపదం జగనన్న ప్రభుత్వం



**జగ్గంపేట మార్చి 12 ప్రభాతవార్త :** సుపరిపాలనకు పర్యాయపదం జగనన్న ప్రభుత్వం అని జగ్గంపేట జడ్పీటీసీ ఒమ్మి బిందుమాధవి రఘురామ్ అన్నారు. ఆదివారం జగ్గంపేట నియోజకవర్గ కేంద్రంలో వై యస్ ఆర్ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రామచంద్రాపురం పార్టీ పరిశీలకులు, జగ్గంపేట సీనియర్ నాయకులు ఒమ్మి రఘురామ్ ఆధ్వర్యంలో జరిగిన పార్టీ ఆవిర్భావ వేడుకలలో పాల్గొన్న జడ్పీటీసీ బిందుమాధవి స్వర్గీయ వై యస్ ఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లు అర్పించారు. పార్టీ జెండా ఆవిష్కరించి, కేక్ కట్ చేసి పార్టీ శ్రేణులతో కలసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వం అన్నారు, మ్యానిఫెస్టోలో 95 శాతం హామీలు అమలు పరచి సుపరిపాలన అందిస్తుంది అన్నారు. ఒమ్మి రఘురామ్ మాట్లాడుతూ జగ్గంపేటకు వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీకి అవినాభావ సంబంధం ఉందని, వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ జగ్గంపేటలో పుట్టిన పార్టీ అని పార్టీ పేరును 2011 మార్చి 11 న జగ్గంపేటలో జగనన్న ప్రకటించారని, మార్చి 12 అంటే ఇదే రోజు ఇడుపులపాయలో వైయస్ ఆర్ సమాధివద్ద పార్టీ జెండా ఆవిష్కరించారన్నారు. ఈ జెండా ఎందరో పేదల జీవితాలను మార్చిందని, నమ్మకాన్ని, విలువలు, విశ్వసనీయత కు నిలువుటద్దం అన్నారు. జగనన్న జగ్గంపేట మీద ఉంచిన నమ్మకాన్ని జగ్గంపేట నియోజకవర్గ ప్రజలు వమ్ము చేయలేదని రెండు సార్లు 2014 లోను, 2019 లోను పార్టీని గెలిపించారని, 2024 లో మరొక సారి జగ్గంపేటలో వై యస్ ఆర్ పార్టీ గెలిచి హ్యాట్రిక్ సాధిస్తామని, వ్రాసి పెట్టుకోమని ప్రతిపక్షాలకు సవాలు విసిరారు. నియోజకవర్గ కేంద్రంలో ఈ రోజులానే ఈ జెండా 2024లో ఎగురుతుందన్నారు. ఆ గెలుపుకు కార్యకర్తలు అందరూ సైనికులు లా పనిచేయడానికి సిద్ధంగా ఉన్నారన్నారు.వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలే బలమని,మా కార్యకర్తలు నిస్వార్థంగా పనిచేస్తారే కానీ పెత్తనం చేయాలనుకోమని అన్నారు.జగ్గంపేట నియోజకవర్గంలో పార్టీ ని నాయకులు మోసం చేస్తారే కానీ మాలాంటి నిబద్ధత గల కార్యకర్తలకు నియోజకవర్గంలో కొదవ లేదన్నారు.మాకు పార్టీ గెలుపు మాత్రమే ముఖ్యమన్నారు, జగన్ మా నాయకుడన్నారు. జగనన్న పాలన అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళగా ముందుకు వెళుతుందని అన్నారు. జగ్గంపేట ఉప సర్పంచ్ బండారు రాజా మాట్లాడుతూ వై యస్ ఆర్ ప్రభుత్వం కరోనా సమయంలో కూడా సంక్షేమ పథకాలు అందించి పేదలను ఆదుకుందన్నారు. ఈ వేడుకలలో సేవా కార్యక్రమంలో భాగంగా పులిహార, మజ్జిగ పంపిణీ చేశారు. కేక్ లు, స్వీట్స్ పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు గొల్లపల్లి పద్మ శ్రీనివాస్, ఆకుల సూర్యభవానీ శ్రీధర్, చెరుకూరి మేరీ విజయ జయరాజ్,చిట్టిమాని సత్యనారాయణ, పెద్దాడ రాజబాబు, నీలపల్లి అప్పారావు, కిలపర్తి వీరబాబు, కాపవరపు ప్రసాద్, పెద్దఎత్తున పార్టీ నాయకులు, కార్యకర్తలు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు,మహిళలు పాల్గొన్నారు.

# వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం వేడుక

**అనపర్తి మార్చి 12 ప్రభాతవార్త :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అనపర్తి కెనాల్ రోడ్ లో గల దివంగత మహానేత శ్రీ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి గజమాల వేసి పార్టీ జెండాను ఆవిష్కరించిన అనపర్తి శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి . ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 12 వసంతాలు పూర్తి చేసుకుని ఈరోజున 13వ సంవత్సరంలోకి అడుగు పెట్టిందని, ప్రతి కార్యకర్త కష్టమే పార్టీ ఇంత బలంగా ఉండడానికి కారణమని వారందరినీ పార్టీ మర్చిపోదని తెలియజేశారు. ప్రతిపక్షనేతగా జగన్మోహన్ రెడ్డి సుదీర్ఘ కాలం పాటు వేల కిలోమీటర్లు పాదయాత్ర చేసి పాదయాత్రలో ప్రజల సమస్యలు తెలుసుకుని ముఖ్యమంత్రి కాగానే ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం పాటుపడుతున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రెడ్డి కార్పొరేషన్ డైరెక్టర్ సత్తి రామకృష్ణారెడ్డి (రాంబాబు), అనపర్తి టౌన్ అధ్యక్షులు రంగంపేట మండలం ఇన్చార్జ్ నల్లమిల్లి మురళీమోహన బాలకృష్ణారెడ్డి, ఎంపీపీ అంసూరి సూర్యనారాయణ (బుజ్జి),



సర్పంచ్ వారా కుమారి, ఉభయగోదావరి జిల్లాల చేనేత విభాగం రీజినల్ కోఆర్డినేటర్ పెనుగొండ శ్రీనివాస్, అనపర్తి మండల వ్యవసాయ సలహా మండలి అధ్యక్షులు పడాల శ్రీనివాసరెడ్డి, అనపర్తి మండల మహిళా విభాగం అధ్యక్షురాలు విజయ కుమారి, ఎంపీటీసీలు, వార్డు మెంబర్లు, అధిక సంఖ్యలో వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైభవంగా వైసిపి పార్టీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు

**అమలాపురం టౌన్, మార్చి 12 ప్రభాతవార్త :** వైసిపి పార్టీ ఆవిర్భవించి 12 సంవత్సరాలు పూర్తి చేసుకుని 13వ సంవత్సరంలో అడుగుపెట్టిన శుభ తరుణంలో అమలాపురం పట్టణ వైసీపీ పార్టీ ఆధ్వర్యంలో వైసీపీ పార్టీ జెండా ఆవిష్కరణ, కేక్ కటింగ్, పేదలకు చీరలు పంపిణీ కార్యక్రమం ఆదివారం హైస్కూల్ సెంటర్లో వైసీపీ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పుష్ప అలంకరణ చేశారు.. అనంతరం వారి బాణాసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. వైసిపి పట్టణ అధ్యక్షుడు, మున్సిపల్ కౌన్సిలర్ సంసాని బుల్లినానీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర రవాణా శాఖ, మంత్రి పినిపే విశ్వరూప్ తనయుడు డాక్టర్ శ్రీకాంత్, ఎమ్మెల్సీ కుడుపూడి సూర్యనారాయణ రావు, రాష్ట్ర దృశ్యకళల అకాడమీ చేర్పన్ కుడిపూడి సత్య శైలజ మున్సిపల్ చైర్ పర్సన్ రెడ్డి నాగేంద్ర మణి సత్యనారాయణ, జిల్లా బీసీ సెల్ వైసిపి పార్టీ అధ్యక్షులు మట్టపర్తి నాగేంద్ర. వైసిపి పార్టీ తుని నియోజకవర్గ పరిశీలకుడు చెల్లుబోయిన శ్రీనివాసరావు మండపేట పరిశీలకుడు కుడుపూడి భరత్ భూషణ్. వైసిపి నాయకులు, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ ఒంటెద్దు వెంకన్న నాయుడు మున్సిపల్ కౌన్సిలర్లు తిక్కిరెడ్డి వెంకటేష్ ,చిట్టూరి పెదబాబు. కట్టుజో సన్నయ్య దాసు, గోవ్వా ల రాజేష్ నాగవరపు వెంకటేశ్వరరావు దొమ్మేటి రాము ,బండారు గోవింద్. కొల్లాటి దుర్గాబాయి జడ్పీటీసీలు శ్రీహరి, సంపద రావు, రూరల్ మండల అధ్యక్షులు బొంతు గోవింద్ శెట్టి. నక్కా చంద్రశేఖర్ దొంగచిన్న, ఉండ్రు బాబ్జి .. పుత్రేవు



చందు, దాసరి డేవిడ్ . కరాటం ప్రవీణ్ .వైసిపి పార్టీకి చెందిన ఎంపీటీసీలు, దేవస్థానం చైర్మన్లు, పాలకవర్గ సభ్యులు, సర్పంచులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా వైఎస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సవం

**యు.కొత్తపల్లి, మార్చి 12.(ప్రభాతవార్త) :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 13 ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాన్ని ఆదివారం మండలంలో వైఎస్సార్ సీపీ కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి రావు చిన్నారావు కార్యాలయం వద్ద పార్టీ జెండాను ఎగరవేశారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు ఆనాల సుదర్శన్ పార్టీ జెండాను



ఎగరవేశారు. స్థానికంగా ఉన్న వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూల పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఉప్పాడ బీచ్ రోడ్ సెంటర్లో ఉన్న వైఎస్సార్ విగ్రహానికి గృహ సారథులు మండల కన్వీనర్ ఉమ్మిడి జాన్, మండల కో ఆప్షన్ సభ్యుడు కారే శ్రీనివాసరావు, స్థానిక ప్రజా ప్రతినిధులు పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమాల్లో పలువురు సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

## ఎస్సీ ,ఎస్టీ అభ్యర్థులకు యూ డిసి ఉచిత కోచింగ్

**యానాం మార్చి 12, ప్రభాతవార్త:** యానం నియోజకవర్గం యానం ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు యు డి సి ఉచిత కోచింగ్ క్లాసులు ప్రారంభిస్తున్నామని పుదుచ్చేరి ఆది ద్రావిడ షెడ్యూల్ ట్రైబ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ దయాలనే ఒక ప్రకటన తెలిపారు. పుదుచ్చేరి ఆదిద్రావిడ షెడ్యూల్ ట్రైబ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్, పాడ్కో యానం శాఖ ద్వారా సోమవారం సాయంత్రం 5. గంటలకు గోపాల్ నగర్ లోగల డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విజ్ఞాన్ భవన్ లోని సెమినార్ హాల్ నందు, యూ డి సి ఉచిత కోచింగ్ క్లాసులు ప్రారంభించనున్నారు.కావున పాడ్కో యానం శాఖ ద్వారా యు డి సి ఉచిత కోచింగ్ కు అప్లై చేసిన ఎస్.సి/ ఎస్టీ అభ్యర్థిని, అభ్యర్థులు అందరూ తప్పనిసరిగా హాజరు కావాలని ఒక ప్రకటనలో తెలిపారు.

## ఘనంగా వైఎస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సవం



**మామిడికుదురు.మార్చి12 ప్రభాతవార్త :** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని మామిడికుదురు మండలంలోని పలు గ్రామాల్లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా నగరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద ఉన్న స్వర్గీయ నేత డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పి.గన్నవరం ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం కార్యకర్తలు మొగలికుదురు వృధాశ్రమం లోని వృద్ధులకు,అనాధ బాలలకు పాలు,పండ్లు పంపిణీ చేశారు. అదేవిధంగా మామిడికుదురులో ఉన్న వైస్.రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి సొసైటీ ఛైర్మన్ కటకంశెట్టి ఆదిత్యకుమార్,బొలిశెట్టి భగవాన్, సూరిశెట్టి బాబి,నైనాల రామకృష్ణ, ఎండివై షరీఫ్ తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమాల్లో కొమ్ముల రాము,జక్కంపూడి వాసు, చిట్టూరి రామకృష్ణ,తులా గోపాలకృష్ణ,అన్వర్ తాహెర్ హుస్సేన్, గెడ్డం రాంబాబు,కంచి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ సీఐగా శేఖర్ రెడ్డి పదవీ బాధ్యతలు స్వీకరణ

### గంజాయి పై ఉక్కుపాదం మోపుతాం



**అమలాపురం టౌన్, మార్చి 12 ప్రభాతవార్త :** అమలాపురం అమలాపురం పట్టణ సీఐ గా ద్వారంపూడి దుర్గా శేఖర్ రెడ్డి ఆదివారం ఉదయం బాధ్యతలు స్వీకరించారు. అమలాపురం ఎస్ బి సీఐ గా పనిచేస్తున్న దుర్గా శేఖర్ రెడ్డి గతంలో రాజోలు సీఐ గా పని చేసారు. పిర్యాదు లు పట్ల వేగంగా స్పందించి తగు న్యాయం చేస్తానని శేఖర్ రెడ్డి అన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కల్గించే శక్తులు పట్ల కఠిన చర్యలు తీసు కుంటామన్నారు. ఇప్పటికే జిల్లా ఎస్పీ సుధీర్ కుమార్ రెడ్డి పర్యవేక్షణ లో గంజాయి పై ఉక్కుపాదం మోపామన్నారు. పట్టణ యువతలో కొంత మంది మాదక ద్రవ్యాలకు అలవాటు పడి బంగారు భవిష్యత్ నాశనం చేసుకుంటున్నారని అటువంటి వారిపై నిరంతరం నిఘా ఉంటుందని సీఐ దుర్గా శేఖర్ రెడ్డి అన్నారు. ఆన్లైన్ బెట్టింగ్, జూదాలు పై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.



## ఘనంగా వైకాపా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**సఖినేటిపల్లి,మార్చి 12,ప్రభాత వార్త :** వైకాపా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మండలంలో ఘనంగా జరిగాయి.మండల పార్టీ అధ్యక్షులు కుసుమ చంద్రశేఖర్ పార్టీ జండాను ఆవిష్కరించారు. ఎంపీపీ మల్లిబాబు పార్టీ ఆవిర్భావంను ఉద్దేశించి మాట్లాడారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సర్పంచ్ గొల్ల మందల చిట్టిబాబు, జెడ్పిటిసి అన్నపూర్ణ, వైస్ ఎంపీపీ రాపాక దీవెన కుమారి, గ్రామ అధ్యక్షులు నల్లి ప్రేమానందం కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు బల్ల నోబుల్ ప్రభాకర్, నల్లి రత్నకుమార్, కట్ట వెంకాయమ్మ,పార్టీ సీనియర్ నాయకులు రవి రెడ్డి, పార్టీ యూత్ ప్రెసిడెంట్ నల్లి సుధీర్, సీనియర్ నాయకులు దొంగ ఏసు,తాడి సహదేవ్, రుద్దరాజు రంగరాజు తదితరులు పాల్గొన్నారు. లిరామేశ్వరం గ్రామంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ జెండాను రాష్ట్ర నెడ్ కాప్ డైరెక్టర్ పాటి శివకుమార్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ దొండపాటి సునీత, గ్రామ సచివాలయ కన్వీనర్లు చెల్లింగి నాగరాజు, ఇళ్ళ శ్రీను, మత్తి నాగమణి, బల్ల లక్ష్మణరావు, దొండపాటి శ్రీను, ఇంజేటి చిట్టి,మెట్టే సుదర్శనరావు, కట్టా రామకృష్ణ, గుబ్బల నాగరాజు పాల్గొన్నారు.

## శతాధిక వృద్ధురాలు మృతి

**మామిడికుదురు.మార్చి12 ప్రభాతవార్త :** మామిడికుదురు గ్రామానికి చెందిన శతాధిక వృద్ధురాలు వాసంశెట్టి మహాలక్ష్మి (101) ఆదివారం మృతి చెందారు. ఆమెకు ఐదుగురు కుమారులు, ఐదుగురు కుమార్తెలు,11 మంది మనుమలు,15 మంది మనుమరాళ్లు,27 మంది ముని మనుమలు,24 మంది ముని మనమరాళ్లు ఉన్నారు.

## కాలనీవాసులను ధిక్కరించి విగ్రహం తొలగింపు

**జగ్గంపేట మార్చి 12 ప్రభాతవార్త :** స్థానిక గోపాల్ నగర్ కాలనీలో ఉన్న వినాయకుడు గుడి వైసిపి నేతకు అడ్డుగా ఉందని ఆదివారం విగ్రంహాన్ని తొలగించారు. దీనికి సంబంధించిన వివరాలు ఎలా ఉన్నాయి. గోపాల్ నగర్ కాలనీలో సుమారు 15 సంవత్సరాలు క్రితం ఏర్పాటు చేసుకున్న వినాయకుడి గుడి జగ్గంపేట గ్రామానికి చెందిన వైసీపీ నేత చిట్టి మాని సత్యనారాయణ తన ఇంటికి అడ్డుగా ఉందని విగ్రహాన్ని తొలగించారు. విగ్రహాన్ని జగ్గంపేట గ్రామానికి చెందిన సింహాద్రి బాజమ్మ అనే మహిళ తన సొంత ఖర్చులతో గుడి నిర్మాణం చేసి వినాయక విగ్రహం ప్రతిష్టించింది.



అప్పటినుంచి ఇప్పటివరకు ఎంతో వైభవంగా గుడి వద్ద కార్యక్రమాలు నిర్వహించారు. ఈ తొలగింపును కాలనీవాసులు వ్యతిరేకించారు. అయినప్పటికీ కాలనీవాసులను లెక్కచేయకుండా వైసిపి నేత వినాయకుడి విగ్రహం తొలగించి సమీపంలోన సత్యమ్మ తల్లి గుడిలో అమర్చారు. కొన్ని సంవత్సరాలగా గణపతి నవరాత్రులు ఘనంగా నిర్వహించి భారీ స్థాయిలో అన్నదానం నిర్వహించేవారు. ఎంతో ప్రతిష్ట ఉన్న వినాయకుని తొలగించడంతో కాలనీవాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా హిందూ సమాజం వారు స్పందించి యధా స్థానంలో వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని పలువురు కోరుచున్నారు.

## ఘనంగా వైసిపి ఆవిర్భావ దినోత్సవం

**అయినవిల్లి మార్చి 12 ( ప్రభాత వార్త ) :** వైఎస్ఆర్ సీపీ 13వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అయినవిల్లి మండలంలోని గ్రామగ్రామాన వైఎస్ఆర్సిపి పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు ఆ పార్టీ నాయకులు. అయినవిల్లి మండల



కేంద్రమైన ముక్తేశ్వరం సెంటర్లో ఉన్న దివంగత నేత వైయస్సార్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి గన్నవరపు శ్రీనివాసరావు, ఎంపీపీ మట్టపర్తి నాగ విజయలక్ష్మి పండు, ఏఎంసీ చైర్మన్ వేటుకూరి వెంకటరాజు, మండల పార్టీ అధ్యక్షులు మట్టపర్తి శ్రీనివాస్, కడలి వెంకటరమణ, గుత్తుల నాగబాబు, ఎం.శిరీష్, కాకిలేటి శ్రీనివాస్, బొర్రాపాలేపు సత్తిబాబు, సర్పంచులు కాశి వివి సత్యనారాయణ, వార లక్ష్మీనారాయణ, కుసుమ సునీల్, ఎంపీటీసీలు యడ్ల కిరణ బాబు, రాయుడు శ్రీను, పెట్టా జగన్, పులిదిండి ప్రభాకర్, పోతాబత్తుల ఆంజనేయులు, మోతా నాగ పండు, దామిశెట్టి బుజ్జి, పంబల సరస్వతి రావు, జిత్తుక రాంబాబు, బడుగు దుర్గాదేవి తదితరులు పాల్గొన్నారు.

# యానాంలో అధికారుల నిర్లక్ష్య ధోరణితో

# అడుగంటిన మంచినీటి చెరువులు

**యానాం మార్చి12,ప్రభాత వార్త:** యానాం నియోజకవర్గం యానాంలో తాగునీటి చెరువుల నీటిమట్టం పూర్తిగా అడుగంటింది.దీనికి ముమ్మాటికి అధికారుల నిర్లక్ష్యపు ధోరణి వల్లే అని పలువురు ఆరోపిస్తున్నారు. యానాం ప్రజలు ప్రతి ఏడాది వేసవిలో తాగునీటిపై అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.వేసవికాలం మొదలవకముందే చెరువులు నింపాల్సిన బాధ్యత అధికారులుదని,కానీ పిడబ్ల్యుడి అధికారుల నిర్లక్ష్యం వల్లే యానాం ప్రజలకు తాగునీటి సమస్య ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.యానాంలో ఎన్నో సంవత్సరాలుగా యధా స్థానంలో ఇంజనీర్లుగా కొనసాగడం వల్ల నిర్లక్ష్యపు వైఖరి మార్చుకోవడం లేదని ప్రతి సంవత్సరం వేసవిలో ఇదే సమస్య తలెత్తుతుందన్నారు. ధవలేశ్వరం నుంచి రూ.55 కోట్ల పైబడి



యానాంకు మంచినీటి పైప్ లైన్ వేసిన ఉపయోగంలో లేదన్నారు .నల్ల చెరువు సమీపంలో ఉన్న 55 ఎకరాలు, కనకాలపేట చెరువుల్లో జనవరి నెల నుండి నీటిని నింపాలని అది తెలిసికూడా నిర్లక్ష్యంగా బాధ్యత లేకుండా వ్యవహరిస్తున్నారని,రాబోయే రోజుల్లో నీటి ఎద్దడి తలెత్తితే దానికి కారణం పూర్తిగా పిడబ్ల్యుడి అధికారుల వైఫల్యమేనని పలువురు ఆరోపిస్తున్నారు.ఈమధ్య దరియాలతిప్ప రైతులు సాగు,తాగు నీటిపై పిడబ్ల్యుడి కార్యాలయం వద్ద నిరసన తెలియజేశారు.అదే గ్రామంలో ప్రస్తుతం కలుషితమైన తాగు నీరు సరఫరా చేయడంతో ప్రజలు రోగాల బారిన పడుతున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా అధికారులు మేల్కొని తాగు నీటి సమస్యకు ప్రత్యామ్నాయం వైపు అడుగులు వేయాలని కోరుతున్నారు.ఈ మధ్యకాలంలో స్థానిక ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్,ఆర్ఏఓ మునిస్వామి కాకినాడ జిల్లా కలెక్టర్ కృత్తిక శుక్లాను కలిసి తాగునీటి ఎద్దడి పై వినతి పత్రాన్ని అందించారు.

# జనసేన ఆవిర్భావ సభను విజయవంతం చేయాలి

**పితాని బాలకృష్ణ**

**ముమ్మిడివరం మార్చి 12 ప్రభాతవార్త :** ఈ నెల 14 వ తేదీన మచిలీపట్నంలో జరుగబోయే జనసేన పార్టీ ఆవిర్భావ సభను విజయవంతం చేయాలని జనసేన పార్టీ రాష్ట్ర పి ఏ సి సభ్యులు ముమ్మిడివరం నియోజకవర్గ ఇంఛార్జి పితాని బాలకృష్ణ పిలుపునిచ్చారు. ముమ్మిడివరం జనసేన పార్టీ కార్యాలయం లో జనసేన పార్టీ నాయకుల కార్యకర్తలతో ఆయన మాట్లాడుతూ ఈ నెల 14న మచిలీపట్నంలో నిర్వహించనున్న జనసేన ఆవిర్భావ సభ ఏర్పాట్లు ,భారీగా జరుగుతున్నాయని, ఈ సభకు జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు, వీరామహిళలు జనసైనికులు భారీగా పాల్గొని జయప్రదం చేయాలని పిలుపనిచ్చారు. జనసేన క్రియాశీలక సభ్యత్వం నమోదు కార్యక్రమంలో నియోజకవర్గం లో సుమారు 7800 సభ్యత్వాలు నమోదు అయ్యాయి అన్నారు 25 కి పైగా క్రియాశీలక సభ్యత్వాలు చేయించిన వాలంటీర్లకు జనసేన పార్టీ నుంచి ప్రత్యేకంగా పాసులు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సానబోయిన మల్లికార్జునరావు, జక్కంశెట్టి పండు, గొలకోటి వెంకన్నబాబు, మద్దంశెట్టి పురుషోత్తం, మోకా బాల ప్రసాద్, మచ్చా నాగబాబు, కడలి శీను, ఉంగ్రుడు సత్యనారాయణ, గిడ్డి రత్నశ్రీ, నాతి నాగేశ్వరరావు, పోతాబత్తుల గోవిందరాజు, సుదా శ్రీను, రంబాల చౌదరిబాబు, గొలకోటి పణి, బీమాల సూర్యనారాయణ, సంసాని పాండురంగారావు, పిల్లా గోపి, రాయపురెడ్డి దుర్గాప్రసాద్,



ఓలేటి బాబి, రామాయణం మహేశ్వరరావు, లతోపాటు జనసేన కార్యకర్తలు వీర మహిళలు పాల్గొన్నారు.

# ఘనంగా వైఎస్ఆర్సీపీ ఆవిర్భావ దినోత్సవం



**అంబాజీపేట, మార్చి 12, ప్రభాతవార్త :** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవంను అంబాజీపేట మండలంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. పార్టీ అధికార ప్రతినిధి పి.కె.రావు కొబ్బరి గొడౌన్ వద్ద పార్టీ మండల శాఖ అధ్యక్ష, కార్యదర్శులు వాసంశెట్టి చినబాబు, నాగవరపు నాగరాజుల ఆధ్వర్యంలో దివంగత నాయకుడు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి,పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం అంబాజీపేట బస్టాండ్ ఎదుట ఉన్న వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళ్లర్పించారు. అనంతరం స్త్రీల ఆస్పత్రి వద్ద గర్భిణీలు, బాలింతలకు పండ్లు, రొట్టె, పళ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు,జెడ్పీటీసీ సభ్యురాలు బూడిద వరలక్ష్మి, ఉభయ గోదావరి జిల్లాల గ్రీవెన్స్ సెల్ జోనల్ ఇన్చార్జి పేరి శ్రీనివాస్, జిల్లా ప్రచార విభాగం అధ్యక్షుడు దొమ్మేటి సత్యమోహన్, సొసైటీ త్రిసభ్య కమిటీ చైర్ పర్సన్ లు కొర్లపాటి కోటబాబు, నాగాబత్తుల సత్యానందరావు,వైస్ ఎంపీపీ నేతల నాగరాజు, మండల ఎంపీటీసీల సమాఖ్య అధ్యక్షుడు ముత్తాబత్తుల ప్రశాంత్, ఎంపీటీసీ మట్టా పార్వతి, నాయకులు కాండ్రేగుల గోపాలకృష్ణ, కొండేటి వికాస్, కొండేటి స్టాలిన్, మైలా ఆనందరావు, మట్టపర్తి బాలాజీ,కుసుమ శ్రీనివాస్, చింతపల్లి వెంకటేశ్వరరావు, వాసర్ల మరిడి, అంబటి శ్రీను, కుడుపూడి సత్తిబాబు, కోట సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు. అలాగే మండలంలోని పలు గ్రామాల్లో నెలకొల్పిన డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి ఆయా గ్రామ కమిటీల ఆధ్వర్యంలో పూలమాలలు వేసి, నివాళులర్పించారు.

# ఘనంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 13వ వ్యవస్థాపక దినోత్సవం

**కాకినాడ రూరల్, మార్చి 12 (ప్రభాతవార్త) :** కాకినాడ గ్రామీణ శాసనసభ్యులు కురసాల కన్నబాబు క్యాంపు కార్యాలయంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 13 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. వైసిపి పార్టీ జెండాను ఆవిష్కరించి మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలను వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కేకును కట్ చేసి వైసిపి అభిమానులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీ వంగా గీత మాట్లాడుతూ ప్రతి పేదవాడు కోరుకుంటున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని, అర్హులైన లబ్ధిదారులకు ఎటువంటి సిఫార్సులు లేకుండా నేరుగా వారి ఖాతాలో సంక్షేమ పథకాలు జమా చేస్తూ ప్రజాదారణ పొందిన ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికి సంపూర్ణ ఆశీస్సులు అందజేయాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే కన్నబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రజల కష్టాలను తెలుసుకుని గుండె చప్పుడు



వింటున్న ఏకైక నాయకుడు జగన్మోహన్ రెడ్డి అని, నవరత్న పథకాలలో భాగంగా 32 సంక్షేమ పథకాలు అందజేస్తూ రైతు పక్షపాతి పార్టీగా అవతరించి అక్క చెల్లెమ్మల ఆదరణతో ముందుకు సాగే పార్టీ వైసీపీ పార్టీ అని ప్రశంసించారు. ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొంటూ సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా పుష్కరకాలం పూర్తి చేసుకుని 13వ వసంతంలోకి వచ్చిన సందర్భంగా పార్టీ కార్యకర్తలు అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు నురుకుర్తి రామకృష్ణ, ఎంపీపీ గోపిశెట్టి పద్మజా బాబ్జి, కరప ఎంపీపీ పెంకి శ్రీలక్ష్మి,మహిళా విభాగం జోనల్ ఇంచార్జ్ జమ్మలమడక నాగమణి, దున్న జనార్దన్ రావు, ఎంపీటీసీ నందిపాటి శ్రీనివాస్, వైస్ ఎంపీపీ బందిల వీరేష, వైసిపి నాయకులు పుల్ల చందు, తోటకూర శ్రీనివాస్, బలగం ప్రసన్నకుమార్, సారధి, చింత ఈశ్వరరావు,పుల్ల చక్రధర్ అధిక సంఖ్యలో వైసిపి పార్టీ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

**Print and Published by** Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96,
**Editor :** *Damerla Sai Baba, *Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps

# గడ్డకట్టే చలిలో గిన్నిస్ రికార్డ్ !



**భూమికి వేల అడుగులెత్తులో ఉన్న ఆ సరస్సు ప్రాంతమంతా గడ్డకట్టిన మంచు. అడుగేస్తే జారిపోయే ఆ మంచుపై 30 ఏళ్ల స్తుతి భక్షి సాహసంతో మారథాన్ పూర్తి చేసి రికార్డు సాధించారు. ఈ సాహసం వెనుక.. ఆమె కృషిని తెలుసుకుందాం!**

సముద్రానికి 13,862 అడుగులెత్తులో ఉండే పాంగాంగ్ ప్రపంచంలోనే అతిఎత్తైన గడ్డకట్టే సరస్సుగా పేరుంది. లద్ధాఖ్‌లో ఉన్న ఈ సరస్సులో నిర్వహించే 'పాంగాంగ్ ఫ్రోజన్ లేక్ మారథాన్'లో ఈ ఏడాది పాల్గొన్న 100మందిలో తొమ్మిదిమంది మహిలలు కాగా, వీరిలో గుజరాత్‌కు చెందిన స్తుతి భక్షి ఒకరు. 21.9 కిలోమీటర్ల దూరాన్ని నాలుగు గంటల్లో పూర్తిచేసి విజేతగా నిలిచారీమె. దీంతో తక్కువ సమయంలో అతిఎత్తైన ప్రాంతంలో హాఫ్ మారథాన్ పూర్తిచేసిన మహిళగా గిన్నిస్‌బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్తుతి స్థానాన్ని పొందారు. గతంలో నాలుగు హాఫ్ మారథాన్‌లు పూర్తిచేసిన ఈమెకు ఇలా అతి ఎత్తైన ప్రాంతంలో మారథాన్ చేయడం మాత్రం మొదటిసారి. 'ఇది నిజంగా నాకో పెద్ద సవాల్, ఎత్తైన ఈ ప్రాంతంలో అడుగుతీసి అడుగేయడమే సాహసం. అతి చల్లని ఈ వాతావరణంలో ఆకస్మాత్తుగా మార్పులొస్తుంటాయి. వెనుక నుంచి చల్లని ఈదురుగాలులు వేగంగా ముందుకు నెడుతుంటాయి.



ఇలాంటప్పుడు ఏటవాలుగా పేరుకున్న మంచుపై బ్యాలెన్స్ చేసుకుంటూ పరుగెత్తడం చాలా కష్టం. ఆ సమయంలో వెనుక నుంచి వీచే బలమైన గాలికి కిందపడి పోతామా అనిపిస్తుంది. ప్రతికూల వాతావరణాన్ని, పరిస్థితుల్ని తట్టుకోవడమెలాగో ఈ మారథాన్ నుంచి నేర్చుకొన్నా. ఇందులో పాల్గొనేందుకు చేసిన ఎంపిక కూడా క్లిష్టమైన ప్రక్రియే. ఇందుకు గతంలో మారథాన్ చేసిన అనుభవం ఉంటే మాత్రమే సరిపోదు. అతి చల్లని, ఎత్తైన ప్రాంతాల్లో అనుభవాలనూ లెక్కలోకి తీసుకుంటారు. నాకు మారథాన్‌లతోపాటు హిమాలయాల్లో ట్రెక్కింగ్ చేసిన అనుభవం ఉంది. యోగా శిక్షకురాలిని కూడా. గతంలో చాలా రకాల సాహసక్రీడల్లో పాల్గొన్నా. ఇవన్నీ ఇందులో పాల్గొనడానికి అర్హతను సాధించిపెట్టి, గిన్నిస్ రికార్డులో చోటునూ అందించాయి. అని వివరించారు స్తుతి భక్షి. ఈ హాఫ్ మారథాన్‌ను లద్ధాఖ్ అడ్వెంచర్ స్పోర్ట్స్ ఫౌండేషన్, అటానమస్ హిల్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ సంయుక్తంగా నిర్వహించగా, ఇండియన్ ఆర్మీ, ఇండో టిబెటన్ బోర్డర్ పోలీసు విభాగాలు నేతృత్వం వహించాయి. ❑

# లక్షల మంది చిన్నారులకు చేయూతగా..

**పండంటి మగబిడ్డకు కన్నప్పుడు ఆమె సంతోషానికి అవధుల్లేవు. అంతలోనే ఆ చిన్నారికి మూర్ఛవ్యాధి ఉందని తెలియడంతో తల్లిగా కుంగిపోయింది. ఆ అనారోగ్యంతో తన బిడ్డ పడుతున్న వేదన ఆమెను అల్లాడిపోయేలా చేసింది. ఈ వ్యాధి రాకముందే గుర్తించగలిగితే కొంతైనా ఉపశమన ఉంటుందనే ఆలోచన ఆమెను ఆవిష్కరణవైపు నడిపించింది. కొడుకు కోసం ఆ తల్లి శాస్త్రవేత్తలా ఆలోచించి, కనిపెట్టిన పరికరం ఇప్పుడు మరెందరో చిన్నారులకు ఉపయోగకరంగా మారింది.**



ఇంజినీరింగ్ చదివి ఐటిలో స్థిరపడ్డారు బెంగళూరుకు చెందిన బోర్తాకూర్. వివాహం తర్వాత తొలికాన్పుగా మగబిడ్డ పుట్టాడని తెలియగానే ఆ కుటుంబమంతా సంతోషంలో మునిగిపోయింది. కానీ వారి ఆనందం కొన్ని నెలల్లోనే ఆవిరైపోయింది. పిల్లాడికి మూర్ఛవ్యాధి మొదలైంది. రోజురోజుకీ అది పెరగడమే కాకుండా, చికిత్సతో మాత్రమే ఆ చిన్నారి సాధారణస్థితికి చేరుకొనేవాడు. మూడేళ్లపాటు బాబును చేతుల్లో వేసుకొని ఆసుపత్రుల చుట్టూ తిరిగాం అంటారు బోర్తాకూర్. కొన్నిసార్లు ఎక్కువగా ప్రభావితమయ్యేవాడు. వైద్యసాయం ఆలస్యమైతే, ప్రమాదకర స్థాయికి చేరుకొనేవాడు. మూర్ఛ వస్తున్నట్లు ముందుగానే తెలుసుకుంటే, సమయానికి చికిత్స త్వరగా అందించొచ్చు కదా అనిపించేది. దీన్నుంచి బాబును పూర్తిగా బయటకు తీసుకురాలేక పోయినా, కనీసం వ్యాధి రాకముందు గుర్తించే వీలుందా అని ఆలోచించేదాన్ని. దీనికి సంబంధించి ఏవైనా పరికరాలున్నాయేమో ఆరా తీశా. అప్పటివరకు ఎవరూ ఈ దిశగా ఆవిష్కరణలు చేయలేదు. దీంతో నేనే ప్రయత్నించాలనుకున్నా. నా కొడుకు ఒక్కడి కోసమే కాదు. నాలాంటి తల్లుల బాధను తగ్గించానుకున్నా. ఈ అనారోగ్యానికి సంబంధించిన జర్నల్స్, నరాలకి సంబంధించిన మెడికల్ బుక్స్ చదవడం మొదలుపెట్టా. ఇంజినీరింగ్‌లో ఎలక్ట్రానిక్స్ చదవడంతో కొంత అవగాహన ఉంది. వీటన్నింటినీ క్రోడీకరించి మెదడు పనితీరును ముందుగానే గుర్తిస్తే, వచ్చే సమస్యను ముందస్తుగా తెలుసుకోవచ్చు అనుకున్నా. రెండేళ్లపాటు పలురకాల పరిశోధనలు చేపట్టా. పలువురు నిపుణులనూ కలుసుకొని సందేహాలను తెలుసుకొనేదాన్ని. అలా 'టీజే' పరికరాన్ని రూపొందించగలిగా. ఇది మన చేతికి ధరించేలా బయోమెడికల్ రింగ్‌లా ఉంటుంది. దీనికి సెన్సార్స్ అమర్చి ఉంటాయి. దీన్ని రోగి చేతికి తొడిగితే చాలు. రోగి రక్తపోటు, పల్స్ రేటులో కలిగే మార్పులకు ఇది స్పందిస్తుంది. మెదడు కార్యకలాపాలు, కీలక గుర్తులు, శారీరక శ్రమ, ఒత్తిడి, నిద్రావేళలన్నింటినీ ఈ పరికరం ట్రాక్ చేస్తుంటుంది. మూర్ఛవ్యాధిని ముందుగానే గుర్తించి, తక్షణం సంకేతాలను అందిస్తుంది. వెంటనే వైద్యులు తగిన చికిత్స అందించి రోగి ప్రమాదపుటంచులకు చేరకుండా కాపాడొచ్చు. ఈ పరికరం క్లినికల్ ట్రయల్స్‌లో సత్ఫలితాలను అందించడంతో దీన్ని అందరికీ అందుబాటులోకి తేవడానికి 2016 'టెర్రాబ్లూ ఎక్స్‌టీ' సంస్థను ప్రారంభించా' అని వివరించే ఈమె రూపొందించిన పరికరానికి 'వుమెన్ ట్రాన్స్‌ఫార్మింగ్ ఇండియా అవార్డ్స్' వంటి పురస్కారాలెన్నో అందాయి. ప్రపంచవ్యాప్తంగా లక్షలాదిమంది చిన్నారులకు ఇది చేయూతగా నిలుస్తోంది. ❑



# వేసవిలో మెరుపు తగ్గనీయొద్దు !



**వేసవి మొదలైంది. వేడి ప్రభావానికి చర్మం మెరుపు కోల్పోతుందన్న బెంగ మనకి! దాని ప్రభావం నుంచి చర్మాన్ని కాపాడుకోవాలంటే ఈ చిట్కాలు పాటించాల్సిందే.**

- వేడితాపం నుంచి ఉపశమనానికి చల్లటి నీటితో స్నానం చేయాలనుంటుంది కదా! అలా ఎంతసేపైనా గడిపేయొచ్చు అనీ అనిపిస్తుంది. కానీ అది చర్మానికి అంత మంచిది కాదు. తేమంతా కోల్పోయే ప్రమాదం, గోరువెచ్చని నీటితోనే స్నానం చేయండి. త్వరగా ముగించాలి కూడా.
- మిస్ట్‌లను తెచ్చేసుకోండి. స్నానమయ్యాక.. క్రీముల రాసే ముందు దీన్ని స్ప్రే చేసుకోండి. చర్మంలోని పిహెచ్ స్థాయులను సమన్వయం చేయడమే కాదు ముఖానికి తాజాదనం ఇస్తుంది. అలసిపోయినట్టు అనిపించినా మేకప్ మీద దీన్ని చల్లుకున్నా ప్రయోజనం ఉంటుంది.
- బయట అడుగు పెడుతోంటే సన్‌స్క్రీన్ ఎస్‌పిఎఫ్ 50ది రాసుకోవడం తప్పనిసరి. ఎక్కువసేపు ఎండలో గడపాల్సి వస్తే వెంట తీసుకెళ్లండి. ప్రతి రెండు గంటలకోసారి రాసుకుంటూ ఉంటే పిగ్మెంటేషన్ సమస్య ఉండదు.
- సాయంత్రం వేళల్లో పసుపు, శనగపిండి పాలతో కలిపి రాయడమో. కలబందను ఐస్‌ట్రేలో గడ్డకటించి ముఖానికి రుద్దడమో చేయండి. ముఖం మెరుపు కోల్పోదు. యాక్నే సమస్యలున్న వారికీ ఉపశమనం.
- యూవి కిరణాలు మెరుపును తగ్గేలా చేయడమే కాదు చర్మం కమలడం, ట్యాన్, వృద్ధాప్య ఛాయలతోపాటు చర్మ క్యాన్సర్లకీ దారి తీస్తాయి. పొడవు చేతులున్న కాటన్ వస్త్రాలు, స్కార్ఫ్ లేదా టోపీ తప్పనిసరిగా ధరించండి. వీటతోపాటు ఆరోగ్యకరమైన ఆహారం, ద్రవపదార్థాలు, పండ్ల రసాలకి ప్రాధాన్యమిస్తే చర్మ ఆరోగ్యాన్ని సంరక్షించినట్టే. ❑

# కొబ్బరి వడలు



రుచికరమైన కొబ్బరి వడల కు **కావలసి నవి :** కొబ్బరి కోరు-అర కప్పు, బియ్యం-1 కప్పు, (నాలుగు లేదా ఐదు గంటలు నానబెట్టాలి) జీలకర్ర-1 టీ స్పూన్, బియ్యపిపండి-1/3 కప్పు, ఉప్పు-తగినంత, నూనె-దీప్ ఫ్రైకి సరిపడా.

**తయారీ :** ముందుగా మిక్సీ బౌల్‌లో నానబెట్టిన బియ్యం, జీలకర్ర వేసుకుని మిక్సీ పట్టుకోవాలి. అనంతరం అందులో కొబ్బరికోరు, ఉప్పు వేసుకుని.. ఈ సారి బాగా మెత్తగా మిక్సీ పట్టుకోవాలి. ఆ మిశ్రమాన్ని ఒక బౌల్లోకి తీసుకుని.. దానిలో బియ్యప్పిండి వేసుకుని బాగా కలిపి ముద్దలా చేసుకోవాలి. అనంతరం ఒక అరటి ఆకుపైన లేదా మందంగా ఉండే ప్లాస్టిక్ కవర్ మీద చిన్న చిన్న ఉండల్ని అప్పడాల్లా ఒత్తుకుని.. కాగుతున్న నూనెలో దోరగా వేయించుకోవాలి. ఇవి నూనెలో పడగానే పూరీల్లా పొంగుతాయి. వేడి వేడిగా తింటే భలే రుచిగా ఉంటాయి.

## చెలి చిట్కా

ఆమ్లెట్ పొంగినట్టు రావాలంటే.. చిటికెడు పంచదార లేదా మొక్కజొన్న పిండి కలపండి.



# ఇలా తిందాం.. చురుగ్గా ఉందాం !

**శరీరంలో జీవక్రియలు మెరుగ్గా జరగకపోతే మహిళల దైనందిన జీవితంలో పలురకాల అనారోగ్యాఎదురయ్యే ప్రమాదం ఉందంటున్నారు నిపుణులు. రోజూవారీ తీసుకునే ఆహారంలో జాగ్రత్తలు పాటిస్తే ఈ సమస్యను అరికట్టొచ్చని చెబుతున్నారు.**

ఇంటిల్లపాదికీ ఆహారాన్ని అందించి సమయా భావంతో చాలామంతి ఉద్యోగినుతోసహా గృహిణులు ఆహారం తీసుకోవడంలో అలక్ష్యాన్ని ప్రదర్శిస్తారు. తీసుకున్న ఆహారంలో సరైన పోషకాలున్నాయో లేదో పట్టించుకోరు. దీనివల్ల జీవక్రియల్లో పెనుమార్పులు సంభవిస్తాయి. మధుమేహం. హృద్రోగాలు, అధిక బరువు వంటివి ఎదురవుతాయి. పని ఒత్తిడి ఉన్నా.. ఆరోగ్యకరమైన ఆహారపుటలవాట్లను అలవరుచుకోవడం మంచిదంటున్నారు నిపుణులు.



**ఆహారంలో..** శరీరానికి ఆహారంద్వారా కెలోరీలు, ప్రొటీన్లు, ఖనిజ లవణాలు, విటమిన్లు తదితర పోషకాలను ప్రతిరోజూ అందేలా చేయాలి. తాజా పండ్లు, కూరగాయలుసహా, గింజ ధాన్యాలు ఆకుకూరలను తీసుకోవాలి. పోషకాలెక్కువగా, సోడియం,చక్కె, చెడు కొలెస్ట్రాల్ తక్కువగా ఉండేలా ఆహారాన్ని తీసుకోవాలి. అలాగే కెలోరీలు తక్కువగా, ఖనిజ లవణాలు, విటమిన్లు పుష్కలంగా ఉండేవాటిని ఎంచుకుంటే మంచిది.

**తప్పనిసరి..** గుడ్లు, చికెన్, పాల ఉత్పత్తులు వంటివి ఆహారంలో ఉండేలా జాగ్రత్త పడాలి. ముఖ్యంగా కోడి గుడ్డులోని తెల్లసొన జీవక్రియల రేటును పెంపొందిస్తుంది. ఉదయాన్నే తెల్లసొనతో మిరియాలపొడి కలిపి వేసే ఆమ్లెట్‌లోని అమినోయాసిడ్స్, కాప్సైసిన్ రోజంతా జీవక్రియలను వేగవంతం చేస్తాయి. హార్మోన్ల అసమతుల్యతను అదుపులో ఉంచుతాయి. గ్రీన్‌టీలోని బయో యాక్టివ్ పదార్థాలైన కెఫైన్ వంటివి జీవక్రియల రేటును పెంచుతాయి. అధిక బరువును తగ్గించడానికి దోహదపడతాయి. వీటితోపాటు నెయ్యిసహా ప్రొబయాటిక్స్ మంచి బ్యాక్టీరియా పుష్కలంగా ఉండే పాలు, పెరుగును ఆహారంలో చేర్చుకోవడం మంచిది.

**సమయానికి ...** ఉపవాసం పేరుతో రోజంతా ఆహారం తీసుకోకపోవడంతో జీవక్రియలు ప్రభావితమవుతాయి. కనీసం అయిదుగంటల్లోపు ఆహారాన్ని తీసుకోవాలి. రోజుకి కనీసం ఏడు గ్లాసుల నీళ్లు తాగాలి. డీహైడ్రేషన్‌కు గురైతే జీవక్రియల రేటు తగ్గుతుంది. అలాగే రోజుకి ఏడు గంటల నిద్ర అత్యవసరం. ❑



ఇంటి పనులు, ఆఫీస్ పనులు.. ఈ తరం దంపతుల మధ్య దూరం పెరగడానికి ఇవీ ఓ రకంగా కారణమే! అందుకే ఆఫీస్ పనులు పక్కన పెట్టినా ఇంటి పనుల్ని కలిసి పంచుకుంటే కొంతవరకు ఫలితం ఉంటుందని చెబుతున్నారు నిపుణులు. ఇవనే కాదు.. పిల్లల వల్ల కూడా ఒకరి కోసం ఒకరు సమయం కేటాయించలేక పోతున్నామన్నది చాలామంది దంపతులు చెబుతోన్న మాట! అలాగని పిల్లల్నీ వద్దనుకోలేం.. ఎందుకంటే వాళ్లూ మన జీవితంలో అంతర్భాగమే! అయితే దీనికి ఒకే ఒక్క మార్గం ఉందంటున్నారు నిపుణులు. ఎలాగైతే పిల్లలకు జన్మనివ్వడంలో ఆలుమగల బాధ్యత సమానంగా ఉంటుందో.. పిల్లల్ని పెంచి పెద్ద చేసే బాధ్యతనూ కలిసి

# ఇలా ఉంటే బంధం బోర్ కొట్టదు !



పంచుకున్నప్పుడే ఒక్కరి పైనే పూర్తి భారం పడకుండా ఉంటుంది. తద్వారా అటు సమయమైన మిగులుతుంది. ఇటు పిల్లలకు మీకు మధ్య అనుబంధం రెట్టింపవుతుంది. ఇక ఈ దొరకిన సమయాన్ని దంపతులిద్దరూ వినియోగించుకోగలిగితే సంసారంలో కలతలకు చోటే ఉండదు.

**నిత్యనూతనం చేసుకోవాలి....** వివాహ బంధం శాశ్వతమైంది అయితే ఈ కాలంలో చాలామంది దంపతులు దీని విలువ తెలుసుకోలేక, లేదంటే డబ్బు మోజులో పడిపోవడం వల్ల, వివాహేతర సంబంధాలకు ఆకర్షితులు కావడం వల్ల పాశ్చాత్య పోకడల ప్రభావం మూలంగా.. ఇలా కారణమేదైనా నూరేళ్ల అనుబంధాన్ని మధ్యలోనే తెంచుకుంటున్నారు. ఈ అనుబంధం మాకు బోర్ కొట్టేసింది. అని సింపుల్‌గా చెప్పేస్తున్నారు. నిజానికి మన వివాహ వ్యవస్థకు, సంస్కృతీ సంప్రదాయాలకు పూర్తి విరుద్ధమిది? మరి, ఇలాంటి పవిత్ర బంధాన్ని మధ్యలోనే తెగతెంపులు చేసుకోకుండా, ఈ క్రమంలో వచ్చిన పొరపచ్చాల్ని దూరం చేసుకోవాలంటే.. దంపతులిద్దరూ ఒకరి లక్ష్యాలు, కోరికలు, ప్రాధమ్యాలు, పరిస్థితుల్ని మరొకరు అర్థం చేసుకుంటూ, అన్ని విషయాల్లో ఒకరికొకరు మద్దతు తెలుపుకుంటూ ముందుకు సాగడం మంచిదంటున్నారు నిపుణులు. వీటితో పాటు రొమాన్స్ శృంగారం కూడా అనుబంధాన్ని నిత్యనూతనం చేయడంలో కీలకపాత్ర పోషిస్తాయి. ఇదే విధంగా ఈ కాలపు దంపతుల్లో పొరపచ్చాలు రావడానికి స్వార్థం కూడా ఓ కారణమే! కాబట్టి దాన్ని పక్కన పెట్టి ఎలాంటి ప్రతికూల పరిస్థితులొచ్చిన కలిసే ఎదుర్కోవడం, సమస్యల్నీ కలిసే పరిష్కరించుకోవడం వల్ల ఇద్దరి మధ్యా దగ్గరితనం పెరుగుతుంది. దాంపత్య బంధాన్ని పటిష్టం చేయడంలో ఇదీ కీలకమే. ❑

# మునగాకుతో తల్లిపాల వృద్ధి

**ప్రొటీన్లూ, విటమిన్‌లూ.. ఇతర పోషకాలు ఖరీదైన ఆహారం లో మాత్రమే ఉంటాయనుకోవడం పొరబాటు. అందుబాటులో ఉండే కూరగాయలూ, ఆకుకూరల్లోనూ పుష్కలంగాలభిస్తాయి. అలాంటివాటిల్లో మునగ ప్రత్యేకమైనది.** మరిదాని గురించి తెలుసుకుందామా..

- మునగలో క్యాల్షియం, ఐరన్‌లతో పాటు ఇతర ఆరోగ్యకరమైన ప్రొటీన్‌లు, విలువైన ఖనిజాలు అధికమోతాదులో లభిస్తాయి. ఇవి ఎముక బలాన్ని పెంచుతాయి. ముఖ్యంగా మహిళల్లో ఆస్టియో పోరోసిస్ సమస్య రాకుండా కాపాడుగలవు.
- వీటి గింజలకూ రక్త శుద్ధికి తోడ్పడే లక్షణాలు ఉన్నాయి. మధుమేహ బాధితులు మునగాకు తింటే రక్తంలోని గ్లూకోజ్ నిల్వలు నియంత్రణలో ఉంటాయి.
- మునగలోని విటమిన్ సి వ్యాధి నిరోధక శక్తిని మెరుగుపరుస్తుంది. నెలసరి సమయంలో వచ్చే నొప్పులు అదుపులో ఉంటాయి.
- శ్వాసకోశ ఇబ్బందులతో బాధపడేవారికి చక్కని ఔషధం మునగ, శరీర వ్యర్థాలను బయటకు పంపించే శక్తి ఇందులోని పోషకాలకు ఉంది. ప్రసవ ఇబ్బందుల్ని తగ్గించగలవు. తల్లిపాలను వృద్ధి చేయగలవు. ❑

# నిత్యం ఫిట్‌గా ఉండాలంటే..

కొంతమంది అమ్మాయిలు బరువు ఉండాల్సిన దానికన్నా ఎక్కువ. తగ్గాలని వ్యాయామాలు చేయడం మొదలుపెట్టి, వారానికే మానేస్తుంటుంది. సన్నబడలేకపోతున్నానంటూ.. వేదనకు గురవుతుంది. అలాకాకుండా నిత్య ఫిట్‌గా ఉండాలంటే పాటించాల్సిన నియమాలను నిపుణులు చెప్పుకొస్తున్నారిలా.



మొదలు పెట్టేముందు కష్టపడొద్దు. ముందు వారానికోరోజు వ్యాయా మాల కోసం కేటాయించుకోవాలి. ప్రారంభంలోనే రోజూ కష్టపడటా నికి సిద్ధపడితే, నాలుగురోజులకే కండరాలు అలసి, ఒళ్లు నొప్పులు మొదలవుతాయి. వ్యాయామాలపై ఆసక్తి దూరమవుతుంది. దీంతో మొదటికే మోసం వచ్చే ప్రమాదం. అందుకే ముందుగా తక్కువ సమయాని కేటాయించుకొని క్రమేపీ పెంచుకుంటూ వెళ్లాలి. అప్పుడ శరీరం, మనసూ రెండూ వ్యాయామాలకు అలవాటుపడతాయి.

**రోజూవారీ...** తర్వాత రెండు లేదా మూడుసార్లకు మార్చాలి. అలాగని పరుగు, నడక, ఫిట్‌నెస్ వ్యాయామాలంటూ అన్నీ ఒకేరోజు చేయొద్దు రోజుకొకటి కేటాయించుకోవాలి. ప్రతిరోజూ జీవనశైలిలో వ్యాయామాలనూ భాగం చేసుకోవాలి. ఆ రోజు పరుగు లేదా నడక. వీలుకాకపోతే ఇంట్లోనే పదినిమిషాల పాటు వ్యాయామం. ఈ నియమం శరీరానికి క్రమశిక్షణ నేర్పుతుంది. ఆరోగ్యంగా నిపిస్తూ.. ఫిట్‌గా ఉండే ఫీలింగ్‌నిస్తుంది. అంతేకాదు.. రోజంతా ఉత్సాహంగా ఉండేలా మనసును మార్చేస్తుంది. ఇవన్నీ క్రమేపీ వ్యాయామంపై ఆసక్తిని పెంచి మనకు మనంగానే దీన్ని రోజూవారీ అలవాటుగా చేసుకొంటాం.

**వార్మ్అప్..** వర్కవుట్‌కు ముందు వార్మ్అప్ తప్పనిసరి. దీనివల్ల కండరాల అలసట, అనుకోని ప్రమాదాలు జరగడం వంటివి చోటు చేసుకోవు. దీంతో ఫిట్‌నెస్‌పై మరింత ఆసక్తి పెరుగుతుంది. అలాగే వర్కవుట్ పూర్తయిన వెంటనే చిన్నచిన్న స్ట్రెచ్‌లు ఒక్కోదాన్నీ అరనిమిషంపాటు చేయడం మంచిది దీంతో కండరాలన్నీ ఫ్రీ అవుతాయి. శరీరం యుధాస్థితికి వస్తుంది. అలసటగానూ అనిపించదు. ❑

# గోరోజన ఆవు పవిత్రమైనది..

ఒకసారి దేవతలు ఆకలితో బ్రహ్మ దగ్గరకు వెళ్లారు. వారికి తనివితీరేట్లు అమృతాన్నిచ్చాడు బ్రహ్మ. ఆ పరిమళాన్ని ఆఘ్రాణించిన కామధేనువుకు దూడలు పుట్టాయి. అవి ఆవులై హిమాలయాల్లో తిరుగాడుతుండేవి. ఆ ఆవుల వద్ద దూడలు పాలు తాగుతుండగా వాటి నోటి నుంచి పాలనురుగు గాలికి ఎగిరి తపస్సు చేసుకుంటున్న శివుడి తల మీద పడింది. ఆగ్రహించిన శివుడి మూడో కన్ను తెరుచుకుంది. అందులోంచి నిప్పులు వచ్చాయి. ఆ వేడికి అక్కడ గడ్డి వేస్తున్న ఆవుల శరీరం గోరోజన వర్ణంగా (గోధుమరంగు) మారింది. దూరంగా ఉన్న ఆవులన్నీ అది చూసి భయంతో పారిపోయాయి. ఈ సంగతి తెలుసుకున్న బ్రహ్మ 'దేవా! నువ్వు అమృతంతో తడిశావు. ఆవులకు ఎంగిలి లేదు. చంద్రుడు అమృతాన్ని ఇచ్చినట్టుగా ఆవులు పాలు ఇస్తాయి. వాటి దూడలు తాగిన పాలు కూడా పరిశుద్ధమైనవి. కనుక కోపాన్ని విడిచిపెట్టి గో జాతిని రక్షించు' అంటూ శివుణ్ని ప్రార్థించి, ఒక బలమైన ఎద్దును కానుకగా ఇచ్చాడు. శివుడు సంప్రీతుడై దాన్ని వాహనంగా చేసుకున్నాడు. తన ధ్వజం పైన కూడా ఆ సంకేతాన్ని పెట్టుకున్నాడు. అలా ఈశ్వరుడు వృషభ కేతనుడు, వృషభ వాహనుడు అయ్యాడు. గోవులు ఎక్కడైనా స్వేచ్ఛగా తిరగొచ్చు అన్నాడు. తన చూపుతో గోరోజన వర్ణం పొందిన గోవులు మరింత పవిత్రమైనవిగా మన్ననలందుకుంటాయని వరమిచ్చాడు. అందుకే కపిల గోవును దానమివ్వడం మరింత శ్రేష్ఠమంటారు. ❑



ఆధ్యాత్మికం

వార్త, రాజమహేంద్రవరం, సోమవారం 13, మార్చి 2023

# కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరించాలి

### ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు జీతాలు పెంచాలి

### కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు ప్రభుత్వ పథకాలు వర్తింపజేయాలి

### జెఏసి అమరావతి చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు

**సచివాలయం. మార్చి 12. ప్రభాతవార్త:** కాం ట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణ విషయంలో ప్రభుత్వాలు జాప్యం చేస్తూ కాలయాపన జరిగిందని, ఇప్పటికైనా కాంట్రాక్టు ఉద్యోగుల పరిస్థితిని ప్రభుత్వం పరిగణలోకి తీసుకొని ఆలస్యం చేయకుండా వెంటనే క్రమబద్ధీకరించాలని ఏపీ జేఏసీ అమరావతి చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం విజయవాడలోని ఏపీ రెవిన్యూ అసోసియేషన్ భవన్‌లో అన్ని ప్రభుత్వ శాఖల కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ ఉద్యోగ సంఘ ప్రతినిధుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిధిగా హాజరైన బొప్పరాజు మాట్లాడుతూ కాం ట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణ, ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు వేతనాలు పెంపు విషయాలపై ఇప్పటికే ప్రభుత్వానికి పలుమార్లు విన్నవించడం జరిగిందన్నారు. ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు సీనియార్టీ ప్రాతిపదికన వార్షిక ఇంక్రిమెంట్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరామన్నారు. బడ్జెట్‌తో సంబంధం లేకుండా ఆర్థికేతర అంశాలైన మహిళా కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు లీవులు, ఇతర సౌకర్యాల కల్పనపై ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తామన్నారు. 11వ పిఆర్సిలో ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు అధికారుల కమిటీ నిర్ణయించిన మేరకు వేతనాలు పెంచకపోగా కేవలం 23 శాతం పెంచడం బాధాకరమని, తక్షణమే ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు జీతాలు పెంచాలి డిమాండ్ చేశారు. ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన అప్కాస్ సంస్థ సేవలను విస్తృత పరిచి జిల్లా స్థాయిలో ఈపీఎఫ్, ఈఎస్ఐ సమస్యలను అక్కడే పరిష్కరించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. కాం ట్రాక్టు మరియు ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు ప్రభుత్వ పథకాలన్ని వర్తింపజేయాలని కోరారు. రెగ్యులర్ ఉద్యోగ నియామకాల్లో కాం ట్రాక్టు మరియు ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు వయస్సుతో సంబంధం లేకుండా తగిన ప్రాధాన్యత కల్పించాలని ప్రభుత్వాన్ని కోరుతూ సమావేశం తీర్మానించడమైనదన్నారు. ఉద్యోగుల సమస్యల పరి ష్కారానికి ఏపీ జేఏసీ అమరావతి చేస్తున్న నిరసన కార్యక్రమాల్లో కాం ట్రాక్టు మరియు ఔట్సోర్సింగ్ ఉద్యోగులందరు పాల్గొని సంఘీభావం తెలపాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఏపీ కాం ట్రాక్టు మరియు ఔట్సోర్సింగ్ ఉద్యోగుల జేఏసీ చైర్మన్ సుమన్, సెక్రటరీ జనరల్ భానుజీరావు, అన్నీ జిల్లాల కాం ట్రాక్టు ఔట్సోర్సింగ్ ఉద్యోగ సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్

## చైర్‌పర్సన్‌గా తన్నీరు సుధారాణి ఎన్నిక



చైర్‌పర్సన్‌గా ఎన్నికైన తన్నీరు సుధారాణికి నియామక పత్రం అందజేస్తున్న ఎన్నికల అధికారి, త్రిసభ్య కమిటి చైర్మన్ శ్రీనివాసరావు

**జగ్గయ్యపేట, మార్చి 12, ప్రభాతవార్త :** ఉమ్మడి జిల్లాల ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ (ఏపిపిఎస్ఏ) చైర్‌పర్సన్‌గా ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణానికి చెందిన తన్నీరు సుధారాణి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూజివీడు త్రివిధ స్కూల్‌లో జరిగిన సర్వసభ్య సమావేశంలో ఉమ్మడి జిల్లా, జిల్లాలవారీ నూతన కార్యవర్గాలను ఎన్నుకున్నారు. జగ్గయ్యపేట విజన్ విద్యాసంస్థల అధినేత్రి తన్నీరు సుధారాణి ఉమ్మడి జిల్లాల ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ చైర్‌పర్సన్‌గా ఎన్నికకాగా ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి వాటి పరిష్కారానికి కృషిచేస్తానన్నారు. తనను ఏకగ్రీవంగా ఎన్నుకోవటంపట్ల కృతజ్ఞతలు తెలిపారు. కాగా సమావేశంలో ఉమ్మడి జిల్లాల చైర్మన్ గొల్లపూడి మోహనరావు, కార్యదర్శి కుమార్, గౌరవ సలహాదారు ప్రవీణ్, ఎన్‌టిఆర్ జిల్లా ఉపాధ్యక్షులు భార్గవరాజు, జగ్గయ్యపేట డివిజన్ అధ్యక్షులు కె భరద్వాజ్ పలు విద్యాసంస్థల యాజమాన్య ప్రతినిధులు పాల్గొన్నారు.

# సిఐఎస్ఎఫ్ మరింత బలోపేతానికి చర్యలు

### ఉగ్రవాదం, వేర్పాటువాదాన్ని ఉక్కుపాదంతో అంతం చేస్తాం

### 54వ రైజింగ్‌డే వేడుకల్లో కేంద్ర హోంమంత్రి అమిత్‌షా

### అలరించిన పెరేడ్.. సిఐఎస్ఎఫ్ జవాన్ల సాహస విన్యాసాలు

**హైదరాబాద్, (శామీర్‌పేట్) మార్చి 12, ప్రభాతవార్త:** కేంద్ర పారామిలటరీ బలగంలో కీలకమైన కేంద్ర పారిశ్రామిక భద్రతా బలగం (సిఐఎస్ఎఫ్)ను మరింత బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకుంటామని, ఇదే సమయంలో ఉగ్రవాదం, వేర్పాటువాదాన్ని ఉక్కుపాదంతో అంతం చేస్తామని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షా తెలిపారు. వచ్చే పదేళ్లు అంతా డిజిటల్ యుగంగా వుండబోతున్న తరుణంలో ప్రభుత్వరంగ సంస్థల భద్రతలో కీలకంగా వుండే సిఐఎస్ఎఫ్‌ను టెక్నాలజీపరంగా మరింతగా ఆధునీకరిస్తామని ఆయన



చెప్పారు. నగర శివార్లలో హకీంపేట్‌లోని నిసా అకాడమిలో ఆదివారం ఉదయం జరిగిన సిఐఎస్ఎఫ్ 54వ రైజింగ్ డే వేడుకలకు అమిత్‌షా ముఖ్య అతిథిగా విచ్చేస్ సిబ్బంది నుంచి గౌరవవందనం స్వీకరించారు. ఇప్పటి వరకు ప్రతీయేటా మార్చి నెలలో దేశ రాజధాని ఢిల్లీలో జరిగే ఈ వేడుకలు తొలిసారిగా మరోచోట జరగడంపై అమిత్‌షా మాట్లాడుతూ మార్పులో భాగంగా హైదరాబాద్‌లో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. 1969లో కేవలం మూడు వేల మందితో ఏర్పాటైన ఈ విభాగం నేడు లక్షా 70 వేల మంది బలగంతో అతిపెద్ద పారా మిలటరీ బలగంగా వుంటూ కేంద్రంతోపాటు ఆయా రాష్ట్రాల్లో ప్రభుత్వరంగ సంస్థలు, విమానాశ్రయాల భద్రతను పర్యవేక్షిస్తున్నాయని ఆయన తెలిపారు. సిఐఎస్ఎఫ్ విభాగం ఆషామాషీ విభాగం కాదని దేశాభివృద్ధిలో భాగంగా వున్న ప్రభుత్వంరంగ సంస్థల భద్రతకు ప్రాణాలు సైతం అర్పిస్తుందని ఆయన అన్నారు. ఈ క్రమంలోనే సిఐఎస్ఎఫ్‌ను రాబోయే కాలంలో మరింత బలోపేతం చేయడంతోపాటు టెక్నాలజీపరంగా మరింత ఆధునీకరిస్తామని, అధునాతన డ్రోన్ టెక్నాలజీని సమకూరుస్తామని అమిత్‌షా తెలిపారు. దేశంలో అంతర్గత భద్రతలో పారామిలటరీ బలగాలు కీలక పాత్ర వహిస్తుండ గా ఇందులో సిఐఎస్ఎఫ్ కూడా ముఖ్య భూమిక వహిస్తుందని ఆయన వెల్లడించారు. సిఐఎస్ఎఫ్‌కు రాబోయే రోజుల్లో మంచి భవిష్యత్తు వుందని, మరింత ఉన్నత శిఖరాలను అధిరోహిస్తుందని ఆయన తెలిపారు. దేశం యావత్తూ సిఐఎస్ఎఫ్ సేవలను చూసి గర్వపడుతుందని అమిత్‌షా చెప్పారు. దేశ ఆర్థిక పురోగమనంలో సిఐఎస్ఎఫ్ పాత్ర ఎంతగానో వుందని ఆయన కొనియాడారు. ఉగ్రవాదం, వేర్పాటు వాదం విషయంలో గడచిన తొమ్మిదేళ్లుగా తమ సర్కారు అనుసరిస్తున్న విధానంలో ఎలాంటి మార్పు వుండబోదని ఆయన మరోసారి స్పష్టం చేశారు. దేశవ్యతిరేక కార్యకలాపాలను కఠినంగా అణచివేస్తామని ఆయన అన్నారు. ప్రధాని మోడీ నేతృత్వంలో దేశం అన్ని రంగాల్లో పురోగమిస్తోందని ఈ సందర్భంగా అమిత్‌షా తెలిపారు. జమ్మూకాశ్మీర్‌లో ఉగ్రవాద సంస్థల పీచమణచడంలో భద్రతా బలగాలు సఫలం అయ్యాయని, ఇందుకు అక్కడ అనుసరిస్తున్న కఠినమైన విధానాలు ఒక కారణంగా ఆయన తెలిపారు. దేశ భద్రత విషయంలో తమ ప్రభుత్వం రాజీపడే సమస్యేలేదని ఆయన స్పష్టం చేశారు. ఇదే సమయంలో దేశ అంతర్గత భద్రత విషయంలోనూ రాజీ పడబోమని ఆయన తెలిపారు. సిఐఎస్ఎఫ్ డిజి షీల్‌వర్ధన్‌సింగ్ మాట్లాడుతూ ఒకప్పుడు చిన్నపాటి యూనిట్‌గా వున్న సిఐఎస్ఎఫ్ నేడు అతిపెద్ద పారా మిలటరీ బలగంగా రూపొందిందని అన్నారు. ఇందుకు సిఐఎస్ఎఫ్‌లోని అన్నిస్థాయిల్లో వున్న అధికారులు, సిబ్బంది అందించిన సహకారం ముఖ్యమని ఆయన తెలిపారు. తమకు అప్పగించిన విధుల్లో సిఐఎస్ఎఫ్ బలగాలు ఏనాడు రాజీ పడకుండా పనిచేశాయని, ఇది నేటికీ కొనసాగుతోందని ఆయన తెలిపారు. కాగా సిఐఎస్ఎఫ్ రైజింగ్ డే సందర్భంగా హకీంపేట్‌లో ఆ బలగం సిబ్బంది నిర్వహించిన కవాతు ఆహూతులను అలరించడంతోపాటు అందరిని అలరించింది. ఈ సందర్భంగా సిఐఎస్ఎఫ్ సిబ్బంది నిర్వహించిన సాహస విన్యాసాలు కూడా ఆకట్టుకుంది. జాగిలాలతో కలిసి సిఐఎస్ఎఫ్ సిబ్బంది ఉగ్రవాదులను ఏరివేసేందుకు చేబట్టే ప్రత్యేక ఆపరేషన్ ఎలా వుంటుందో... చూపించిన తీరు అబ్బురపరిచింది. అత్యవసర పరిస్థితుల్లో ఎలా స్పందించాలనే దానిపైనా ఈ విభాగం సిబ్బంది నిర్వహించిన సాహస విన్యాసం ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో గవర్నర్ తమిళిసై, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు బండి సంజయ్, రాజ్యసభ సభ్యుడు డాక్టర్ లక్ష్మణ్, డిజిపి అంజనీకుమార్ సహా సిఐఎస్ఎఫ్ ఉన్నతాధికారులు పలువురు పాల్గొన్నారు.

# అక్రమ రవాణాపై ప్రత్యేక నిఘా

### - రామకుప్పం పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన అనంతపురం రేంజ్ డిఐజి

**చిత్తూరు, మార్చి 12 ప్రభాతవార్త:** రామకుప్పం మండలం అటవీ ప్రాంతంలో రాష్ట్ర సరిహద్దులో వుండటంతో ఇక్కడ జరిగే అక్రమ రవాణాపై పోలీసులు ప్రత్యేక నిఘా వుంచి అక్రమ రవాణా అడ్డుకట్ట వేయడానికి చర్యలు తీసుకోవాలని అనంతపురం రేంజ్ డిఐజి రవిప్రకాష్ ఆదేశించారు. రామకుప్పం పోలీస్ స్టేషన్‌ను ఆదివారం అనంతపురం రేంజ్ డిఐజి రవిప్రకాష్ ఆదివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డిఐజి స్టేషన్ నిర్వహణ, సిబ్బంది పనితీరు, విధుల నిర్వహణ, కేసుల దర్యాప్తు, స్టేషన్ కేసు డైరీ, విలేజ్ రోస్టర్, క్రైమ్ రికార్డు తదితరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా డిఐజి మాట్లాడుతూ రామకుప్పం మండల పరిధిలో ఎక్కువ శాతం అటవీ ప్రాంతం వుండటంతో ఇక్కడ స్మగ్లింగ్‌కు అవకాశం వుందని దీనిపై గట్టి నిఘా వుంచాలని పోలీసులను ఆదేశించారు. అలాగే రోడ్డు ప్రమాదాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని, బాడీలీ ఆఫెన్స్‌పై విలేజ్ పోలీసు అధికారులు, మహిళా పోలీసులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఈ సందర్భంగా ఆయన రామకుప్పం ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రంను తనిఖీ చేసి పోలింగ్ పక్కా నిర్వహణకు చర్యలు చేపట్టాలని పోలీసులను ఆదేశించారు. ఈ తనిఖీల్లో పలమనేరు డిఎస్పీ సుధాకర్‌రెడ్డి, పలమనేరు రూరల్ ఇన్స్‌పెక్టర్ రియాజ్ అహ్మద్‌లు పాల్గొన్నారు.



# ఇడి పబ్లిక్ ప్రాసిక్యూటర్ నితేశ్‌రాణా రాజీనామా

### ఢిల్లీ లిక్కర్‌స్కాం కేసులో స్పెషల్ పిపిగా రాణా

**న్యూఢిల్లీ, మార్చి 12:** ఢిల్లీ లిక్కర్ స్కాంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఇడి) తరఫున ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా పని చేస్తున్న నితేశ్‌రాణా తన పదవికి రాజీనామా చేశారు. వ్యక్తిగత కారణాలతోనే తాను రాజీనామా చేస్తున్నానని తెలిపారు. 2015 నుంచి ఇడికి స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా నితేశ్ పని చేశారు. కేంద్ర మాజీమంత్రి చిదంబరం, కాంగ్రెస్ నేత డికె శివకుమార్, ఆర్‌జెడి అధినేత లాలూప్రసాద్‌యాదవ్, టిఎంసి నేత అభిషేక్ బెనర్జి కేసులలోనూ ఇడి తరఫున నితేశ్ వాదించారు. లష్కరే తోయిబా, హిజ్బుల్ ముజాహిదీన్, ఇస్లామిక్ ఉగ్రవాదులు హాఫీజ్ సయీద్. సయ్యద్ సలావుద్దీన్‌లాంటివారి కేసుల్లోనూ నితేశ్ ఇడి తరఫున పని చేశారు. ఎయిర్ ఇండియా స్కాం, విజయ్‌మాల్యా, నీరవ్‌మోడీ కేసుల్లోనూ నితేశ్ ఇడి తరఫున పని చేశారు. ఫోర్బ్స్ మ్యాగజైన్ లీగల్ పవర్ లిస్ట్ ఆఫ్ 2020లో నితేశ్‌కు చోటు దక్కింది. ఇడి తరఫున యుకె కోర్టులోనూ మనీలాండరింగ్ కేసుల్లో నితేశ్ వాదించారు.

# ఓటర్లకు భారీగా డబ్బు పంపిణీ

### అందరి దృష్టి ఉపాధ్యాయ స్థానాలపైనే

### పోలింగ్‌పై సర్వత్రా ఉత్కంఠ

**కడప, మార్చి 12 ప్రభాతవార్త బ్యూరో :** నేడు జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికలపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. రాష్ట్ర వ్యాప్తంగా రెండు ఉపాధ్యాయ, మూడు పట్టభద్రుల శాసన మండలి స్థానాలకు సోమవారం ఎన్నికలు జరగనున్నాయి. ముఖ్యంగా రాయలసీమ ఉమ్మడి జిల్లాలో జరిగే రెండు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానాలపైనే అందరి దృష్టి కేంద్రీకృతమైంది. సీమలో జరిగే ఎన్నికలు కావడంతో ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహన్ రెడ్డికి సవాల్‌గా మారాయి. గత సార్వత్రిక శాసన సభ ఎన్నికల తర్వాత రాష్ట్రంలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలు అధికార పార్టీకి ఏకపక్ష ఫలితాలను ఇచ్చాయి. దీంతో ఈ ఎన్నికల్లో కూడా విజయకేతనం ఎగురవేసి ప్రజల్లో ప్రభుత్వానికి ఆదరణ తగ్గలేదని నిరూపించాలని వైసిపి నేతలు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. ఇప్పటికే ఆ పార్టీ మద్దతు దారుల విజయం కోసం మంత్రులు, ఎమ్మెల్యేలు జోరుగా ప్రచారం చేయడంతో పాటు ఓటర్ల మద్దతును కూడగట్టేందుకు చేయని ప్రయత్నం లేదు. ప్రచారం నుంచి పోలింగ్ దాకా ఒక ఎత్తు అయితే పోలింగ్ రోజు పోల్ మేనేజ్‌మెంట్ ఇందుకు భిన్నంగా ఉంటుంది. ఏ ఎన్నికల్లో అయినా అధికార పార్టీకి పోలింగ్ రోజు కొన్ని అనుకూల పరిస్థితులు ఉండడం సహజం. అందువల్ల నేడు జరిగే పోలింగ్‌పై ఆ పార్టీ నేతలు ప్రత్యేక దృష్టి సారించారు. పశ్చిమ రాయలసీమ (కడప, కర్నూలు, అనంతపురం) ఉపాధ్యాయ స్థానానికి వైసిపి తరపున కడపకు చెందిన యం.వి. రామచంద్రారెడ్డి పోటీ చేస్తుండగా, పిడిఎఫ్ (ప్రోగ్రెసివ్ డెమోక్రటిక్ ఫ్రంట్) తరపున సిట్టింగ్ ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి భరిలో ఉండగా స్వతంత్ర్య అభ్యర్థిగా ఒంటేరు శ్రీనివాసుల రెడ్డి రెండవ సారి తన అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు. మరికొంత పోటీలో ఉన్నప్పటికి త్రిముఖ పోరు నెలకొంది. మొదట్లో ఒంటేరు శ్రీనివాసుల రెడ్డికి తెలుగుదేశం పార్టీ మద్దతునిచ్చింది. అయితే వామపక్ష పార్టీతో కుదిరిన అవగాహన కారణంగా పిడిఎఫ్ అభ్యర్థులకు తెలుగుదేశం తమ మద్దతు ప్రకటించింది. అదే విధంగా తూర్పు రాయలసీమ ఉపాధ్యాయ స్థానం నుంచి అధికార పార్టీ మద్దతుతో చంద్రశేఖర్ రెడ్డి పోటీలో ఉండగా పిడిఎఫ్ భలపరుస్తున్న బాబు రెడ్డికి టిడిపి మద్దతునిస్తోంది. స్వతంత్ర్య అభ్యర్థి రమణారెడ్డికి మొదట్లో టిడిపి మద్దతు నివ్వగా మారిన రాజకీయ సమీకరణలో భాగంగా పిడిఎఫ్ అభ్యర్థికి మద్దతు నిస్తున్నారు. ఇక్కడ మాత్రం వైసిపి, పిడిఎఫ్ అభ్యర్థుల మధ్యే పోటీ నువ్వా.. నేనా.. అన్నట్లుగా ఉంది. తూర్పు టీచర్స్ నియోజకవర్గ పరిధిలో 27,694 మంది ఓటర్లు ఉన్నారు. అదే విధంగా పశ్చిమ రాయలసీమ నియోజకవర్గ పరిధిలో 28,146 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో 19,412 మంది ప్రభుత్వ ఉద్యోగులు కాగా 8,714 మంది ప్రైవేటు పాఠశాలల ఉద్యోగులు ఉన్నారు. దీంతో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు రసవత్తరంగా మారాయి. పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో వెన్నపూస రవీంద్రారెడ్డి పోటీలో ఉండగా నాగరాజును పిడిఎఫ్, తెలుగుదేశం బలపరుస్తోంది. ఇక్కడ వీరిరువురు మధ్య ప్రధాన పోటీ నెలకొంది. ఉత్తరాంధ్ర పట్టభద్రుల స్థానం నుండి టిడిపి తరపున వేపాడ చిరంజీవ రావు పోటీ చేస్తుండగా సీతం రాజు సుధాకర్‌ను వైసిపి భరిలో దింపింది. తూర్పు రాయలసీమ పట్టభద్రుల స్థానంలో అధికార పార్టీ తరపున చంద్రశేఖర్ రెడ్డి, టిడిపి తరపున శ్రీకాంత్‌లు భరిలో ఉన్నారు. ఉపాధ్యాయ సంఘాలు ప్రతిపక్ష పార్టీలతో కలసి అధికార పార్టీ ఎన్నికల్లో నిలిపిన అభ్యర్థులను ఎలాగైనా ఓడించాలని తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. తమపై కక్షసాధింపు దోరణిలో వ్యవహరిస్తున్న అధికార పార్టీకి ఈ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని ఉపాధ్యాయులు సంఘటితంగా ప్రయత్నిస్తున్నారు. అయితే అధికార పార్టీ బలపరుస్తున్న అభ్యర్థుల నుండి డబ్బులు, నజరానాలు చాలా మంది ఉపాధ్యాయులు తీసుకున్నారు. దీంతో వారు ఎటువైపు మొగ్గుచూపుతారనే ఆందోళన ప్రతిపక్షపార్టీ బలపరుస్తున్న అభ్యర్థుల్లో నెలకొంది. అంతేగాక ప్రభుత్వ వ్యతిరేక ఓట్లు చీలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు ఆ పార్టీ క్యాడర్‌కు దిశా నిర్దేశం చేశారు. తమ పార్టీ బలపరుస్తున్న అభ్యర్థులకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి పిడిఎఫ్ తరపున బరిలో ఉన్న వారికి రెండవ ప్రాధాన్యత ఓటు వేయాలని ఆయన సూచించారు. అదే విధంగా మొదటి ప్రాధాన్యత ఓటు పిడిఎఫ్ అభ్యర్థులకు వేస్తే రెండవ ఓటు టిడిపి వారికి వేసే విధంగా వామపక్ష నేతలతో టిడిపి ఇప్పటికే ఒక అవగాహనకు వచ్చింది.

# విచ్చలవిడిగా డబ్బులు పంచిన వైఎస్సార్సీ నాయకులు

### - చోద్యం చూస్తున్న పోలీసులు - సిపిఎం నాయకుడు కందారపు మురళి మండిపాటు

**తిరుపతి ప్రెస్‌క్లబ్,మార్చి 12 ప్రభాతవార్త:** ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా స్థానిక యశోదనగర్‌లో వైసిపి నాయకులు చైతన్య,అరుణ్‌లు విచ్చలవిడిగా ఓటర్లకు డబ్బులు పంచారని సిపిఎం నాయకుడు కందారపు మురళి మండిపడ్డారు.ఆదివారం వీరు వాలంటీర్లతో కలిసి డబ్బులు పంచుతుండగా సిపిఎం కార్యకర్తలు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకుని పోలీసులకు అప్పచెప్పారు. అయితే పోలీసులు వీరిని దర్జాగా విడిచిపెట్టారు.దీనికి నిసరసనగా సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా మీడియాతో కందారపు మురళి మాట్లాడుతూ..ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలనే దురాలోచనతో వైసిపి విచ్చలవిడిగా తప్పులకు పాల్పడుతోందన్నారు. ఇందులో భాగంగానే ఇంటింటికీ డబ్బులు పంచే కార్యక్రమమన్నారు.డబ్బులు పంచుతున్న వారిని పట్టుకుని తాము పోలీసులకు అప్పచెప్పినా,వారి సమక్షంలోనే వారు దర్జాగా వెళ్లిపోవడం,అధికారులు సైతం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం దారుణమన్నారు.వారు పంచుతున్న కరపత్రాలు,బ్యాలెట్ పేపర్లు,వీడియోలు,ఫోటోలను కలెక్టర్‌కు పంపడం జరిగిందన్నారు.వాలంటీర్లను పక్కన పెట్టుకుని ఎవరు ఓటర్లో తెలుసుకుని వారి వద్దకు వెళ్లి నిర్భయంగా డబ్బులు పంచడం ఏ రకమైన ప్రజాస్వామ్యమో తమకు అర్థం కావడం లేదన్నారు.తిరుపతిలో విచ్చలవిడిగా దొంగ ఓట్ల కార్యక్రమం,డబ్బులు పంచే కార్యక్రమంపై ఎన్నికల సంఘం చర్యలు తీసుకోవాలని కోరారు.



# సార్వత్రిక ఎన్నికలను తలపించిన ప్రచారం

### పోటీలో 22 మంది పట్టభద్రులు, 8మంది - ఉపాధ్యాయ నేతలు - ఓటుకు నోటు ఖరీదు 5వేలు

**నెల్లూరు జిల్లా (కందుకూరు),మార్చి12,ప్రభాతవార్త** శాసనమండలి ఎన్నికలు సోమవారం ఉదయం 8:30గంటలకు ప్రారంభం కానున్నది .ఇందుకోసం మూడు జిల్లాలఎన్నికల అధికారులు సర్వం సిద్ధం చేశారు.తూర్పు రాయలసీమ ప్రాంతంలో ఉన్న చిత్తూరు,నెల్లూరు, ప్రకాశం జిల్లాల్లో నేడు ఎన్నికలు జరగనున్నాయి.ఇందుకు ఆయా జిల్లా కలెక్టర్లు,ఎన్నికల నిర్వహణ ప్రత్యేక అధికారులు ఓటర్లకోసం పూర్తి స్థాయిలో పోలింగ్ కేంద్రాలను ఏర్పాట్లు పూర్తిచేశారు.తూర్పు రాయలసీమ ఎమ్మెల్సీ ఎన్నికల కోసం 453 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు.అన్ని మండల కేంద్రాల్లో నేడు పోలింగ్ నిర్వహిస్తారు.ఉమ్మడి జిల్లాల్లో 3,81,181 మంది పట్టభద్రుల ఓటర్లు ఉన్నారు.ఇందులో పురుషులు 2,45,866మంది ఓటర్లు ఉండగా మహిళలు 1,35,284మంది ఓటు హక్కు ఉంది.ఇతరులకు కేవలం 31ఓట్లు మాత్రమే ఉన్నాయి.వీరికోసం మూడు జిల్లాల పరిధిలో 453కేంద్రాలను ఏర్పాటు చేశారు.17సహాయ కేంద్రాలను ఎన్నికల సంఘం ఏర్పాటు చేసింది.ఇందుకు 2,180మంది సిబ్బందిని నియమించారు.2,596 బ్యాలెట్ బాక్స్‌లను పంపిణీ చేశారు.57సెక్టార్లో 78రూట్లును ఏర్పాటు చేయడం జరిగింది.ఆదివారం సాయంత్రానికి 98శాతం ఓటర్ల స్లిప్పుల పంపిణీ కార్యక్రమం పూర్తి చేసినట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు.కాగా ఉపాధ్యాయ సంఘ ఎన్నికలు కూడా ఈ రోజే జరుగుతాయి.27,694మంది ఉపాధ్యా ఓటర్లుగా నమోదైయ్యారు.16,825మంది పురుషులు కాగా 10,869 మహిళలు ఉన్నారు.వీరికి ప్రత్యేకంగా 176పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు.వీరికోసం 195బ్యాలెట్ బ్యాక్స్‌లు సిద్ధం చేశారు.98శాతం వీరికి ఓటర్ల స్లిప్పులు అందజేశారు.పోలింగ్ సోమవారం సాయంత్రం 4గంటలకు ముగుస్తుంది.తదనంతరం బ్యాలెట్ బాక్స్‌లను చిత్తూరుకు తీసుకునివెళ్తారు.ఆ జిల్లాలోని పూతలపట్టు మండలం ఆర్‌విఎస్ ఇంజనీరింగ్ కళాశాలలో భద్రపరుస్తారు.అలాగే ఉపాధ్యాయుల బ్యాలెట్ బాక్స్‌లను కూడా అదే కళాశాలలో స్ట్రాంగ్‌రూముల్లో ఏర్పాట్లు చేస్తారు.ఈ నెల 16న అక్కడ ఓటర్ల లెక్కి ంపు కార్యక్రమం జరుగుతుంది.ఉపాధ్యాయ లెక్కింపుకు 14టేబుల్లు ఏర్పాటు చేయగా పట్టభద్రుల ఓట్లు లెక్కించేందుకు 40టేబుల్స్ ఏర్పాటు చేయడం జరిగింది.ఇందుకోసం ఆయా జిల్లాలో జిల్లా కలెక్టర్ల ఆధ్వర్యంలో పోలింగ్ కేంద్రాలకు అధికారం గనం తరలివెళ్లారు.కాగాఎమె ్మల్సీ ఎన్నికలు రాజకీయ పార్టీలు మరో 10నెలల్లో జరిగే సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు.ఇందుకు ఆర్థిక అంగబలాన్ని కూడా వినియోగిస్తున్నారు.22మంది పట్టభద్రుల స్థానంలోపోటీలో నిలిచారు.

వీరిలో ప్రధానంగా టిడిపి,వైయస్సార్‌సిపి నేతల మధ్యే పోరు కొనసాగుతోంది.ఇక ఉపాధ్యాయఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ పోటీ చేయకుండా ఇతర వర్గాలకు మద్దతునిచ్చింది.

# హృద్రోగి శస్త్రచికిత్సకై రక్తదానం చేసిన జగ్గయ్యపేట యువకులు

**.జగ్గయ్యపేట, మార్చి 12, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణానికి చెందిన ముగ్గురు యువకులు అరుదైన బి నెగిటివ్ రక్తాని ఒక హృద్రోగి శస్త్రచికిత్స నిమిత్తం స్పందించి విజయవాడ వెళ్ళి తమలోని మానవత్వాన్ని, ఆపద్కాలంలో ఆదుకునే స్వభావాన్ని చాటుకున్నారు. మనుషుల్లో మానవత ్వం ఇంకా సజీవంగా ఉందని, ఆపదలోవున్న వారిని నిస్వార్థంగా ఆదుకునేందుకు సహృదయత ఉంటే చాలునని నిరూపిస్తూ ప్రాణాపాయ స్థితిలోవున్న విజయవాడకు చెందిన రాముడు అనే వ్యక్తి బైపాస్ శస్త్రచికిత్స కోసం జగ్గయ్యపేట నుండి విజయవాడ వెళ్ళి ఆదుకున్నారు. జగ్గయ్యపేటలోని శాంతినగర్‌కు చెందిన మాగం రాజేష్, మిట్టగూడెంకు చెందిన షేక్ అబ్దుల్ అజీజ్, డాంగేనగర్‌కు చెందిన సాయి రక్తదానం చేశారు.

# ఏ ప్రయోజనంతో వివేకాను హత్య చేశారు?

### - తాడేపల్లి లింక్ బయటపెట్టాలి

### - ఒక్క ఛాన్స్‌అంటూ రాష్ట్రాన్ని వల్లకాడు చేశారు

### - ఇంటర్నేషనల్ క్రిమినల్స్‌గా మారిన వైఎస్సార్సీ నేతలు

### - వైఎస్సార్ నేతలపై పల్నాడు టిడిపి సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే యరపతినేని ధ్వజం



విలేకరులతో మాట్లాడుతున్న యరపతినేని

**మాచవరం (పల్నాడుజిల్లా), మార్చి 12 ప్రభాతవార్త:** ఏ ప్రయోజనంతో సీనియర్ నేత వైఎస్ వివేకానందరెడ్డిని హత్య చేశారు.. ఆయన హత్యకు, తాడేపల్లికి ఉన్న లింక్‌ను బయటపెట్టాలి.. అంటూ తెదేపా సీనియర్ నేత, గురజాల మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. శనివారం మండలంలోని వేమవరంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. అసెంబ్లీ సమావేశంలో మా కన్ను మేమే పొడుకుంటామా? అని ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి వ్యాఖ్యానించారని, సీబీఐ ఈ కేసులో ఎంపీ అవినాష్‌రెడ్డి, అతని తండ్రి భాస్కరరెడ్డిని చారించిందన్నారు. ఈ కేసుకు తాడేపల్లితో లింక్ ఉందనే సమాచారం సీబీఐ వద్ద ఉంద ని, కేంద్రంలో ఉన్న పలుకుబడి వలన తాడేపల్లి దాకా రాకుండా చూసుకుంటు న్నారని అన్నారు. వివేకానందరెడ్డి హత్యకు ముందు ఫోన్లలో మాట్లాడారని, పేర్లు బయటకు వచ్చే సరికి బుకాయిస్తున్నారన్నారు. గొడ్డలి పోటును గుండెపోటు అనడానికి ఎలా సాహసించారని, మీ ప్రమేయం లేకుంటే చంపిందెవరు అని ప్రశ్నించారు. పట్టాభి ఏదో అన్నారని పార్టీ కార్యాలయం ధ్వంసం చేశారని, ముఖ్యమంత్రిగా ఉన్న నువ్వు మీ బాబాయిని చంపిన వారిని ఎందుకు వదిలిపెడుతున్నారో చెప్పాలని డిమాండ్ చేశారు. సీబీఐ అధికారులపైనే కేసులు పెట్టారని చెబుతూ, నిష్పక్షపాతంగా విచారణ ఇక్కడ జరగదని తెలంగాణకు మార్చారని గుర్తు చేశారు. 2019లో ఒక్కఛాన్సు అంటూ అలివికాని హామీలతో వచ్చిన వీరు రాష్ట్రాన్ని వల్లకాడు చేశారన్నారు. పరిశ్రమలు లేవు, ఉద్యోగాలు లేవు. ఏదైనా మాట్లాడితే అరెస్ట్‌లు, హత్యలతో రాష్ట్రాన్ని రావణకాష్టం చేస్తున్నారన్నారు. 20 ఏళ్ల అధికారంలో ఉంటా..అని అన్నారు..కానీ మీరు ఇంకో ఏడాదిలో దిగిపోతారంటూ ఎద్దేవా చేశారు. నదిని పూడ్చే అధికారం ఎవరిచ్చారని, ప్రాజెక్ట్‌లు కట్టాలంటే పర్యావరణ, జల వనరుల శాఖ అనుమతులు తీసుకోవాల్సి ఉంటుందన్నారు. ఏకంగా కష్ణానదినే పూడ్చుతారా.. వైకాపా నేతలు ఇంటర్నేషనల్ క్రిమినల్స్‌గా మారారంటూ ఆయన మండిపడ్డారు.

# పేద విద్యార్థులకు అందుబాటులో ఉన్నత విద్య

## - విశ్వవిద్యాలయాలకు ఎన్ఐఆర్ఎఫ్‌లో ర్యాంకింగ్‌లు పెంచేందుకు చర్యలు - ఐఐటిలకు దీటుగా త్రిపుల్‌ఐటిలు : సిఎం జగన్



**విజయవాడ, మార్చి 12,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ప్రతి పేద విద్యార్థికి ఉన్నత విద్యను అందించే దిశలో చర్యలు చేపట్టింది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఆదేశాలకనుగుణంగా ఆ దిశలో ఏపీ ప్రభుత్వం నిర్దిష్ట కార్యచరణతో ముందుకు అడుగులు వేస్తోంది. ఇంజినీరింగ్, వైద్యం, డిగ్రీలతో పాటు పీజీ రంగాల్లో పేద విద్యార్దులకు విద్యను అందుబాటులోకి తీసుకుని వచ్చేందుకు పలు సంస్కరణలను ఇప్పటికే చేపట్టింది. విశ్వవిద్యాలయాల్లో, వైద్య, ఇంజినీరింగ్ కళాశాలల్లో అనేక సంస్కరణలు చేపట్టింది. ఉన్నత విద్యావస్థలో చేపట్టిన ఈ నూతన సంస్కరణల విషయంలో ఏపీ సీఎం జగన్ దృష్టిని కేం ద్రీకరించి అధికారులకు ఎప్పటికప్పుడు కీలకాదేశాలను ఇస్తోంది. ఇందులో భాగంగానే ఆయా కోర్సులో నైపుణ్యాభివృద్ధి అంశాలను కీలకంగా చేసింది. దీని వలన విద్యార్థిత్రిపుల్‌ఐటీలు, పాలిటెక్నిక్, ఐటిఐ సాంకేతిక విదా య్యవస్థలో ప్రభుత్వం పాఠ్యంశాల దగ్గర నుంచి బోధనా విధానాల్లో మార్పులు తీసుకుని వస్తోంది. కళాశాల, విశ్వవిద్యాలయాల చదువులు పూర్తి కాగానే ఉపాధి, ఉద్యోగాలు లభించే దిశలో చర్యలను చేపట్టింది. జాతీయ స్థాయిలో అత్యున్నత విద్యను అందించే దిశలో ఏపీ తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఆదేశాలకనుగుణంగా నిర్దేశిత వ్యవధిలో ఈ కార్యక్రమాలు చేపట్టింది. సమాచార శాఖ ద్వారా లభించిన వివరాల ఆధారంగా గమనిస్తే ఈ విషయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి పూర్తి స్థాయిలో దృష్టిపెట్టి స్వయం పర్యవేక్షణ చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆయా కార్యక్రమాలపై సీఎం జగన్ కీలక మార్గదర్శకాలు, ఆదేశాలు జారీ చేస్తున్నారు.. దేశంలో మొదటి అత్యుత్తమ విశ్వవిద్యాలయాల్లో మన రా ష్ట్ర యూనివర్శిటీలుండాలన్నారు. ఆయా విశ్వవిద్యాలయాల్లో విద్యార్దులకు మేలు చేసే విధంగా ప్రమాణాలను పెరగడంతో పాటుగా, అన్ని మౌలిక సదుపాయాలు పెంపొందించేందుకు కార్యచరణను రూపొందించాలని ఉన్నత విద్యాశాఖాధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో ట్రీపుల్ ఐటీలు ఐఐటీల స్థాయిలో తీర్చిదిద్దాలనా న్నరు. నేషనల్ ఇన్‌స్టిట్యూషనల్ ర్యాంకింగ్ ఫ్రేమ్ వర్క్(ఎన్ఐఆర్ఎఫ్)లో విశ్వవిద్యాలయాలను ఉన్నత స్థాయికి తీసుకుని వెళ్ళే దిశలో అధికారులు ప్రణాళికాయుతంగా వ్యవహరించాలన్నారు. కాకినాడ, అనంతపురం రెండు జెఎన్టీయూ విశ్వవిద్యాలయాలు, ఆంధ్రా విశ్వవిద్యాలయలం, ఎస్వీ యూనివర్శిటీ. పద్మావతి మహిళా యూనివర్శిటీతో పాటు, ట్రిపుల్ ఐటీలను ఇప్పుడున్న పరిస్థితి నుంచి మెరుగైన పరిస్థితుల్లోకి తీసుకునివెళ్ళడంపై కార్యాచరణ రూపొందించాలన్నారు. ఇందుకు అవసరమైన ప్రతిపాదనలను సిద్దం చేసి ఎన్ని నిధులు అవసరమో చెప్పాలన్నారు. కడపలో రానున్న ఆర్కిటెక్ విశ్వవిద్యాలయంపైన కూడా ప్రత్యేక దృష్టిని పెట్టాలన్నారు. ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్‌లో ఆంధ్ర విశ్వవిద్యాలయంలో 19వ స్థానంలోను, ఎస్వీ విశ్వవిద్యాలయం 38వ స్థానంలో ఉన్నాయన్నారు. రాబోయే రెండేళ్ళలో వీటి ర్యాంకులను అనుహ్యంగా వృద్ది చేయాలన్నారు. అందుకు అనుగుణంగా కార్యచరణ చేపట్టాలన్నారు. ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్‌లో ఉత్తమస్థానాల్లో ఉన్న విశ్వవిద్యాలయాల్లో పద్దతులను అధ్యయనం చేయాలన్నారు. మౌలిక సదుపాయాలు, బోధనా పద్దతు, బోధనా సిబ్బంది తదితర అంశాల్లో తీసుకోవాల్సిన పద్దతులపై దృష్టి పెట్టాలన్నారు. ప్రతిబ ఉన ఓన వారినే యూనివర్శిటీల్లో బోధనా సిబ్బందిగా నియమించాలన్నారు. ఇందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. రి క్రూట్‌మెంట్ కోసం పటిష్టమైన పద్దతులను రూపొందించాలన్నారు. విదేశాల్లోని అత్యుత్తమ యూనివర్శిటీల పద్దతులను, విధానాలను కుడా అధ్యయనం చేసి వాటిని మన యూనివర్శిటీల్లోకి తీసుకుని వచ్చే ప్రయత్నం చేయాలన్నారు. వారి పాఠ్య ప్రణాళికలను ఎక్కడ అనుసంధానం చేసుకోవడంపైనా దృష్టిని కేంద్రీకరించాలన్నారు. బోధనతో పాటు, కోర్సులకు సంబంధించి విదేశీ విశ్వవిద్యాలయాలతో భాగస్వామ్యం ఏర్పాటు చేసుకోవాలన్నారు. ట్రిపుల్ ఐటీలపై సీఎం జగన్ ఇదే సమావేశంలో సమీక్షను నిర్వహిస్తూ రాష్ట్రంలోని ట్రిపుల్ ఐటీల్లో 22,946మంది విద్యార్దులున్నారన్నారు. శ్రీకాకుళం, ఒంగోలులో ట్రిపుల్ ఐటీల నిర్మాణాన్ని పూర్తి స్థాయిలో వీలైనంత త్వరగా పూర్తి చేయాలన్నారు. గత ప్రభుత్వ హాయంలో త్రీపుల్ ఐటీలకు సంబంధించి రూ.180 కోట్లుకు పైగా నిధులను మళ్ళించారు. మళ్ళీ ట్రిపుల్ ఐటీలు మెరుగుపడాలన్నారు. ఇప్పుడున్న మౌలిక సదుపాయాలను మరింత మెరుగు పర్చాలన్నారు. దీని కోసం ప్రత్యేకంగా ఒక కార్యచరణ అవసరమన్నారు. ట్రీపుల్ ఐటీల్లో మంచి బిజినెస్ కోర్సులను ప్రవేశపెట్టడంపై దృష్టి పెట్టాలన్నారు. ఈ కోర్సులు అత్యుత్తమంగా ఉండాలన్నారు. ఇంజినీరింగ్ కోర్సులను కుడా మంచి నైపుణ్యం ఉన్న మానవవనరులను అందించే విధంగా ఉండాలన్నారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు 11 మెడికిల్ కాలెజీలు మా త్రమే ఉన్నాయన్నారు. కొత్తగా 16 మెడికిల్ కాలెజీలను తీసుకుని వస్తున్నామన్నారు. దీని వలన మెడికల్ సీట్లు సంఖ్య గణనీయంగా పెరగబోతుందన్నారు. ఆ కాలెజీలను మెరుగ్గా నిర్వహించడానికి చక్కటి విధానాలు పాటించాలనా న్నరు. ఆ కాలెజీల్లో 70శాతం సీట్ల కన్వీనరు కోటాలోను, మిగిలిన 30శాతం సీట్లు పేమెంటు కోటాలో ఉండే విధంగా ఆలోచన చేయాలన్నారు. సీట్ల సంఖ్య పెరుగుతుండటంతో పేద విద్యార్దులకు మరిన్ని సీట్లు అందుబాటులోకి వస్తాయన్నారు. అంతేకాకుండా ప్రతి కాలెజీ కుడా స్వయం సమృద్దితో నడుస్తుందన్నారు. దీంతో నిర్వహణ ఇబ్బంది లేకుండా ఉంటుందన్నారు. విద్యాసంవత్స రం నుంచి నూతన మార్పులు ఉన్నత విద్యావ్యవస్థలో అందుబాటులోకి రానున్నాయి.. విద్యావ్యవస్థ, ఆరోగ్య వ్యవస్థ బాగుపడాలనే తపనతో రూ.వేల కోట్లుతో ఖర్చు చేస్తున్నామన్నారు. అందుకోసం పెద్ద ఎత్తున నాడు, నేడు కార్యక్రమం అమలు చేస్తున్నామన్నారు. ఈ సంస్థలన్నింటిని అత్యుత్తమంగా నడువుకునేలా చక్కటి విధానాలను తీసుకునిరావాలన్నారు. వీటన్నింటిపైనా అధికారులు, మూడు, నాలుగు సార్లు విధానాలను రూపొందించాలన్నారు. అదే విధంగా సంస్కరణలు తీసుకురావాలన్నారు. ఆ మేరకు అవసరమైన బిల్లులను ఈ అసెంబ్లీ సమావేశాల్లో ప్రవేశపెట్టాలన్నారు. ఇంకా గ్రామ సచివాలయాల సిబ్బందికి ఇచ్చే శిక్షణను ట్రీపుల్ ఐటీలతో కలిసి నిర్వహించాలన్నారు. ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమాలకు కుడా త్రీపుల్ ఐటీలు నిర్వహించాలన్నారు. పాఠశాల విద్యలో కేంద్ర సిలబస్‌ను ప్రవేశపెట్టాలనుకుంటున్నామనే విషయంలో అందరికి అవగాహన రావాలన్నారు. పాఠశాల, ఉన్నత పాఠశాలల విద్యా అనంతరం మన విద్యార్దులు ఉన్నత విద్యలో రాణించడానికి మనం నిర్ణయం దోహదం చేస్తోందన్నారు. నాడు, నేడు కార్యక్రమం కింద మనం పాఠశాలల్లో తీసుకుని వచ్చిన మార్పుపైన అందరికి అవగాహన కలుగజేయాల్సి ఉందన్నారు. పాఠశాలలు గతంలో ఏలా ఉన్నాయనే విషయంలో ఫోటోలు చూపించాలన్నారు. మొదటి విడుత నాడు, నేడు కార్యక్రమం ద్వారా ఏర్పడిన అనుభవాలను దృష్టిలో ఉంచుకుని రెండవ విడుత పనుల్లో నాణ్యత కన్పించాలన్నారు. విద్యార్దుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని విద్యాశాఖ అన్ని విధాలుగా స్దిరంగా ఉందన్నారు. విద్యార్ధుల సంఖ్యకు తగినట్లుగా ఉపాధ్యాయులు విద్యార్ధుల సంఖ్యకు తగినట్లుగా ఉపాధ్యాయులు ఉండాలన్నారు. ప్రతి పాఠశాలల్లో రీపొజిషన్ చేయాలంటూ గతంలో ఇచ్చిన ఆదేశాల ప్రకారం ప్రతిపాదనలను అధికారులు ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డికి వివరించారు. ఉపాధ్యాయులు విద్యార్ధుల నిష్పత్తిని కచ్చితంగా పాటించాలన్నారు. విద్యార్దులసంఖ్యకు తగినట్టుగా టీచర్లను నియమించాలని సీఎం జగన్ ఆదేశించారు. అలా ఉన్నప్పుడే ఉపాధ్యాయులకు బోధన సులభతరమవుతుందన్నారు. అంతే కాకుండా విద్యార్దులకు పాఠ్యంశాలపై పట్టు ఏర్పడుతుందన్నారు. అందువలనే మనం పాఠశాలల్లో బోధన మెరుగుపడాలంటే ఉపాధ్యాయుల, విద్యార్దుల సంఖ్యపైన దృష్టి పెట్టాలన్నారు. ఏయే పాఠశాలల్లో ఎంతమంది విద్యార్దులు ఉన్నారన్న దానిపై మ్యాపింగ్ చేయాలని ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి అధికారులకు ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలలన్ని అందమైన ఆకృత్తుల్లో ,రంగులతో ఆకర్షణీయంగా ఉండాలని. ఇవి మా బడులంటూ విద్యార్దులు గర్వపడే విధంగా ఉండాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి వ్యాఖ్యానించారు.

# అందరి చూపు 'ఆస్కార్' వైపే

≫ చిత్రబృందం అమెరికాకు బయలుదేరి వెళ్లారు. నటులు జూనియర్ ఎన్టీఆర్, రామ్‌చరణ్, దర్శకుడు రాజమౌళి, సంగీతదర్శకుడు కీరవాణి ఇతర నిర్మాతల బృందం కూడా ఆస్కార్ వేడుకల్లో పాల్గొనేందుకు తరలివెళ్లింది. అంతేకాకుండా ఈ వేడుకల్లోనే ఆంగ్లభాషతోపాటు విదేశీ భాషలకు ఉత్తమ చిత్రాలు, ఉత్తమ దర్శకులు, ఉత్తమ సాంకేతిక విలువల కోణం నుంచి అవార్డులను బహూకరించనున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే హాలీవుడ్ బాలీవుడ్ నటీమణులు అందరూ అక్కడకు చేరుకున్నారు. 95వ అకాడమీ అవార్డుల్లో ఈసారి భారత్‌వైపునుంచి ఎక్కువ ఆశిస్తున్నారు. భారత చలనచిత్రరంగానికి చెందినప్రముఖులందరూ కూడా ఆస్కార్ ఆహ్వానాలమేరకు అమెరికా పయనం కట్టారు. ఇపుడు ఆస్కార్ గోల్డెన్ అవార్డు ఎవరికి దక్కుతుందన్న ఉత్కంఠ అన్నివర్గాల్లోను నెలకొంది. ప్రత్యేకించి ఆర్‌ఆర్‌ఆర్ చిత్రంలోని నాటునాటు పాటపై అందరికీ ఆసక్తి పెరిగింది.

**కోట్లల్లో బెట్టింగ్..!**

భారత్‌నుంచి ఆస్కార్‌బరిలో నిలిచిన ఆర్‌ఆర్‌ఆర్‌పై కోట్ల రూపాయల్లో బెట్టింగ్ జరుగుతున్నట్లు తెలుస్తోంది. హైదరాబాద్, ముంబయి నగరాల్లో మకాంవేసిన బుకీలు, బెస్ట్ ఒరిజినల్‌సాంగ్‌కు నామినేట్ అయిన నాటు నాటు పాటకు ఆస్కార్‌వస్తుందా లేదా అంటూ బెట్టింగ్ వేస్తున్నారు. బెట్టింగ్ వ్యవహారం మొత్తం ఆన్‌లైన్ లోనే నడిపిస్తున్నారు. 1:4 నిష్పత్తితో నడుస్తున్న ఈ బెట్టింగ్‌లో కోట్లరూపాయలు చేతులు మారుతున్నట్లు తెలుస్తోంది. సామాన్యులతోపాటు టాలివుడ్‌కు చెందిన పలువురు నిర్మాతలు టెక్నీషియన్స్ కూడా బెట్టింగ్‌లో పాల్గొంటున్నారు. తొలిసారి ఒక తెలుగుసినిమా ఆస్కార్ బరిలో నిలవడంతో టాలివుడ్‌ప్రేక్షకులంతా ఈ వేడుకకోసం ఆతృతగా ఎదురుచూస్తున్నారు. సోషల్‌మీడియాలో ఎక్కడ చూసినా ఆర్‌ఆర్‌ఆర్ నాటు నాటుపాటగురించే చర్చనడుస్తోంది. బెస్ట్ ఒరిజినల్‌సాంగ్ విభాగంలో మరో నాలుగుపాటలతోపోటీపడుతున్న నాటునాటుకి ఆస్కార్‌వస్తుందా రాదా అన్న ఉత్కంఠ అభిమానుల్లో పెరిగిపోతోంది.

**అవార్డుల కేటగిరీలు**

ఆస్కార్ అవార్డుల్లో 23 విభాగాల్లో విజేతలనుప్రకటించి అవార్డులు ఇస్తారు. భారత్‌నుంచి మూడు విభాగాల్లో నామినేషన్స్ లభించాయి. బెస్ట్ ఒరిజినల్ సాంగ్, బెస్ట్ డాక్యుమెంటరీ ఫీచర్‌ఫిలిమ్, బెస్ట్ డాక్యుమెంటరీ షార్ట్ సబ్జెక్ట్‌లకు నామినేషన్స్ లభించాయి. ఈ మూడు విభాగాల్లోను అవార్డులు రావాలనే సినీప్రేమికులు కోరుతున్నారు. పాటలకేటగిరిలో నాటునాటు పాటకు ఆస్కార్ వచ్చేఅవకాశం పుష్కలంగా ఉంది. ఆస్కార్ వేడుకల్లో కొన్ని కీలకమార్పులు కూడాచేసారని, అతిథులకు స్వాగతం రెడ్‌కార్పెట్‌పై కాకుండా విడిగా ఉంటుంది. షాంపైన్ పేరుకుమాత్రమే రెడ్‌కార్పెట్‌కానీ రంగుమాత్రం అదికాకుండా షాంపైన్‌కలర్‌కు మార్చారు. ఈ రెడ్‌కార్పెట్‌ను తొలిసారి మారుస్తున్నారు. 50వేల చదరపు అడుగులు ఉండే ఈ కార్పెట్ ధర 24వేల 700 డాలర్లు. అంటే ఏర్పాటుకు 600 గంటలు సమయం పట్టిందని సమాచారం. 60 ఏళ్లుగా కొనసాగిస్తున్న ఈ విధానానికి తొలిసారిగా స్వస్తిచెప్పారు. ఈసారి అవార్డులకోసం 56.6 మిలియన్ డాలర్లు వ్యయంచేస్తున్నారు. మనకరెన్సీలో అక్షరాలా 463.92 లక్షలకుపైబడి ఉంటుంది. కార్పెట్‌వద్ద ఓ నటివేసుకునే రడెస్ ఖరీదే పదిమిలియన్ డాలర్లు ఉంటుందని చెపుతున్నారు. ఇక ఆస్కార్ ఈవెంట్‌లో ఏదైనా యాడ్ ఇవ్వాలి అనుకుంటే 30 సెకన్లకుగాను రెండుమిలియన్ డాలర్లుచెల్లించాలి. ఆస్కార్ వేడుకలకు హోస్ట్‌గా ఈసారి అమెరికన్ కమెడియన్ జిమ్మీ కిమ్మెల్ వ్యవహరిస్తున్నాడు.

# రూ.2 వేలకు పడిపోయిన పత్తి ధర

**హైదరాబాద్, మార్చి 12, ప్రభాతవార్త:** మార్కెట్‌లో పత్తి ధరలు పడిపోయి రైతన్నల పరిస్థితి దయనీయంగా తయారైంది. గత యేడాది క్వింటాలు పత్తి ధర 9,500 రూపాయలు ఉండగా ఈ ఏడాది ఏకంగా 7,500 రూపాయలకు పడిపోవడంతో తీవ్ర ఆందోళన చెందుతున్నారు. పత్తి క్రయ విక్రయాలకు ప్రధాన వ్యాపార కేంద్రంగా ఉన్న రాష్ట్రంలోని ఆదిలాబాద్ వ్యవసాయ మార్కెట్ యార్డులో పత్తి పంట కొనుగోళ్లు ర ప్రారంభమైనప్పటి నుండి రైతులు పలు సమస్యలను ఎదుర్కోనాల్సి వస్తోంది. కమిషన్ కోసం ఏజెంట్లు పట్టుపడుతూ తమ ద్వారానే పత్తి క్రయవిక్రయాలు జరగాలని డిమాండ్ చేస్తున్న నేపథ్యంలో రైతులు భారీగా నష్టపోతున్నారు. అధికారులు సైతం చూసీచూడనట్లు వ్యవహరించడంతో పత్తి కొనుగోళ్లలో వ్యాపారులు, కమిషన్ ఏజెంట్లదే ఇష్టారాజ్యంగా కొనసాగుతోందనే విమర్శలు ఉన్నాయి.

# ఆత్మీయ సమ్మేళనాలను 2 నెలల్లోపు పూర్తి చేయండి

## జిల్లా పార్టీ అధ్యక్షులు, జనరల్ సెక్రెటరీలతో మంత్రి కెటిఆర్ టెలికాన్ఫరెన్స్



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 12:** భారత రాష్ట్ర సమితి పార్టీని మరింత బలోపేతం చేస్తూ 60లక్షల పార్టీ శ్రేణులను మరింత చైతన్యపరిచేలా విస్తృతంగా కార్యక్రమాలను చేపట్టాలని పార్టీ నిర్ణయించింది. పార్టీ అధినేత, ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు సూచనల మేరకు పార్టీ కొన్ని కార్యక్రమాలను స్థూలంగా రూపొందించింది. ప్రజాప్రతినిధులు వీలైనంత వరకు ప్రజల్లోనే ఉండాలన్న ఆత్మీయ సమ్మేళనాల నిర్వహణ చేపట్టాలని నిర్ణయించినట్లు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కల్వకుంట్ల తారక రామారావు తెలిపారు. పార్టీలో పనిచేసే కింది స్థాయి కార్యకర్త నుంచి మొదలుకొని ప్రజాప్రతినిధులు, రాష్ట్ర స్థాయి నాయకులందరి మధ్య ఒక ఆత్మీయ అనుబంధాన్ని బలోపేతం చేసే విధంగా ఈ కార్యక్రమాలను రూపొందించినట్లు ఆయన వెల్లడించారు.

ఈ మేరకు ఆదివారంనాడు జిల్లా పార్టీ అధ్యక్షులు, జనరల్ సెక్రెటరీలతో టెలికాన్పరెన్స్ నిర్వహించారు. బిఆర్ఎస్ పార్టీకి కార్యకర్తలే బలమని, వారితో ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహించాలని, ఇందుకు ఎమ్మెల్యేలు బాధ్యత తీసుకోవాలని సూచన చేశారు. ప్రతీ పది గ్రామాలను యూనిట్‌గా తీసుకొని ఎమ్మెల్యేలు పార్టీ సభ్యులతో ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహించాలని దిశానిర్దేశం చేశారు. పట్టణాల్లో ఒక్కో పట్టణానికి లేదా పట్టణాల్లోని డివిజన్లను కలుపుకుని ఈ సమ్మేళనాలు నిర్వహించాలని తెలిపారు. ఈ సమ్మేళనాల్లో స్థానిక ఎంపీలు, ఎమ్మెల్సీలను, ఎమ్మెల్యేలను, కార్పొరేషన్ చైర్మన్లను డిసిసిబి, డిసిఎంఎస్ తదితర పార్టీ ముఖ్యులను కలుపుకొని పోవాలని, ఈ ఆత్మీయ సమ్మేళనాలను రెండు నెలల్లోపు పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఏప్రిల్‌లో పార్టీ ఆవిర్భావ దినోత్సవం నాటికి ఈ ఆత్మీయ సమ్మేళన నిర్వహణ పూర్తి కావాలని పేర్కొన్నారు.

ఆ దిశగా జిల్లా అధ్యక్షులు తమ పరిధిలోని అన్ని గ్రామాలను కవర్ చేసేలా, 10 గ్రామాలకు ఒక యూనిట్లుగా విభజించి ఆయా యూనిట్లలో జరిగే ఆత్మీయ సమ్మేళనాలకు సంబంధించిన సంపూర్ణమైన షెడ్యూల్(క్యాలండర్) పార్టీకి వెంటనే అందించాలని తెలిపారు. ఏ రోజు ఏఏ యూనిట్‌లో ఎక్కడ ఆత్మీయ సమావేశం నిర్వహిస్తున్నారో తేదీలతో సహా పార్టీ వివరాలు అందించాలని తెలిపారు.

వీటితో పాటు జిల్లా పార్టీ కార్యాలయాలు అన్నింటినీ ప్రారంభించుకోవాలని, ఈ కార్యక్రమం కూడా ఏప్రిల్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం నాటికి పూర్తి కావాలని తెలిపారు. దీనికి సంబంధించిన షెడ్యూల్ వెంటనే సిద్దం చేయాలని, ఈ విషయంలో పార్టీతో సమన్వయం చేసుకొని, కార్యాలయాల ప్రారంభోత్సవ తేదీలను నిర్ణయించాలని తెలిపారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం, బిఆర్ఎస్ పార్టీ నిర్ణయించిందని, ఈ దిశగా జయంతి ఉత్సవాల కార్యక్రమాలను రూపొందించుకోవాలని సూచించారు. దేశంలోని అతిపెద్ద డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నామని, మరోవైపు పరిపాలన ఆత్మగౌరవ చిహ్నం అయిన నూతన సచివాలయానికి సైతం బిఆర్ అంబేద్కర్ పేరు పెట్టామని తెలిపారు. దళితబంధు కార్యక్రమాన్ని ప్రారంభించి విజయవంతంగా ముందుకు తీసుకుపోతున్నామన్నారు.

దేశ చరిత్రలో ఏ పార్టీ కూడా అంబేద్కర్ వారసత్వాన్ని స్ఫూర్తిని ఇంత గొప్పగా గౌరవించుకోలేదు. జూన్ 1న అమరవీరుల స్థూపం ఆవిష్కరణ నేపథ్యంలో విస్తృతంగా పలు కార్యక్రమాలను చేపట్టాలని పిలుపునిచ్చారు. దీంతో పాటు 2023-24 విద్య సంవత్స రం జూన్ నెల నుంచి ప్రారంభమవుతున్న నేపథ్యంలో పార్టీ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలను చేపట్టాలని పిలుపునిచ్చారు.

పార్టీ విద్యార్థి విభాగ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టాల్సి ఉంటుంది. పార్టీ విద్యార్థి విభాగం నూతన కమిటీలను వేసుకోవడం, ఇంటర్మీడియట్, డిగ్రీ, ఇంజనీరింగ్ వంటి వృత్తి విద్య కాలేజీల్లో నూతన విద్యార్థులకు స్వాగత సభల పేరుతో కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని పిలుపునిచ్చారు. ఏప్రిల్ 25నాడు నియోజకవర్గాల వారీగా పార్టీ ప్రతినిధుల సమావేశాలను నిర్వహించుకోవాలని, బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావం నేపథ్యంలో ఏప్రిల్ 25న పార్టీ జెండాల ఆవిష్కరణ అనంతరం నియోజకవర్గ కేంద్రాల్లో ఉదయం నుంచి సాయంత్రం వరకు ప్రజాప్రతినిధుల సభ నిర్వహించాలని సూచించారు.

టెలికాన్పరెన్స్‌లో పేర్కొన్న అంశాలను పార్టీ ఇచ్చిన కార్యాచరణపై ఈ వారంలోనే నేరుగా పార్టీ కార్యాలయంలో సమావేశం ఉంటుందని తెలిపారు. ఈ సమావేశం నాటికి ఆదివారం చర్చించిన కార్యక్రమాలపైన ఒక స్థూలమైన ప్రణాళికను సిద్దం చేసుకొని రావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. సిఎం కెసిఆర్ నాయకత్వంలో పార్టీని మరింతగా ప్రజల్లోకి తీసుకువెళ్లేలా అందరం కలిసికట్టుగా పనిచేయాలని కెటిఆర్ పిలునిచ్చారు.

# ఎస్‌బిఐలో మహిళా దినోత్సవం

**హైదరాబాద్, మార్చి 12, ప్రభాతవార్త:** ఎస్‌బిఐలో మహిళా దినోత్స వం జరిగింది. ఈ మేరకు హైదరాబాద్‌లోని కార్యాలయంలో ఎస్‌బిఐ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆదివారం ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఒక ప్రకటనలో తెలిపింది. ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటలు క్విజ్‌లను నిర్వహించింది. ఉత్తమమైన మహిళలకు పురస్కారాలను అందచేశారు. ప్రతిభావంతులైన బాలికలకు ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌బిఐ లేడీస్ క్లబ్ అధ్యక్షులు నూపుర్‌జింగన్ పాల్గొన్నారు. తెలంగాణ హైకోర్టు జస్టిస్ డాక్టర్ చిల్లకూరు సుమలత ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో సీజీఎం అమిత్ జింగ్రాన్, జిఎం మంజుశర్మ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ ఎమ్మెల్యే రాజయ్యకు షాక్

## మహిళా సర్పంచ్ లైంగిక వేధింపుల ఆరోపణలపై విచారణకు మహిళా కమిషన్ ఆదేశం

**హైదరాబాద్, మార్చి 12. ప్రభాతవార్త:** ఉమ్మడి వరంగల్ జిల్లా స్టేషన్ ఘన్ పూర్ బిఆర్ఎస్ ఎంఎల్ఎ డాక్టర్ తాటికొండ రాజయ్యపై అదే పార్టీకి చెందిన జానకీపురం మహిళా సర్పంచ్ నవ్య చేసిన లైంగిక వేధింపుల ఆరోపణలపై రాష్ట్ర మహిళా కమిషన్ తీవ్రంగా స్పందించింది. ఈ ఘటనపై సుమోటోగా విచారణకు స్వీకరించిన మహిళా కమిషన్ దీనిపై సమగ్రంగా విచారణ జరిపి తమకు నివేదిక ఇవ్వాలని ఛైర్‌పర్స న్ సునీతా లక్ష్మారెడ్డి డిజిపి అంజనీ కుమార్‌ను ఆదేశించారు. ఈ మేరకు ట్విటర్ వేదికగా సునీతా లక్ష్మారెడ్డి వెల్లడించారు. తనను ఎంఎల్ఎ రాజయ్య లైంగికంగా వేధిస్తున్నారని సర్పంచ్ నవ్య శనివారం ఆరోపణలు చేయగా ఆదివారం రాజయ్య సర్పంచ్ ఇంటికివెళ్లి తన ప్రవర్తన వల్ల ఇబ్బంది కలిగివుంటే క్షమాపణలు చెబుతున్నట్లు చెప్పడం గమనార్హం. ఈ క్రమంలో దీనిపై పోలీసు శాఖ విచారణ ఏ విధంగా వుంటుందనేది ఆసక్తిగా మారింది.

# ఉద్యోగులకు జీతాలు ఇవ్వండి

## ఇంకా 6 జిల్లాల్లో ఫిబ్రవరి వేతనాలే అందలేదు

## ప్రభుత్వానికి టిఎస్ యుటిఎఫ్ డిమాండ్

**హైదరాబాద్, మార్చి 12, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని ఉద్యోగులందరికీ ప్రతి నెలా 1వ తేదిన వేతనాలు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని టీఎస్ యూటీఎఫ్ డిమాండ్ చేసింది. మార్చి 13వ తేది వచ్చినా ఇంకా 6 జిల్లాల్లోని ఉద్యోగులకు ఫిబ్రవరి వేతనాలు ఇవ్వలేదని సంఘం రాష్ట్ర అధ్యక్షులు జంగయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ రవి తెలిపారు. ఉద్యోగుల వేతనాలతోపాటు పెన్షనర్లకు పెన్షన్లు కూడా ఇవ్వలేదన్నారు. మోడల్ స్కూల్స్, కేజీబీవీల్లో ఉద్యోగులకు వేతనాలు చెల్లించలేదన్నారు. గత మూడు నెలలుగా ఎయిడెడ్ టీచర్లకు జీతాలు లేవన్నారు. వెంటనే ఉద్యోగులందరికీ వేతనాలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. జనగామ, భద్రాద్రికొత్తగూడెం, ఖమ్మం, రాజన్న సిరిసిల్ల, మెదక్, సంగారెడ్డి జిల్లాలకు రాష్ట్రవ్యాప్తంగా మోడల్ స్కూల్స్, కేజీబీవీ సిబ్బందికి వేతనాలు జమకాలేదన్నారు. గత 5 నెలలుగా పీఆర్‌సీ బకాయిలు, ఇతర సప్లిమెంటరీ బిల్లులు ఏవీ మంజూరు కావడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు.

# ఓటర్లను ప్రలోభాలకు గురిచేస్తున్న అభ్యర్థులపై చర్యలు తీసుకోవాలి

హైదరాబాద్-రంగారెడ్డి-మహబూబ్‌నగర్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓట్ల కోసం ఉపాధ్యాయులకు నగదు, మద్యం పంపిణీ చేస్తూ ప్రలోభాలకు గురిచేస్తున్న అభ్యర్థులపై చర్యలు తీసుకోవాలని టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు జంగయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ రవి డిమాండ్ చేశారు. ఈ మేరకు వారు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికి ఫిర్యాదు చేశారు. బీజేపీ మరియు పీఆర్‌టీయూ టీఎస్ అభ్యర్థుల పక్షాన వారి మనుషులు ఓటర్లకు మద్యం బాటిళ్లు, రూ. 2000 నుంచి రూ. 5000 వరకు నగదు బదలీ చేస్తూ ఓట్లు వేయమని కోరుతున్నారని ఫిర్యాదు చేశారు. కేజీబీవీ, గురుకుల ఉపాధ్యాయులకు ఇరువురు అభ్యర్థులు నగదు పంపిణీ చేయబోగా పలువురు ఉపాధ్యాయులు తిరస్కరించారని వారు తెలిపారు. అనైతికంగా వ్యవహరిస్తున్న అభ్యర్థులను ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓడించాలని వారు ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు.

# రూ.11 వేల కోట్ల నష్టాల్లో ప్రగతి చక్రాలు

## త్వరలో 1,360 ఎలక్ట్రిక్ బస్సులు అద్దెకు

## మొక్కుబడిగా కొత్త బస్సుల కొనుగోలు

## సర్వీసుల రద్దు, తగ్గిన ప్రయాణికులు



**హైదరాబాద్, మార్చి 12, ప్రభాతవార్త:** తెలంగాణ రోడ్డు రవాణా సంస్థ (టిఎస్ ఆర్టీసీ) నష్టాలు 11 వేల కోట్ల రూపాయలకు చేరుకున్నాయి. సంస్థలో బస్సుల సంఖ్య తగ్గిపోవడంతో, డిపో లను మూసివేస్తూ, మరోపక్క సమయానికి బస్సులు నపడక, సర్వీసుల్లో కోత పెడుతూ, ఆదాయం వచ్చే రూట్లను నిర్లక్ష్యం చేస్తుండటం వంటి కారణాలతో ప్రయాణీకులు ప్రైవేటు వాహనాలను ఆశ్రయిస్తున్నారు. ఫలితంగా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణీకుల సంఖ్య తగ్గిపోతూ నష్టాలు మూటకట్టుకుంటున్నాయి. ప్రస్తుతం ఆర్టీసీకి ప్రతీ రోజూ 1.77 కోట్ల రూపాయల మేర నష్టం వస్తోంది. మరోపక్క ప్రభుత్వ ఆర్థిక సాయంలో కూడా కోత పడుతోంది. 2022-23 ఆర్థిక సంవత్స రంలో బడ్జెట్‌లో 1,500 కోట్ల రూపాయలను ఆర్టీసీకి కేటాయించినా, కేవలం 600 కోట్ల రూపాయలు కూడా విడుదల చేయలేదు. ఈ విధంగా కోత పెడుతూనే 2023-24 సంవత్స రంలో కూడా మళ్లీ 1,500 కోట్ల రూపాయలను బడ్జెట్‌లో కేటాయింపులు జరపడం పట్ల సంస్థ కార్మికుల్లో అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. మరోపక్క ఆర్టీసీకి ఆర్థిక సహాయం చేయకపోగా, వాహనాలపై పన్ను, డీజిల్‌పై వ్యాట్‌ను ముక్కుపిండి మరీ వసూలు చేస్తోంది. అంతేకాకుండా సంస్థకు చెల్లించాల్సిన కోట్ల రూపాయల బకాయిలను విడుదల చేయడం లేదు. కాగా ఆర్టీసీలో ఇప్పటికే విలువైన స్థలాలను ప్రైవేటు పరం చేసిన యాజమాన్యం, వర్కుషాపులు, మెకానికల్, క్లీనింగ్ వంటి వాటిని ప్రైవేటు సంస్థలకు దారాదత్తం చేసింది. రూట్లను కూడా ప్రైవేటుకు ఇవ్వాలని గతంలోనే నిర్ణయం తీసుకుంది. తాజాగా కొత్త విద్యుత్ బస్సులను పెద్ద ఎత్తున అద్దె ప్రాతిపదికన తీసుకుంటున్నట్లు తెలియవచ్చింది. ఇందులో భాగంగా త్వరలో అద్దెకు 1,360 ఎలక్ట్రిక్ బస్సులను నడపనుంది. మరోపక్క బస్సులను తగ్గిపోతూ కాలం చెల్లిన బస్సుల స్థానంలో కొత్త వాటిని కొనుగోలు చేయడం లేదు. అద్దె బస్సులకే ప్రాధాన్యతన నిస్తోందని కార్మికుల్లో సైతం అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి.

మరోపక్క హైదరాబాద్‌లో అయితే డీజిల్ బస్సులకు స్వస్తి చెప్పి నగరమంతా అద్దె ప్రాతిపదికన ఎలక్ట్రిక్ బస్సులను నడపాలని సంస్థ యాజమాన్యం నిర్ణయించింది. అద్దె బస్సుల వల్ల కొత్తగా నియామకాలు చేపట్టాల్సిన పని ఉండదు. ఈ విధంగా తీసుకున్న బస్సులకు అద్దె చెల్లిస్తూనే వాటి నిర్వహణ ఖర్చులను సంస్థ భరిస్తుంది. మోటారు వాహనాల పన్ను, బీమా ప్రీమియం వంటి వాటిని చెల్లిస్తోంది. ఈ విధంగా నాలుగేళ్ల క్రితం అద్దె బస్సుల నిర్వహణకు సంస్థ 1,066 కోట్ల రూపాయలను ఖర్చు చేసింది. ఇక బీమా ప్రీమియం, ఎంవీ టాక్స్ రూపంలో 2019లో మరో 430 కోట్ల రూపాయల వరకూ చెల్లించింది. ఉన్న వారిపైనే పని వత్తిడి పెంచుతూ వారంతలో వారే పదవీ విరమణకు దరఖాస్తు చేసుకునే పరిస్థితికి తీసుకువెళుతుందనే విమర్శలు ఉన్నాయి. ఈ నేపథ్యంలోనే గత కొన్నేళ్లుగా కొత్త బస్సుల కొనుగోళ్లు మొక్కుబడిగానే ఉన్నాయి.

మోటారు వాహన చట్టం ప్రకారం 12 లక్షల కిలోమీటర్లు తిరిగిన లేదా 15 ఏళ్లు పూర్తయిన బస్సులు కాలం చెల్లినవాటి కింద పరిగణించి వాటిని పక్కన పెట్టాల్సి ఉంది. అయితే ఆర్టీసీలో 17 లక్షల కిలోమీటర్లు తిరిగిన వాటిని ఇంకా దూర ప్రాంతాలకు సైతం నడుపుతూనే ఉంది. ప్రస్తుతం 15 లక్షల కిలోమీటర్లకు పైగా తిరిగిన 424 బస్సులు, 16 లక్షల కిలోమీటర్లకు పైగా తిరిగినవి 338 బస్సులు, 17 లక్షల కిలోమీటర్లకు పైగా తిరిగినవి 331 బస్సులు ఉండగా, వాటిని ఇంకా రోడ్లు మీద నడుపుతూనే ఉంది. వీటితోపాటు, 15 ఏళ్లకు పైగా నడిని బస్సులు 2 వేల వరకూ ఉన్నాయి. ప్రైవేటు బస్సులు విషయానికి వస్తే సంస్థలో 9,092 బస్సులు ఉండగా వీటిలో 6,047 మాత్రమే సొంతవి ఉన్నాయి. మిగిలినవన్నీ ప్రైవేటు బస్సులే కావడం గమ నార్హం. ఇక గ్రేటర్ హైదరాబాద్‌లో 3,600 బస్సులతో రోజూ 33 లక్షల మంది ప్రయాణీకులతో కళకళాడే ఆర్టీసీ ప్రస్తుతం 2,600 బస్సులకే పరిమితం చేశారు. దీంతో ప్రయాణీకుల సంఖ్య 21 లక్షల మందికి పడిపోయింది. డిపోల మూసివేత విషయానికి వస్తే హైదరాబాద్‌లోని రాణిగంజ్, ముషీరాబాద్‌కు చెందిన రెండు డిపోలను ఇతర డిపోల్లో కలిపివేయడంతో రాష్ట్రంలో మూసివేసిన డిపోల సంఖ్య 96కు చేరుకుంది. ఈ విధంగా ఆర్టీసీ నష్టాల ఊబిలో కూరుకుపోతోందనే ఆందోళన సంస్థ కార్మికుల్లో వ్యక్తమవుతున్నాయి.

# ఆసీస్‌పై పట్టుసాధించిన టీమిండియా

## తొలి ఇన్నింగ్స్‌లో 571 పరుగులు




**అహ్మదాబాద్:** బోర్డర్ గవాస్కర్‌ట్రోఫీలో భాగంగా నాలుగో టెస్టులో ఆసీస్‌జట్టుపై భారత్ ఎట్టకేలకు ఆధిక్యం సాధించింది. స్టార్ బ్యాటర్ విరాట్‌కోహ్లీ 186 పరుగులతో భారీ శతకంతో టీమిండియా తొలి ఇన్నింగ్స్‌లోనే 571 పరుగులుచేసేవిధంగా పరుగులు రాబట్టాడు. సుమారు మూడేళ్ల తర్వాత విరాట్ టెస్టుల్లో సెంచరీ చేయడం విశేషం. ఆసీస్ తొలి ఇన్నింగ్స్‌లో 480 పరుగులుచేసింది. దీనితో మొదటి ఇన్నింగ్స్‌లోభారత్ 91 పరుగుల ఆధిక్యం సాధించింది. అనంతరం రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన ఆసీస్ ఆరు ఓవర్లలో వికెట్ నష్టపోకుండా మూడు పరుగులుచేసింది. క్రీజులో కునెమన్, ట్రావిస్‌హెడ్‌లు ఉన్నారు. కునెమన్ 18 బంతులాడినా పరుగులు ఖాతా తెరవలేదు. ఆసీస్ 88 పరుగుల వెనుకంజలో ఉంది. ఫీల్డింగ్‌చేస్తూ గాయపడిన ఆసీస్ ఓపెనర్ ఖవాజా బ్యాటింగ్‌కు రాలేదు. గాయం తీవ్రతను బట్టి చివరిరోజు ఆతడు ఆడతాడో లేదోననేది క్రికెట్ ఆస్ట్రేలియా నిర్ణయించింది.

చాలా రోజుల తర్వాత కోహ్లీ చాలా సాధికారికంగా బ్యాటింగ్‌చేసాడు. ప్రత్యర్థి బౌలర్లకు ఎంతమాత్రం ఛాన్స్ ఇవ్వకుడా పరుగులు ర్యాలీ తీసాడు. ద్విశతకంవైపు సాగిన విరాట్‌కు ఆసీస్ కట్టుదిట్టంగా బంతులను సంధించింది. ఓవైపు వికెట్లు పడిపోతుండటంతో దూకుడుగా ఆడేక్రమంలో విరాట్ పెవిలియన్‌కు చేరాడు. డబుల్‌సెంచరీ మిస్ అయినప్పటికీ అభిమానుల మనసును గెలిచాడు. ఇదే మ్యాచ్‌లో విరాట్‌తోపాటు శుభమన్‌గిల్ 128 పరుగులతో సెంచరీ సాధించాడు. అక్షర్‌పటేల్ 79 పరుగులుచేసి కీలక ఇన్నింగ్స్ ఆడారు. ఇక శ్రీకర్ భరత్ 44, పుజారా 42 పరుగులతో పర్వాలేదనిపించారు. ఆసీస్ బౌలలర్లలో నాథన్ లయన్, టాడ్ మర్ఫీ మూడేసి వికెట్లు పడగొట్టగా మిచెల్‌స్టార్క్ కునెమన్ చెరోవికెట్‌తీసారు. ఇపుడిక ఆట మొత్తం భారత బౌలర్లచేతిలోనే ఉంది. ప్రస్తుతం 88 పరుగులు వెనకబడి ఉన్న ఆసీస్‌ను చివరిరోజు ఎంత త్వరగా ఔట్‌చేయగలిగితే అప్పుడు మ్యాచ్‌ను భారత్ తన చేతుల్లోకి తసీఉకుంటుంది. సోమవారం ఆటలో తొలిసెషన్‌కీలకంగా మారుతుంది. 150లోపే కట్టడిచేస్తే భారత్ విజయం సాధించడం తేలిక. అప్పుడు శ్రీలంక కివీస్‌సిరీస్ పలితంతో నిమిత్తంలేకుండా ప్రపంచ టెస్టుఛాంపియన్‌షిప్ ఫైనల్‌కు టీమిండియా చేరేందుకు సులువవుతుంది. నడుమునొప్పి మళ్లీ తిరగబెట్టడంతో శ్రేయస్ అయ్యర్‌బ్యాటింగ్‌కు రాలేకపోయాడు. దీనితో భారతక్ష్ తొలి ఇన్నింగ్స్‌లో తొమ్మిది వికెట్లు కోల్పోయినా ఆలౌట్‌గా పరిగణించాల్సివచ్చింది. ఇదే మ్యాచ్‌తోపాటు ఆసీస్‌తో వన్డే సిరీస్‌కు కూడా శ్రేయస్ ఆడటం కష్టమే. ఆతడి స్థానంలో కెఎల్‌రాహుల్ ఫీల్డింగ్‌కు వచ్చాడు.




### మూడున్నరేళ్ల తర్వాత

## కోహ్లీ టెస్ట్ సెంచరీ!

**అహ్మదాబాద్:** బోర్డర్ గవాస్కర్‌ట్రోఫీలో స్టార్ బ్యాటర్ విరాట్‌కోహ్లీ సుమారు 1200 రోజులనుంచి వేచి ఉన్న బరువును దించేసుకున్నాడు. వన్డేలు, టి20ల్లో సెంచరీలతో ఫామ్‌లోకి వచ్చిన కోహ్లీటెస్టుల్లో మాత్రం మూడంకెల స్కోరుకోసం సుమారు ముదున్నరేళ్లపాటు వేచిచూసాడు. తాజాగా ఆసీస్‌తో అహ్మదాబాద్ వేదికగాజరుగుతున్న నాలుగోటెస్టు మ్యాచ్ తొలి ఇన్నింగ్స్‌లో విరాట్‌కోహ్లీ సెంచరీ బాదాడు. విరాట్‌కి ఇది 28వ టెస్టుశతకం కాగా అన్ని ఫార్మాట్లుకలిపి మొత్తంగా 75వ సెంచరీ చేసాడు. మ్యాచ్ ఆరంభం నుంచి నిలకడగా ఆడిన కోహ్లీ 241 బంతుల్లో సెంచరీ పూర్తిచేసాడు. 2019 నవంబరు 22న బంగ్లాదేశ్‌పై టెస్టులో సెంచరీ చేసిన కోహ్లీకి మరో సెంచరీకి సుమారు 1200 రోజులు వ్యవధిపట్టింది. ఇందుకోసం 41 టెస్టు ఇన్నింగ్స్ తీసుకున్నాడు. తన కెరీర్‌లో అత్యంత ఎక్కువ బంతులుతీసుకుని సెంచరీసాధించడం ఇది రెండోసారి. ఇపుడు ఆసీస్‌పై 241 బంతుల్లో సెంచరీచేయగా గతంలో ఇంగ్లండ్‌పై 289 బంతులు తీసున్నాడు. కోహ్లీ స్వదేశంలో పదేళ్ల తర్వాత ఆసీస్‌పై సెంచరీ నమోదుచేసాడు. గతంలో 2013లో చేపాక్ వేదికగా సెంచరీచేసాడు. సుమారు 23 టెస్టుల్లోని 41 ఇన్నింగ్స్ తర్వాత కోహ్లీ సెంచరీ మార్క్ చేరాడు. బంగ్లాదేశ్‌పై 2019 నవంబరు 22న తన 85వ టెస్టులో సెంచరీ బాదాడు. 2018 డిసెంబరు తర్వాత కోహ్లీ ఆసీస్‌పై ఇదే తొలిశతకంచేసాడు. 2018/19 సీజన్‌లో బోర్డర్ గవాస్కర్‌ట్రోఫీని దక్కించుకోవడంలో కోహ్లీ కీలకపాత్రపోసించాడు. కోహ్లీకి 28వ టెస్టుసెంచరీకాగా అన్నిపార్మాట్లలో 75వ సెంచరీ. సచిన్ టెండూల్కర్ వందసెంచరీల రికార్డును అందుకోవాలంటే ఇంకా 25 సెంచరీలుచేయాలి. సచిన్ 664 మ్యాచ్‌ల్లో వందసెంచరీలుచేస్తే విరాట్ ఇప్పటివరకూ 493 మ్యాచ్‌లు ఆడాడు.

# పొట్టికప్ విజేతకు పసికూనషాక్

## బంగ్లాచేతిలో ఇంగ్లండ్ జట్టు అనూహ్య ఓటమి




**ఢాకా:** టి20 ప్రపంచ ఛాంపియన్, 2022 పొట్టిప్రపంచ కప్ విన్నర్ ఇంగ్లండ్‌కు పసికూనగా ఉన్న బంగ్లాదేశ్‌చేతిలో ఊహించని షాక్ తగిలింది. ఢాకాలో జరుగుతున్న మూడు మ్యాచ్‌ల టి20 సిరీస్‌లో తొలి రెండు మ్యాచ్‌లు గెలవడంద్వారా 2:0 తేడాతో సిరీస్‌ను కైవసం చేసుకుంది. ఢాకా వేదికగా జరిగిన రెండో టి20లో నాలుగు వికెట్ల తేడాతో జగజ్జేతను మట్టికరిపించిన బంగ్లాదేశ్ వన్డే సిరీస్‌లో ఎదురైన పరాభవానికి 1:2 ప్రతీకారం తీర్చుకుంది. ఈసిరీస్‌లో తొలిరెండు వన్డేల్లో ఓటమి పాలయిన బంగ్లా పులులు తర్వాత అనూహ్యంగా పుంజుకున్నారు. తొలి రెండు టి20ల్లోను, చివరి వన్డేలో విజయం సాధించారు. సొంతగడ్డపై ప్రత్యర్థి ఎంతటి వాడైనా తిరుగులేని పట్టు సాధించే బంగ్లా టైగర్స్ అండర్‌డాగ్స్‌గా తమపై ఉన్న ముద్రను కొనసాగించారు. రెండో టి20లో టాస్‌గెలిచి తొలుత బౌలింగ్‌చేసిన బంగ్లాదేశ్ ఇంగ్లండ్‌ను 117 పరుగులకే ఆలౌట్ చేసింది. మొత్తం 20 ఓవర్లపాటు బ్యాటింగ్‌చేసిన బట్లర్‌సేన ఒక్కోపరుగు రాబట్టేందుకు తంటాలుపడింది. బంగ్లా సంచలన స్పిన్నర్ మెహిది హసన్ మీరజ్ ఇంగ్లండ్‌పతనం శాసించాడు. తస్కిన్ అహ్మద్, ముస్తాఫిజుర్, షకీబ్ అల్‌హసన్, హసన్‌మహమూద్ తలోచేయివేసారు. ఇంగ్లండ్ ఇన్నింగ్స్‌లో సాల్ట్ 25, మొయిన్ ఆలీ 15, బెన్ డక్కెట్ 28, సామ్‌కర్రన్ 12, రెహ్మాన్ అహ్మద్ 11 మాత్రమే రెండంకెల స్కోరుచేసారు. తర్వాత స్వల్పలక్ష్యం ఛేదించేందుకు బరిలోకి దిగిన బంగ్లాదేశ్ నజ్ముల్ షాంటో 46 పరుగులకు నాటౌట్ అయ్యాడు. తౌహిద్ హ్రిదోయ్17 మెహిది హసన్ 20 పరుగులతోరాణించడంతో సులువుగా విజయం అందుకుంది. 18.5 ఓవర్లలోనే ఆరువికెట్లనష్టానికి 120 పరుగులుసాధించింది.



## ప్రపంచరికార్డు బ్రేక్‌చేసిన పిఎస్‌ఎల్ లీగ్ మ్యాచ్

కరాచి: పాకిస్తాన్ సూపర్‌లీగ్‌లోప్రపంచ రికార్డులు బ్రేక్‌చేసారు. ఈ లీగ్‌లోజరిగిన 28వ మ్యాచ్‌లో ఎన్నో రికార్డులు చెరిగిపోయాయి. ఈ మ్యాచ్‌లో క్వెట్టా గ్లాడియేటర్స్, ముల్తాన్‌సుల్తాన్స్ జట్లు తలపడ్డాయి. తొలుత బ్యాటింగ్‌చేసిన ముల్తాన్‌సుల్తాన్స్ ఆకాశమే హద్దుగా చెలిరేగిపోయారు. ఉస్మాన్‌ఖాన్ మరీ రెచ్చిపోయాడు. కేవలం 43 బంతుల్లోనే 120 పరుగులుచేసాడు. కెప్టెన్ మహ్మద్‌రిజ్వాన్‌కూడా ధాటిగా ఆడాడు. మొత్తం 29 బంతుల్లో 55 పరుగులతో ఆకట్టుకున్నాడు. టిమ్‌డేవిడ్; కీరన్ పొలార్డ్‌కూడా రాణించడంతో ఆ జట్టు నిర్ణీత 20 ఓవర్లలోకేవలం మూడు వికెట్లనష్టానికి 262 పరుగులుచేసింది. లక్ష్యఛేదనలో క్వెట్టా గ్లాడియేటర్స్‌లో ఓమైర్ యూసుఫ్ 67, ఇఫ్తికర్ అహ్మద్ 53, మార్టిన్ గప్టిల్ 37 ధాటిగా ఆడారు. కానీ చివరిలో వేగంగా ఆడలేకపోయిన గ్లాడియేటర్స్ టార్గెట్ సాధించలేకపోయింది.నిర్ణీత 20 ఓవర్లలో 8వికెట్లనష్టానికి 253 పరుగులుమాత్రమే చేసింది. ఈమ్యాచ్‌లో మొత్తం 515 పరుగులు వస్తే ప్రపంచ క్రికెట్‌చరిత్రలో అత్యధికపరుగులునమోదయిన టి20 మ్యాచ్‌గా రికార్డుల్లో నిలిచింది. అంతకుముందు ఈరికార్డు సిఎస్ఎ టి20 ఛాలెంజ్‌లో జరిగిన మ్యాచ్‌పేరిట ఉంది. ఈమ్యాచ్‌లో నైట్స్,టైటాన్ జట్లు తలపడ్డాయి. నైట్స్‌జట్టు తొలుత 271 పరుగులుచేసింది. తర్వాత టైటాన్స్ జట్టు 230 పరుగులు మాత్రమే చేసింది. ఈ మ్యాచ్‌లో మొత్తం 501 పరుగులు వచ్చాయి.ఇప్పుడు పిఎస్‌ఎల్ గేమ్ ఈరికార్డు బ్రేక్‌చేసింది.


## సానియాకు మోడీ అభినందనలు



**న్యూఢిల్లీ:** ఉజ్వల కెరీర్‌కు వీడ్కోలు పలికిన టెన్నిస్ స్టార్‌సానియా మీర్జాను ప్రధానమంత్రి నరేంద్రమోడీ అభినందించారు. భారతక్రీడారంగంపై చెరగని ముద్రవేసిన ఆమె వచ్చేతరం అథ్లెట్లకు ప్రేరణగా నిలిచిందని కొనియాడారు. ఇకపై నువ్వుప్రొఫెషనల్ టెన్నిస్ ఆడవన్న విషయాన్ని జీర్ణించుకోవడం టెన్నిస్ అభిమానులకు కష్టమే అని సానియాకు రాసినలేఖలో మోడీపేర్కొన్నారు. మోడీ రాసిన లేఖను సానియా తన ట్విట్టర్‌ఖాతాలో పంచుకుంది. నీ ఆటతో క్రీడల్లో భారత దేశ సత్తాప్రపంచానికి చూచాయగా తెలిసింది. నువ్వు టెన్నిస్ ఆడటం మొదలుపెట్టినపుడు భారత్‌లో టెన్నిస్ పరిస్థితి వేరు. మరింతమంది మహిళలు టెన్నిస్‌ను ఎంచుకుని విజయవంతం కావొచ్చని చూపించావు. క్రీడలను కెరీర్‌గా ఎంచుకోవాలని ఉన్నా వివిధ కారణాలవల్ల అలా చేయడానికి సందేహించిన చాలామంది మహిళలకు నీవిజయాలు బలాన్నిచ్చాయని మోడీ లేఖలో పేర్కొన్నారు. సానియా విజయంతోప్రతిభారతీయుడు గర్వించాడని అన్నారు. తనకు లేఖరాసిన మోడీకి సానియా కృతజ్ఞతలు తెలిపింది.

# పన్ను ఆదా కోసం 7 పనులు పూర్తి చేయండి..

**ముంబై, మార్చి 12:** ఆర్థిక సంవత్సరం మూడు వారాల్లో ముగియనుంది. ఇప్పుడు అందరూ టాక్స్ రిటర్న్ ఫైల్ చేసే పనిలో ఉన్నారు. ఆదాయపు పన్ను పరిమితికి మించి సంపాదన ఉన్నవారు తమ పెట్టుబడి లక్ష్యాలను చేరుకునే వాటిలో ఇన్వెస్ట్ చేస్తుంటారు. అయితే ఈ క్రమంలో పన్ను ఆదా చేసుకోవడంతో పాటు జరిమా




నాల నుంచి తప్పించుకునేందుకు కొన్ని పనులు పూర్తి చేయాల్సి ఉంటుంది. పన్ను చెల్లింపుదారులు తమ పాన్‌కార్డును తప్పనిసరిగా ఆధార్ కార్డుతో లింక్ చేయడానికి మార్చి 31 చివరి గడువు. ఈగడువు తర్వాత పాన్ కార్డు పని చేయదు. తద్వారా టాక్స్ పేయర్స్ పాన్ అవసరమయ్యే అనేక ఆర్థిక లావాదేవీలను నిర్వహించడం కష్టతరంగా మారుతుంది. దీనికి తోడు చెల్లింపుల సమయంలో తప్పుడు లేదా చెల్లని పాన్ వివరాలను అందిస్తే వారిపై రూ.10వేల వరకు జరిమానా విధించబడుతుంది. రూ.10 వేల కంటే ఎక్కువ టాక్స్ చెల్లించేవారు ముందస్తుగా అడ్వాన్స్ టాక్స్ చెల్లించాల్సి ఉంటుంది. జూన్ 15లోగా 15శాతం, సెప్టెంబర్ 25లోగా 45శాతం, డిసెంబర్ 15లోగా 75శాతం, మార్చి 15నాటికి 100శాతం చొప్పున నాలుగు వాయిదాల్లో చెల్లించాల్సి ఉంటుంది. మార్చి తర్వాత బకాయిపై నెలకు ఒకశాతం వడ్డీని చెల్లించాల్సి ఉంటుంది. మీరు 2022-23 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి పన్ను ఆదా చేయనట్లయితే, ఆ పనిని వెంటనే పూర్తి చేయడం ప్రారంభించాల్సి ఉంటుంది. ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 80సి కింద రూ.1.50 లక్షల మినహాయింపును పొందవచ్చు. దీనికోసం పిపిఎఫ్, ఇఎల్ఎస్ఎస్, ఎన్పీఎస్, సుకన్య సమృద్ధి యోజన, ఐదేళ్ల ఫిక్స్‌డ్ డిపాజిట్ వంటి పెట్టుబడులు ఉపయోగపడతాయి. 2019-20 లేదా 2020-21కిసంబంధించి అప్‌డేట్ చేయబడిన ఆదాయ పన్ను రిటర్న్‌ను 31 మార్చి 2023లోపు సమర్పించడం అవసరం. గడువు ముగిసిన తర్వాత దానిని ఫైల్ చేయలేరు. రీఫండ్‌ల విషయంలో, ఆదాయపు పన్ను చట్టం కింద అసెస్‌మెంట్‌లేదా రీ-అసెస్‌మెంట్ కోసం ఏదైనా పన్ను ప్రక్రియ పెండింగ్‌లో ఉన్నట్లయితే లేదా సంబంధిత అసెస్‌మెంట్ సంవత్సరానికి పూర్తయినప్పుడు అప్‌డేట్ చేయబడిన రిటర్న్‌ను ఫైల్ చేయడం కుదరదని గమనించాలి. మీరు ఉద్యోగం మారినట్లయితే ఫారమ్-12బి పూరించాలని గుర్తుంచుకోండి. దీని పూరించడం ద్వారా మీరు మునుపటి యజమాని నుంచి వచ్చిన జీతం టాక్స్ లెక్కింపు కోసం చేర్చబడుతుంది. దీనిని కొత్త యజమానికి అందించాల్సి ఉంటుంది. 2018 బడ్జెట్లో కేంద్రం తీసుకున్న నిర్ణయం ప్రకారం దీర్ఘకాలిక ఈక్విటీ పెట్టుబడులపై కేపిటల్ గెయిన్స్ లాభం రూ.లక్షల వరకు మాత్రం పన్ను రహితంగా ఉంటుంది. స్వల్పకలిక లాభాలపై కేపిటల్ గెయిన్స్ టాక్స్ 15శాతంగా ఉంది. సీనియర్ సిటిజన్ల కోసం పదవీ విరమణ నిధిని నిర్మించడానికి ప్రధాన మంత్రి వయ వందన యోజన వంటి ఆప్షన్లు ఉన్నాయి. ప్రధాన్ మంత్రి వయ వందన యోజన కోసం దరఖాస్తులు 31 మార్చి 2023 వరకు ఆమోదించబడుతున్నాయి. ఈ స్కీమ్ 7.4శాతం వడ్డీ రాబడి హామీతో పెన్షన్ చెల్లిస్తుంది. ప్రత్యేకంగా 60 యేళ్ల పైబడిన సీనియర్ సిటిజన్ల కోసం దీనిని రూపొందించారు. ప్రతినెల రూ.9,250 పెన్షన్ పొందడం కోసం పాలసీదారులు రూ.15 లక్షలు ఇన్వెస్ట్ చేయాల్సి ఉంటుంది. కనీసం రూ.1.62 లక్షలు ఇన్వెస్ట్ చేస్తే నెలవారీ పెన్షన్ రూ.1000 అందుకోవచ్చు.


## మనీలాండరింగ్ నిరోధక చట్టానికి కేంద్రం సవరణలు

**న్యూఢిల్లీ, మార్చి 12:** రాజకీయ ప్రముఖుల (పిఇపి) ఆర్థిక లావాదేవీలను బ్యాంకులు, ఆర్థిక సంస్థలు రికార్డు చేయడం తప్పనిసరి చేస్తూ ద్రవ్య నిరోధక చట్టంలోని నిబంధనలను కేంద్రం సవరించింది. అలాగే ఆర్థిక సంస్థలు లేదా రిపోర్టింగ్ ఏజెన్సీలు మనీలాండరింగ్ నిరోధక చట్టం (పిఎంఎల్ఎ) నిబంధనల ప్రకారం లాభాపేక్ష లేనిసంస్థలు లేదా ఎన్‌జిఒల ఆర్థిక లావాదేవీల గురించి సమాచారాన్ని సేకరించాల్సి ఉంటుంది. సవరించిన పిఎంఎల్ నిబంధనల ప్రకారం, ఆర్థిక మంత్రిత్వ శాఖ పిఇపిల కింద సీనియర్ రాజకీయ నాయకులు, సీనియర్ ప్రభుత్వ లేదా న్యాయ, సైనికాధికారులు, రాష్ట్ర సీనియర్ అధికారులు సహ ప్రధాన రాజకీయ పార్టీల ప్రతినిధులను చేర్చింది. ఆర్థిక సంస్థలు తమ ఎన్‌జిఒ ఖాతాదారుల వివరాలను నీతి ఆయోగ్‌కు చెందిన దర్పన్ పోర్టల్‌లో నమోదు చేయాలి. క్లయింట్, రిపోర్టింగ్ సంస్థ మధ్య వ్యాపార సంబంధాలు ముగిసిన తర్వాత లేదా ఖాతా మూసేసిన ఐదేళ్ల పాటు రికార్డును నిర్వహించాల్సి ఉంటుంది. అలాగే ఈ వివరాల రికార్డులను నిర్వహించడమే కాకుండా వాటిని కోరినప్పుడు ఈడీకి ఇవాల్సి ఉంటుంది. ఈ సంస్థలు తమ క్లయింట్ల గుర్తింపును సూచించే కెవైసి వివరాలు, పత్రాలు రికార్డులతో పాటు అకౌంట్ ఫైల్‌లు, రూ.10 లక్షల కంటే ఎక్కువ నగదు లావాదేవీల రికార్డులతో సహా అన్ని లావాదేవీల రికార్డును నిర్వహించాల్సి ఉంటుందని సవరణలు చెబుతున్నాయి. అదేవిధంగా వారి క్లయింట్ల నమోదు చేసిన ఆఫీస్ చిరునామా, ప్రధాన వ్యాపార స్థలం వివరాలను సేకరించాల్సి ఉంటుంది.





## భారత్‌లో ఆపిల్ 3 లక్షల మందికి ఉపాధి!

**న్యూఢిల్లీ, మార్చి 12:** చైనాలో కరోనా మహమ్మారి విజృంభణ ప్రారంభమైనప్పటినుంచి ప్రముఖ టెక్ దిగ్గజం ఆపిల్‌కు కష్టాలు మొదలయ్యాయి. తయారీ, సరఫరాకు తీవ్ర ఆటంకాలు ఏర్పడుతున్నాయి. దీంతో తన తయారీ ఉత్పత్తుల్ని చైనా నుంచి వెలుపలికి మార్చాలని తయారీదారులకు ఆపిల్ సంస్థ సమాచారం ఇచ్చింది. చైనాకు ప్రత్యామ్నాయంగా భారత్‌వైపు దృష్టిపెట్టింది. మార్కెట్ కేపిటలైజేషన్ పరంగా ప్రపంచంలోనే అతిపెద్ద రెండో కంపెనీగా ఉన్న ఆపిల్ నిర్ణయంతో తయారీసంస్థలు భారత్‌లో తయారీయూనిట్ల నెలకొల్పేందుకు సిద్ధమయ్యాయి. ఆయా రాష్ట్రాల ప్రభుత్వాలతో చర్చలు జరిపిన ఆపిల్, 2024 ఆర్థిక సంవత్సరం నాటికి 1,20,000 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించనుందంటూ స్టాఫింగ్ సంస్థ తెలిపింది. అందులో 40వేల మందికి ప్రత్యక్షంగా, 80వేల మందికి పరోక్షంగా ఉపాధి కల్పించ నుండగా, ఆర్థిక సంవత్సరం 2026 నాటికి 3 లక్షల మందిని విధుల్లోకి తీసుకోనుంది. వారిలో లక్ష మంది ప్రత్యక్షంగా, 2లక్షల మంది పరోక్షంగా లబ్ధిపొందనున్నారు. ఈ సందర్భంగా 36 నెలల్లో పాంట్లు, ఫ్యాక్టరీల ఏర్పాటుతో మరో లక్షమందిని ఆపిల్ నియమించుకోనుందని టీమ్‌లీజ్ సిఇఒ కార్తిక్ నారాయణ్ వెల్లడించారు.



## మైక్రోసాఫ్ట్‌లో మరోసారి ఉద్యోగాల కోత!

**న్యూఢిల్లీ, మార్చి 12:** టెక్ దిగ్గజాల్లో వరుసగా ఉద్యోగాల కోతలు కొనసాగుతున్నాయి. ఇప్పటికే మెటా మరో దఫా జాబ్ కట్స్‌ను ప్రకటించగా తాజాగా మైక్రోసాఫ్ట్ మూడవ రౌండ్ ఉద్యోగ కోతలను నిర్వహించింది. ముఖ్యంగా సరఫరా గొలుసు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్‌కి సంబంధించిన ఉద్యోగులను తొలగించింది. అయితే ఈ సంవత్సరం ప్రారంభంలో మైక్రోసాఫ్ట్ ప్రకటించిన 10వేల ఉద్యోగాల కోతలలో భాగంగానే వీరిని తొలగించిందని సిఆర్ఎన్ నివేదించింది. 689 మంది ఉద్యోగులను శాశ్వతంగా తొలగించినట్లు టెక్ దిగ్గజం నివేదించింది. వివిధ స్థాయిలు, విధులు, టీమ్స్, భౌగోళికాల్లో ఉద్యోగాల కోతలు ఉన్నాయని కంపెనీని ఉటంకిస్తూ నివేదిక పేర్కొంది. రికార్డుల ప్రకారం వాషింగ్టన్ రాష్ట్రంలో టెక్ దిగ్గజం ఇటీవల 689 మందిని ఫిబ్రవరిలో, 617 మంది ఉద్యోగులను తొలగించింది. ఇదే నెలలో 108 మందిని, జనవరిలో మైక్రోసాఫ్ట్ 878 మందిపై వేటు వేసింది. దీంతో వాషింగ్టన్ రాష్ట్రంలో మొత్తం ఉద్యోగుల సంఖ్య 2,184కి చేరుకుంది.




## వాణిజ్యం

## సెబీలో కొత్తగా రివార్డ్ విధానం

**ముంబై, మార్చి 12:** మార్కెట్ రెగ్యులేటరీ సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా సువర్ణ అవకాశం కల్పించింది. ఆర్థిక నేరస్థుల నుంచి జరిమానాలు వసూలు చేసేందుకు మార్కెట్ నియంత్రణ సంస్థ సెబీ రివార్డ్ విధానం తీసుకొచ్చింది. డిఫాల్టర్ల ఆస్తుల గురించి సమాచారాన్ని ఇచ్చిన వారికి రూ.20 లక్షల వరకు రివార్డ్ ఇవ్వనుంది. ఈ రివార్డ్‌ను రెండు దశల్లో మంజూరు చేయనున్నారు. దేశంలోని 50 మంది, బ్యాంకులు రూ.92,570 కోట్లు రుణాలు ఎగవేశారు. ఈ మేరకు ప్రభుత్వం ఇటీవల పార్లమెంట్‌లో ఒక ప్రకటన చేసింది. అయితే సెబీ ఇటీవల 9 మోస్ట్ వాంటెడ్ డిఫాల్టర్ల జాబితాను విడుదల చేసింది. సెబీ జాబితాలో చేర్చిన మోస్ట్ వాంటెడ్ డిఫాల్టర్లందరూ ప్రస్తుతం అందుబాటులో లేరు. ఇలాంటి డిఫాల్టర్ల నుంచి జరిమానా వసూలు చేసేందుకు రెగ్యులేటర్ ప్రయత్నాలు ముమ్మరం చేసే ప్రయత్నాల్లో భాగంగా ఈ విధానం తీసుకొచ్చింది. ఈ 9 మందికి సంబంధించిన ఏదైనా ఆస్తి గురించి సెబీకి తెలియచేస్తే రెండు దశల్లో రివార్డ్ వస్తుంది. మొదటి దశలో ఆస్తిలో 2.5శాతం ఇస్తారు. అయితే ఈ మొత్తం రూ.5 లక్షలు మించి ఇవ్వరు. రెండో దశలో రూ.20 లక్షలు లేదా ఆస్తిలో 10శాతం ఇస్తారు. 'రికవరీ చేయడం కష్టం' అని ధృవీకరించబడిన బకాయిలకు సంబంధించి డిఫాల్టర్ల ఆస్తికి సంబంధించి సమాచారాన్ని అందచేసే రివార్డ్ వస్తుంది. సమాచారం ఇచ్చిన వారి వివరాలను సెబీ గోప్యంగా ఉంచుతుంది. ఇన్‌ఫార్మర్ రివార్డ్ కమిటీ రివార్డ్ కోసం ఇన్‌ఫార్మర్‌ల అర్హత, ఇన్‌ఫార్మర్‌లకు చెల్లించాల్సిన రివార్డ్ మొత్తాన్ని నిర్ణయించడానికి సంబంధించిన విషయాలపై సమర్థ అధికారికి తన సిఫార్సులను అందచేస్తుంది.




## డీమ్యాట్ ఖాతాదారులకు అలర్ట్

**ముంబై, మార్చి 12:** డీమ్యాట్ ఖాతాలకు నామినీ తప్పనిసరిగా యాడ్ చేయాలని సెబి స్పష్టం చేసింది. డీమ్యాట్ ఖాతాకు నామినీని జత చేసేందుకు మార్చి 31 చివరి తేదీగా ఉంది. ఆ లోపు డీమ్యాట్ ఖాతాకు నామినీ యాడ్ చేయకుంటే ఖాతా ఫ్రీజ్ అవుతుందని సెబి హెచ్చరించింది. జులై 2021లో, సెబి ప్రస్తుతం ఉన్న అర్హత గల ట్రేడింగ్, డీమ్యాట్ ఖాతాదారులందరినీ నామినీని యాడ్ చేయాలని సెబి కోరింది. మొబైల్ నంబర్, ఇ-మెయిల్ ఐడి, నామినీ గుర్తింపు వివరాలు వంటి గతంలో అవసరమైన వివరాలు కచ్చితంగా నమోదు చేయాలి. కొత్త ట్రేడింగ్, డీమ్యాట్ ఖాతాలను తెరిచి పెట్టుబడిదారులు నామినీని కచ్చితంగా యాడ్ చేయాలి. మీ డీమ్యాట్ ఖాతాకు లాగిన్ చేయాలి.




ప్రొఫైల్ సెగ్మెంట్ కింద నామినీలకి క్లిక్ చేయాలి. నామినీ వివరాలను నమోదు చేయాలి. నామినీ ఐడి ప్రూఫ్ అప్‌లోడ్ చేయాలి. పత్రాలను అప్‌లోడ్ చేసిన తర్వాత మీరు నామినీకి కేటాయించాలనుకుంటున్న శాతంలో నామినీ వాటాను నమోదు చేయండి. ఆధార్ ఒటిపితో పత్రంపై ఈ-సంతకం చేయాలి. నామినీ వివరాలు వెరిఫికేషన్ కోసం ప్రాసెస్ 24-48 గంటల్లో డీమ్యాట్ ఖాతాకు నామినీ యాడ్ అయిపోతుంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.